# పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం




16లో... మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

సోమవారం 11, మార్చి, 2024 16 పేజీలు



## పొత్తుపై కొరవడిన స్పష్టత

2 లో..

- ఎన్నికల్లో వామపక్షాలు ఏ పార్టీతో జతకట్టేనో ..?
- బీఆర్ఎస్‌తో బీఎస్పీ ప్రయాణం
- ఒంటరి పోరుకు సిద్ధమైన బీజేపీ
- పొత్తుపై బీఆర్ఎస్, వామపక్షాల చర్చలు ఫలించేనా ..?
- గట్టి అభ్యర్థులను పోటీలో నిలిపేందుకు బీఆర్ఎస్ కసరత్తు

ప్రభాతవార్త, సూర్యాపేట : జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో వామపక్షాల ప్రయాణం ఏ పార్టీతో కొనసాగనుందో నేటికి స్పష్టత లేదు. శాసనసభ ఎన్నికల్లో సైతం సీపీయం ఒంటరిగానే పోటీ చేసింది. సీపీఐ మాత్రం కాంగ్రెస్‌తో జత కట్టి ఎన్నికల్లో పోటీ చేసింది. లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్డ్ నాలుగైదు రోజుల్లో ప్రకటించే అవకాశం ఉన్నప్పటికి నేటికి వామపక్షాల వైఖరిపై స్పష్టత రాలేదు. బీఆర్ఎస్‌తో వామపక్ష నేతలు జతకట్టేందుకు చర్చలు జరుపుతున్నట్లు సమాచారం.



## అనుకున్నది... అయ్యింది..




బిజెపిలోకి శానంపూడి...

ఈనెల 5వ తేదిన వార్త చెప్పింది నిజమైంది

- బిఆర్ఎస్‌కు బిగ్ షాక్.....అయోమయంలో క్యాడర్...

ఇక బిఆర్ఎస్‌ను లీడ్ చేసేది ఎవరు....?

నల్లగొండ ఎంపి టిక్కెట్ శానంపూడికేనా....?

వివరాలు 2 లో..





## అమాత్యుల పర్యటనతోనైనా ... ఆలేరు సమస్యలు తొలిగేనా?

### సీఎం పర్యటనపై గంపెడు ఆశలు

గుండాల/భువనగిరి, ప్రభాతవార్త : సీఎంగా పదవి బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు కొండా సురేఖ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, సీతక్క, పొన్నం ప్రభాకర్, జూపల్లి కృష్ణారావుతో పాటు కీలకమైన అమాత్యులు నేడు యాదగిరిగుట్టలో పర్యటించనున్నారు.





8 లో..

## హుజూర్‌నగర్ బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎవరు..?




హుజుర్‌నగర్(గరిడేపల్లి) మార్చి 10 ప్రభాతవార్త: హుజుర్‌నగర్ నియోజకవర్గంలో వడివడిగా రాజకీయ పరిమాణాలు చోటుచేసుకుంటూన్నాయి....బిఆర్ఎస్‌కు శానంపూడి షాక్ ఇవ్వటంతో నియోజకవర్గంలో బలంగా ఉన్న బిఆర్ఎస్ క్యాడర్‌ను నిలుపుకునేందుకు సూర్యాపేట జిల్లా మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి రంగంలోకి దిగినట్లు సమాచారం.

2 లో..

క్యాడర్‌ను నిలుపుకునేందుకు పావులు కదుపుతున్న మాజీ మంత్రి

బరిలో మాదిపెద్ది శ్రీనివాస్‌గౌడ్....పిల్లుట్ల....?

బిఆర్ఎస్‌లో వాడివేడిగా చర్చలు

వడివడిగా మారుతున్న రాజకీయ పరిణామాలు

# పొత్తుపై కొరవడిన స్పష్టత

(మొదటి పేజీ తరువాయి..)

నేటికి పొత్తు చర్చలు కొలిక్కి రాకపోవడంతో చర్చలు ఫలించేనా అనేది చర్చనీయాంశమైంది. మునుగోడు ఉప ఎన్నికల అనంతరం వామపక్షాలు, బీఆర్ఎస్ పార్టీల మధ్య విభేదాలు తలెత్తిన సంగతి తెలిసిందే. శాసనసభ ఎన్నికల్లో సైతం వామపక్షాలు బీఆర్ఎస్‌తో జత కట్టలేదు. లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం కలిసి పనిచేస్తాయా అనేది ప్రశ్నార్థకంగానే మిగిలింది. బీఆర్ఎస్ మాత్రం వామపక్షాలను కలుపుకుని లోక్‌సభ ఎన్నికల్లో కలిసి ప్రయాణం చేసేందుకు ప్రయత్నిస్తుంది. ఈ క్రమంలోనే వామపక్ష నాయకులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గమనిస్తే బీఆర్ఎస్ నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు అంతగా మొగ్గు చూపడం లేదు. సమర్ధవంతమైన వ్యక్తులకు టిక్కెట్లు ఇస్తేనే మెజార్టీ సీట్లలో గెలుపొందుతామని బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం భావిస్తోంది. ఈ క్రమంలోనే గట్టి అభ్యర్థులను గెలుపు గుర్రాలను పోటీలో నిలిపే దిశగా కసరత్తు చేస్తుంది. దీనికి తోడు వామపక్షాలను సైతం కలుపుకుని ఎన్నికల కథన రంగంలోకి దూకేందుకు బీఆర్ఎస్ పార్టీ అగ్రనేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రయత్నిస్తున్నారు. వామపక్ష నాయకులతో చర్చలు కొనసాగిస్తున్నారు. ఎంతమేరకు సఫలీకృతం అవుతుందో వేచి చూడాల్సిందే. ఇండియా కూటమిలో ఉన్న కాంగ్రెస్ పట్టించుకోకపోవడంతో వామపక్ష నేతలు ఆగ్రహంతో ఉన్నట్లు ఈ నేపథ్యంలో బీఆర్ఎస్‌తో జత కట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. మరోవైపు బీఆర్ఎస్‌తో బీఎస్పీ పొత్తు ఖరారైన సంగతి తెలిసిందే. ఎన్ని లోక్‌సభ సీట్లు బీఎస్పీకు కేటాయిస్తారనేది స్పష్టత రావాల్సి ఉంది. బీఎస్పీ మాత్రం బీఆర్ఎస్‌తో లోక్‌సభ ఎన్నికల్లో కలిసి ప్రయాణం చేసేందుకు సిద్ధమైంది. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ ఈ మేరకు స్పష్టత ఇచ్చిన సంగతి తెలిసిందే. బీజేపీ ఓటమినే ప్రధాన లక్ష్యంగా వామపక్షాలు, బీఆర్ఎస్, బీఎస్పీలు కలిసి పనిచేసేందుకు సిద్ధమవుతున్నాయి. వామపక్షాలు బీఆర్ఎస్ మధ్య పొత్తుపై రెండు, మూడు రోజుల్లో స్పష్టత రావచ్చునని పార్టీ శ్రేణులు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో సైతం అభ్యర్థుల ప్రకటన జరుగుతోంది. బీజేపీ, బీఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలు పలువురు అభ్యర్థులను ప్రకటించిన సంగతి తెలిసిందే. వామపక్షాల విషయంలో పొత్తులు కుదరకపోవడంతో బీఆర్ఎస్‌తో జత కట్టి కోరుకున్న సీట్లలో పోటీ చేసి గెలుపొందేందుకు వామపక్షాలు ప్రయత్నిస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో వామపక్షాల ప్రాభల్యం కొంత మేరకు బాగానే ఉంది. ఒకప్పుడు ఉమ్మడి నల్గొండ, ఉమ్మడి ఖమ్మం జిల్లాల్లో వామపక్షాలకు కంచుకోట. ఈ క్రమంలో బీఆర్ఎస్‌తో పొత్తు కుదిరితే వామపక్షాలకు ఈ రెండు జిల్లాల నుండే పోటీ చేసేందుకు టిక్కెట్లు ఇవ్వనున్నారు. మూడు, నాలుగు రోజుల్లో స్పష్టత వచ్చే అవకాశం కనిపిస్తుంది. ఇదిలా ఉండగా శాసనసభ ఎన్నికల్లో సీపీయం ఒంటరిగానే 19 అసెంబ్లీ స్థానాల్లో పోటీ చేసింది. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ స్థానాలకు గాను 19 అసెంబ్లీ స్థానాల్లో సీపీయం ఏ పార్టీతో జత కట్టకుండా ఒంటరిగా పోటీ చేసిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే తిరిగి లోక్‌సభ ఎన్నికల్లో సైతం పొత్తు కుదరకపోతే ఒంటరిగా పోటీ చేసేందుకు సిద్ధం అవుతోంది. సీపీఐ మాత్రం కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుని శాసనసభ ఎన్నికల్లో కొత్తగూడెంలో పోటీ చేసి గెలిచింది. ప్రస్తుతం లోక్‌సభ ఎన్నికల్లోను కాంగ్రెస్‌తో కలిసి వెళ్ళాలని నిర్ణయించుకున్నప్పటికి ఇండియా కూటమి కారణంగా సీపీయం కూడా సుముఖంగానే ఉంది. ఈ క్రమంలో కాంగ్రెస్‌తో పొత్తు పెట్టుకుంటామని, చెరో స్థానం ఇస్తే చాలని కూడా రెండు పార్టీలు ఎప్పుడో ప్రకటించాయి. కాంగ్రెస్ మాత్రం ఈ విషయమే పట్టించుకోకపోవడంతో వామపక్షాలు కాంగ్రెస్ వైఖరి పట్ల ఆగ్రహంతో ఉన్నట్లు తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికి కాంగ్రెస్‌తో వామపక్షాల పొత్తు కొనసాగుతుందా అనేది ప్రశ్నార్థకంగానే ఉంది. కాగా లోక్ సభ ఎన్నికల్లో బీజేపీ ఒంటరిగా పోటీ చేస్తుందని ఎప్పుడో ప్రకటించింది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర 9 మంది లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించి ఎన్నికలకు సమాయత్తం అవుతుంది. నేడు కాంగ్రెస్ కేంద్ర ఎన్నికల కమిటీ (సీఈసీ) సమావేశం కానుంది. ఇప్పటికే నలుగురు లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించిన సీఈసీ నేడు మరో 13 మంది లోక్‌సభ అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. సీఈసీ సమావేశానికి సభ్యులంతా హాజరై గెలుపు గుర్రాలపై చర్చించి అభ్యర్థులను ప్రకటించనున్నారు. ఇప్పటికే ఆశావాహులు ఢిల్లీలో సీఈసీ సభ్యులను ప్రసన్నం చేసుకుంటున్నారు. టికెట్లు ఇవ్వాలని కోరుతున్నారు. ఇదిలా ఉండగా ఎంపీ అభ్యర్థుల ఎంపికపై బీఆర్ఎస్ ఆచీతూచీ అడుగులు వేస్తుంది. నల్లగొండ, భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గాల్లో పోటీ చేసేందుకు గట్టి అభ్యర్థులను నిలబెట్టేందుకు మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి కసరత్తు చేస్తున్నారు. కాంగ్రెస్ అభ్యర్థులను ఢీ కొట్టే సత్తా కలిగిన నేతలను ఎంపిక చేసేందుకు ప్రయత్నిస్తున్నారు. నల్లగొండ లోక్‌సభ నుండి శాసనమండలి చైర్మన్ గుత్తా సుకేందర్‌రెడ్డి తనయుడు అమిత్‌రెడ్డి, నల్గొండ మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి సోదరుడు, కంచర్ల కృష్ణారెడ్డి అటు ఎన్నికల్లో బీఆర్ఎస్ నుండి ఎంపీగా పోటీ చేసి ఓటమి పాలైన వేమిరెడ్డి నర్సింహారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ చిన్నపరెడ్డి, బీసీ నేత సుంకరి మల్లేష్‌గౌడ్ పోటీ చేసే ఆలోచనలో ఉన్నారు. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 12 శాసనసభ నియోజకవర్గాల్లో 11 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఉన్నారు. లోక్‌సభకు పోటీ చేసే కాంగ్రెస్ అభ్యర్థులను ఢీ కొట్టాలంటే బీఆర్ఎస్ సమర్ధవంతమైన అభ్యర్థులను బరిలో నిలిపితేనే గెలుపొందే అవకాశాలు ఉంటాయి. లేనిపక్షంలో ఓటమి పాలు అవ్వకతప్పదు. భువనగిరిలోను గట్టి అభ్యర్ధిని నిలబట్టేందుకు బీఆర్ఎస్ కసరత్తు చేస్తోంది. భువనగిరి నియోజకవర్గం నుండి బూడిద భిక్షమయ్యగౌడ్, బాలరాజ్‌యాదవ్, మల్లేష్‌యాదవ్, జిట్టా బాలకృష్ణరెడ్డి పేర్లను పరిశీలిస్తున్నారు. ఈ మేరకు పార్టీ అధిష్ఠానం వారితో మంతనాలు చేస్తోంది. బీఆర్ఎస్ మాత్రం రెండు లోక్‌సభ స్థానాల్లో గెలుపుగుర్రాలను నిలిపేందుకు చేస్తున్న ప్రయత్నం ఏ మేరకు ఫలించనుందో. వామపక్షాలతో పొత్తు కుదిరితే కొంత మేరకు గట్టి పోటీ ఇచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. బీఎస్పీ కూడా బీఆర్ఎస్‌తో జత కట్టడంతో మరింత బలం చేకూరనుంది.

## హుజూర్‌నగర్ బిఆర్ఎస్ ఇన్‌చార్జీ ఎవరు....?

(మొదటి పేజీ తరువాయి..)


బిఆర్ఎస్ అధిష్ఠానం హుజూర్‌నగర్ నియోజకవర్గానికి అత్యంత ప్రాధాన్యతి ఇచ్చింది. అయినా అనుకున్నది ఒక్కటి....జరిగింది మరొక్కటి అనే విధంగా పరిస్థితి చోటుచేసుకోవటంతో పార్టీ పరిస్థితి చేజారకముందే రాష్ట్ర నాయకత్వం జిల్లామాజి మంత్రి హుజూర్‌నగర్ నియోజకవర్గంపై దృష్టి సారించినట్లు తెలిసింది. నియోజకవర్గంలో పార్టీ పట్టు సడలక ముందే క్యాడర్‌లో అసలు ఏం జరుగుతుంది పార్టీలో అనే అయోమయం నుంచి బయటపడేసేందుకు అవసరమైన చర్యలు తక్షణమే తీసుకునేందుకు సిద్ధమైనట్లు సమాచారం. పార్టీ పగ్గాలు ఎవరికి అప్పచెప్తారోనే చర్చ నియోజకవర్గంలో ముమ్మురంగా సాగుతున్న నేపధ్యంలో ఈచర్చకు వెంటనే పార్టీ పగ్గాలు ఎవరికైనా అప్పచెప్పి రాజకీయ చర్చలకు తెరదింపాలనే ఆలోచనలో పార్టీ అధినాయకత్వం ఉన్నట్లు తెలిసింది. ఊహించని విధంగా బిఆర్ఎస్‌కు శానంపూడి షాక్ ఇవ్వడంతో పార్టీ క్యాడర్‌లో ఒక్కసారిగా నైరాశ్యం ఏర్పడినట్లయ్యింది. శానంపూడి వెంట నియోజకవర్గంలో ఎవరెవరు పార్టీని వీడుతున్నారో వివరాలు సేకరిస్తున్నట్లు తెలిసింది. అయితే హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పట్టు నిలుపుకునేందుకు మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టినట్లు సమాచారం. దీనిలో భాగంగా నియోజకవర్గ బాధ్యతలు మాజి మంత్రి అనుచరుడైన బిఆర్ఎస్ నాయకులు మారిపెద్ది శ్రీనివాస్‌కు అప్పచెప్పే అవకాశం ఉందన్న ప్రచారం జరుగుతుంది. గతంలో శానంపూడి సైదిరెడ్డి బిఆర్ఎస్ పార్టీలోకి రాకముందు మారిపెద్ది శ్రీనివాస్‌గౌడ్ కొంతకాలం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో పనిచేశారు. దీంతో పాటు హుజూర్‌నగర్ నియోజకవర్గం నుంచి ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో పోటీచేసి ఓడిపోయిన పిల్లుట్ల రఘుకు అవకాశం ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. పిల్లుట్ల రఘు అసెంబ్లీ ఎన్నికల్లో 7వేలకు పైగా ఓట్లు తెచ్చుకున్నారు. స్వచ్ఛంద సంస్థ ఏర్పాటుచేసి ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఈప్రాంత రాజకీయాల్లో గుర్తింపు తెచ్చుకున్నారు. అంతేకాకుండ నియోజకవర్గంలోని యువతలో పిల్లుట్ల రఘుకు మంచి పేరుంది. ఒక సందర్భంలో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో అప్పటి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి ధీటుగా ప్రచారాలు నిర్వహించిన పేరుంది. దీంతో పిల్లుట్ల రఘుపై కూడా బిఆర్ఎస్ అధిష్ఠానం దృష్టి పెట్టినట్లు విశ్వసనీయంగా తెలిసింది. దీనిలో భాగగానే పిల్లుట్ల రఘు రేపో...మాపో బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకోనున్నట్లు తెలిసింది. అయితే నియోజకవర్గ బాధ్యతలు ఇస్తే పార్టీలో చేరుతానని రఘు బిఆర్ఎస్ నాయకులకు చెప్పినట్లు సమాచారం. ఏది ఏమయితేనేమి రెండు మూడు రోజుల్లో హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రాజకీయాల్లో పెను మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉందనే చర్చ రాజకీయవర్గాల్లో జరుగుతుంది.

## గుంటి పిచ్చయ్య సేవలు అభినందనీయం

### ఎమ్మెల్సీ సురభి వాణిదేవి

మఠంపల్లి మార్చి 10 ప్రభాతవార్త

కళాకారులకు గుంటి పిచ్చయ్య చేస్తున్న సేవలు అభినందనీయమని శాసనమండలి సభ్యురాలు సురభి వాణిదేవి అన్నారు. శనివారం హైదరాబాద్ పొట్టి శ్రీరాములు తెలుగు యూనివర్సిటీ ఎన్‌టిఆర్ కళావేదికలో పిలాన్‌త్రోపిస్ట్ సొసైటీ అధ్యక్షులు అద్దంకి రాజు అధ్యక్షతన సొసైటీ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా పలు రంగాలలో విశిష్ట సేవలందించిన మహిళలకు ఉమెన్ ఐకాన్ -2024 ఉమెన్ పురస్కారాలను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మాజీ ప్రధాని, భారతరత్న, పివి.నర్సింహారావు కుమార్తె, శాసనమండలి సభ్యురాలు సురభి వాణిదేవి ముఖ్య అతిథిగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి వార్షికోత్సవ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మఠంపల్లి మండలకేంద్రానికి చెందిన ప్రముఖ కళాకారులు డాక్టర్ గుంటి పిచ్చయ్య రమాదేవి ప్రదర్శించిన ఓం నమశ్శివాయ నృత్యరూపకం పలువురు ప్రేక్షకులను ఆకట్టుకుంది. గుంటి పిచ్చయ్య చేసిన సాహిత్య, సామాజిక, సాంస్కృతిక కళారంగం విశిష్ట సేవలను గుర్తించి ఆయనకు పురస్కారం ప్రదానం చేశారు. ఈ సందర్భంగా గుంటి



పిచ్చయ్య ప్రదర్శనను అభినందించి శాలువాతో సత్కరించి మెమోంటో అందజేశారు. ఈ కార్యక్రమంలో టి పిసిసి అధికార ప్రతినిధి గాలిరెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి, అంత ర్జాతీయ శ్రీశ్రీకళావేదిక చైర్మన్, కవి, రచయిత, సామాజికవేత్త కత్తిమండ ప్రతాప్, అద్దంకి రాజా,సినీ నిర్మాత మాగంటి ప్రసాద్, మునీర్ అహ్మద్ షరీఫ్, కర్నె శిరీష, పగిడిపల్లి రాజారావు తదితరులు పాల్గొన్నారు.


# అనుకున్నది.....అయ్యింది...

హుజూర్‌నగర్(గరిడేపల్లి) మార్చి 10 ప్రభాతవార్త:

అనుకున్నదంతా అయ్యింది....హుజూర్‌నగర్ మాజి ఎమ్మెల్యే బిఆర్ఎస్ నాయకులు శానంపూడి సైదిరెడ్డి ఆదివారం ఢిల్లీలో బిజెపి తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీ తరుణ్‌చుగ్ చేతుల మీదుగా బిజెపి తీర్థం పుచుకున్నారు. గత పదిరోజులుగా హుజూర్‌నగర్ నియోజకవర్గంలో మాజి ఎమ్మెల్యే శానంపూడి పార్టీ మార్పుపై చర్చ జరుగుతుంది. ఈనెల 5వ తేదిన వార్త దినపత్రికలో ప్రచురితమైన బిజెపిలోకి శానంపూడి అనే కథనం నిజమైంది. శానంపూడి సైదిరెడ్డి బిజెపిలో చేరటంతో బిఆర్ఎస్‌కు బిగ్ షాక్ తగిలినట్లయ్యింది. హుజూర్‌నగర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ క్యాడర్ అయోమయంలో పడిపోయే పరిస్థితి ఎదురైంది. నియోజకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల ముందు బిఆర్ఎస్‌కు చెందిన కొంతమంది నియోజకవర్గ స్థాయి నాయకులు బిజెపిలోకి కాంగ్రెస్ పార్టీలోకి చేరడం, ఇప్పుడు పార్టీకి ఆయువుపట్టుగా ఉన్న నాయకుడు శానంపూడి ఊహించని విధంగా బిఆర్ఎస్‌కు షాక్ ఇచ్చి బిజెపిలో చేరడంతో ఆపార్టీకి దిక్కులేనివిధంగా పరిస్థితి తయారైంది. ప్రస్తుతం బిఆర్ఎస్ లీడ్ చేసే నాయకుడు ఎవరనే ప్రశ్న మొదలైంది. అయితే అసెంబ్లీ ఎన్నికల ముందు శానంపూడి సైదిరెడ్డి వైఖరిని వ్యతిరేకించి బిజెపిలోకి వెళ్లిన ముఖ్య నాయకులు కొంతమంది ఇప్పుడు శానంపూడి సైదిరెడ్డి బిజెపిలోకి చేరడంతో సదరు నాయకులకు జీర్ణించుకోలేని పరిస్థితి నెలకొంది. గతంలో ఎమ్మెల్యేగా శానంపూడి ఉన్న సమయంలో మఠంపల్లి మండలంలో భూకబ్జాల విషయంలో బిజెపి రాష్ట్ర నాయకత్వం చేపట్టిన ఆందోళన కార్యక్రమాలలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీల మధ్య తలెత్తిన విభేదాలు వివాదస్పదమైన విషయం అందరికి తెలిసిందే. మఠంపల్లిలో జరిగిన వివాదంలో బిజెపి నాయకులు,కార్యకర్తలపై కేసులు నమోదు కావటమే కాకుండ కొంతమంది బిజెపి నాయకులు జైలుకు కూడా వెళ్లిన విషయం అప్పట్లో రాజకీయంగా పెద్ద దుమారం లేచిన విషయం విదితమే. ఇప్పుడు నియోజకవర్గంలోని బిజెపి నాయకులు ఏమాత్రం సహకరిస్తారనేది వేచిచూడాల్సిందే. ఇటీవల శానంపూడి సైదిరెడ్డి బిజెపిలోకి చేరుతున్న విషయం తెలిసిన నియోజకవర్గస్థాయి బిజెపి నాయకులు వ్యతిరేకించినట్లు సమాచారం. శానంపూడికి అవకాశం ఇవ్వద్దని రాష్ట్ర బిజెపి నాయకత్వానికి నియోజకవర్గం బిజెపి నాయకులు కోరడంతో ఢిల్లీలో చక్రం తిప్పిన శానంపూడి బిజెపిలోకి చేరిక సులభమైనట్లు తెలిసింది. ప్రస్తుతం నియోజకవర్గంలోని బిజెపి నాయకులను బుజ్జగించి తనవైపుకు తిప్పుకుని అందరితో కలిసి ముందుకెళ్లే విషయం శానంపూడి ముందు సవాలుగా ఉంది. రాజకీయాలలో వివాదాలు,పార్టీలు మారటం, వర్గాలు ఉండటం సహజమే అయినప్పటికి అందరిని కలుపుకుని ముందుకెళ్లే విషయంలో శానంపూడి ఏమేరకు సక్సెస్ అవుతారో వేచిచూడాల్సి ఉంది.

### ఎంపి టిక్కెట్ శానంపూడికేనా....?

బిఆర్ఎస్‌లో నుంచి బిజెపిలోకి చేరిన మాజి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డికి నల్లగొండ పార్లమెంట్ టిక్కెట్ దక్కేనా అనే చర్చ జరుగుతుంది. ఎంపి టిక్కెట్ ఇస్తానంటేనే బిజెపిలోకి చేరినట్లు ప్రచారం జరుగుతుంది. ఈమేరకు బిజెపి ఢిల్లీ నాయకత్వంతో చర్చలు కూడా జరిగినట్లు విశ్వసనీయంగా తెలిసింది. అవకాశం ఇస్తే ఎంపిగా పోటి చేసేందుకు సిద్ధమేనన్న విషయాన్ని బిజెపి అధినాయకత్వానికి శానంపూడి సైదిరెడ్డి స్పష్టం చేసినట్లు సమాచారం. టిక్కెట్ ప్రకటిస్తే పోటి చేసేందుకు అవసరమైన ఏర్పాట్లన్నీ సిద్ధం చేసుకుంటు న్నట్లు శానంపూడి సన్నిహిత వర్గాల ద్వారా తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికి యువ నాయకుడైన శానంపూడి సైదిరెడ్డి తీసుకున్న రాజకీయ నిర్ణయం నియోజకవర్గమే కాకుండా జిల్లా వ్యాప్తంగా సంచలనం కలిగించేది వాస్తవం.



# మహిళలు చైతన్యంతో హక్కుల కోసం ఉద్యమించాలి

: ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 10 ప్రభాతవార్త

మహిళలు చైతన్యంతో హక్కుల కోసం ఉద్యమించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ అన్నారు. పట్టుపాక గ్రామంలో జరిగిన మహిళా సదస్సులో ఐద్వా రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మీ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని, ఉద్యమించనిదే హక్కులు సక్రమించవన్నారు. గత చరిత్రలో చూసినా ఏ హక్కులు కూడా పోరాడనిదే దక్కలేదని, అని న రంగాల్లో మహిళలు ముందుండాలన్నారు. మహిళలపై రోజు రోజుకు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టేందుకు సంఘటితం కావాలన్నారు. ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ మహిళలకు సమాన పనికి సమాన వేతనం కోసం పనిచేసే చోటే ఆత్మగౌరవ హక్కుల కోసం ఉద్యమించాలన్నారు. శ్రామిక మహిళల హక్కుల కోసం ఇతర ప్రజా సంఘాలతో కలిసి ఐక్య ఉద్యమాలకు ఐద్వారా ఆధ్వర్యంలో



నాయకత్వం వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకురాలు దోనూరి నిర్మల, ఎంపిటిసి మర్రి వసంత నర్సిరెడ్డి, ప్రజా సంఘాల నాయకులు దొంతగాని పెద్దులు తదితరులు పాల్గొనగా, ఐద్వా నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా నడికుడి శైలజ, కార్యదర్శిగా కేసిరెడ్డి జయమ్మలతో పాటు 25 మంది కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# ఎండిపోయిన పంటలకు నష్ట పరిహారం ఇవ్వాలి

: సిపిఎం జిల్లా కార్యదర్శి జహంగీర్



**చౌటుప్పల్, మార్చి 10 ప్రభాతవార్త:** తీవ్ర వర్షాభావంతో పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్ చేశారు. చౌటుప్పల్ మండలం మందోళ్లగూడెంలో వల్లూరి శ్రీశైలం సాగు చేసిన 12 ఎకరాల పొలం పూర్తిగా ఆదివారం సిపిఎం ప్రతినిధులు సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎకరాకు రూ.30 వేలు ఖర్చు చేసి పంటల సాగు చేశారని, నీరు లేక బోర్లు ఎండిపోయి సాగు చేసిన పంటలు పూర్తిగా ఎండిపోయాయన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం సమగ్ర సర్వే జరిపి పంటలు ఎండిపోయి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బూర్గు కృష్ణారెడ్డి, ఎంపిటిసి చెన్నబోయిన వెంకటేశం, సింగిల్‌విండో మాజీ చైర్మన్ చీరిక సంజీవరెడ్డి, డైరెక్టర్ బోరెం నర్సిరెడ్డి, సిపిఎం నాయకులు పొట్ట శ్రీను, కొండె శ్రీశైలం, సప్పిడి లక్ష్మారెడ్డి, మంద బుచ్చిరెడ్డి, పాపగల్ల లింగస్వామి, కస్తూరి లింగస్వామి, చీరిక అలివేలు, ఇట్టబోయిన శేఖర్, పాపగల్ల హరీష్, నీల శ్రీను, నర్సింహారెడ్డి, మంద లింగారెడ్డి, యాట ప్రశాంత్, వల్లూరి వెంకటేశం, లింగయ్య తదితరులున్నారు.

# చౌటుప్పల్‌కు చేరిన సోమనాధుని వజ్రలింగం రథయాత్ర

చౌటుప్పల్, మార్చి 10 ప్రభాతవార్త

మహా శివరాత్రి సందర్భంగా సైలెన్స్ రి ట్రీట్ సెంటర్ మహాదేవపూర్ బ్రహ్మకుమారీస్ మెడిటేషన్ సెంటర్ ఆధ్వర్యంలో ప్రారంభమైన రథయాత్ర ఆదివారం మండలంలోని కొయ్యలగూడెం, లక్కారం, బంగారిగడ్డ, తంగేడుపల్లి గ్రామాల్లోని ప్రధాన ఆలయాల్లో సాగింది. దివ్య స్వర్ణిమ రథం గత ఐదు సం.రాల నుంచి 6 వేల గ్రామాల్లో లక్షలాది మంది భక్తులకు భగవంతుని సందేశం, రాజయోగమును వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. కొయ్యలగూడెం, లక్కారం, బంగారిగడ్డ, తంగేడుపల్లి రోడ్డులో గల ఆంజనేయ స్వామి ఆలయం, గణేష్ నగర్ మీదుగా మధ్యాహ్నం వరకు దివ్య స్వర్ణిమ రథం సోమనాధుని వజ్రలింగం రథయాత్ర సాగింది. వీధుల్లోకి రథం వచ్చిన సందర్భంగా కుటుంబ సమేతంగా భక్తి శ్రద్ధలతో మంగళ



హారతితో సోమనాథ్ వజ్ర లింగేశ్వరుడికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా దివ్య దర్శనం, ప్రసాదం, సోమనాధునీ మహాత్యం వివరిస్తూ ఒక నిమిషం మెడిటేషన్ చేయించారు.

# గిరిజన రైతులు సాగు చేస్తున్న భూములకు నూతన పాస్ పుస్తకాలు జారీ చేయాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 10 ప్రభాతవార్త

రాచకొండ ప్రాంతంతో పాటు ఇతర గ్రామాల్లో గిరిజన రైతులు సాగు చేస్తున్న వ్యవసాయ భూములకు నూతన పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాచకొండలో గత 70 ఏళ్ల నుంచి నేటి వరకు తాత ముత్తాతల నాటి నుంచి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాదారు పాసు పుస్తకాలు అందించాలన్నారు. గత ప్రభుత్వం ధరణి పేరుతో భూ హక్కులను ఇవ్వకుండా వారి పట్టాలను రద్దు చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. ఈ సమావేశంలో గంగదేవి సైదులు, గుంటోజు శ్రీనివాసచారి, పిట్ట రాములు, దౌల జంగయ్య, గాజుల అంజయ్య, కడతాల భిక్షం, కుక్కల అంజయ్య, కోడూరు పార్వతమ్మ తదితరులున్నారు.



# ఘనంగా విమాన రథోత్సవం

బీబీనగర్, మార్చి 10 ప్రభాతవార్త



బీబీనగర్ మండలం మహాదేవపురం గ్రామంలో గల శ్రీ వేణుగోపాల స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం స్వామి వారి రథోత్సవ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. పురవీధుల గుండా ఆటా పాటలతో భజనలు, కీర్తనలు, కోలాటాల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ చైర్మన్ దండెం ప్రభాకర్, మాజీ సర్పంచు దేవరకొండ వేణుగోపాల్, ఉత్సవ కమిటీ ప్రతినిధులు కందడి రమణమ్మ బాల్‌రెడ్డి, కవాడపు శివారెడ్డి, టిజి జస్వంత్ సింగ్, దండం రవీందర్, గాండ్ల నరేష్, మునిగళ్ల కొండల్, శృంగారం శ్రీమన్నారాయణచార్యులు, నాయకులు మూలస్వామి, ఆకుల శ్రీనివాసులు, వెన్నెల ప్రతాప్‌రెడ్డి, వంశీగౌడ్ తదితరులున్నారు.

# రామాలయంలో సంప్రోక్షన మహోత్సవం

హాలియా, ప్రభాతవార్త. మార్చి 10:

హాలియా సీతారామచంద్రస్వామి ఆలయంలో ఈనెల 11వ తేదీ నుంచి 13వ తేదీ వరకు అష్టబందన మహాలయ సంప్రోక్షన మహోత్సవం నిర్వహించనున్నట్లు రామాలయ కమిటీ చైర్మన్ మేడేపల్లి మోహన్‌రావు ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆలయాన్ని ప్రతిష్టించి 12 సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా అష్టబందన మహాసంప్రోక్షన కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఈనెల 11వ తేదీన మామిడి తోరణం, విశ్వకైన్య పూజ, 12న అష్టబందనకార్యక్రమం, 13న తిరుకళ్యాణ మహోత్సవం నిర్వహిస్తున్నట్లు కార్యక్రమంలో వక్తలుగా మాతృశ్రీ యోగినిమాత, డీఏవన్ ప్రసాదలు తమ ప్రవచనాలు అందజేస్తారని , ముఖ్య అతిథులుగా సాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి పాల్గొననున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

# పేరూరు శివాలయం వద్ద అన్నదానం చేసిన బుసిరెడ్డి ఫౌండేషన్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 10:



అనుముల మండలం పేరూరు గ్రామంలోని శ్రీస్వయంభూ సోమేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి ఉత్సవాల సందర్భంగా ఆదివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మన్ బుసిరెడ్డి పాండురంగారెడ్డి ఆధ్వర్యంలో మహాఅన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా మూడు రోజుల పాటు జరిగే మహాజాతరలో సుమారు 3000 మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఫౌండేషన్ నిర్వాహకులు తెలి పారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ రిక్కల కొండారెడ్డి, ధర్మకర్తలు దుండిగల నర్సింహ, సైదాచారి, రిక్కల వెంకట్‌రెడ్డి, రిక్కల రామకృష్ణరెడ్డి, పీఈటీ యడవల్లి రాంబాబు, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జటావత్ హుస్సేన్‌ను కలిసిన కేతావత్ భాస్కర్

హాలియా, ప్రభాతవార్త. మార్చి 10:

నేషనల్ ఎస్టీ కమీషనర్ మెంబర్‌గా రాష్ట్రపతిచే ఎన్నికైన మాజీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షులు జటావత్ హుస్సేన్‌నాయక్‌ని గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి కేతావత్ భాస్కర్‌నాయక్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా భాస్కర్‌నాయక్ హుస్సేన్‌నాయక్‌కు పుష్పగుచ్ఛం అందజేసి శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలను తెలియజేశారు.



# రాజకీయంగా స్వర్ణకారులు ఎదగాలి

చౌటుప్పల్, మార్చి 10 ప్రభాతవార్త



స్వర్ణ కారులు రాజకీయంగా ఎదగాలని స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండోజు సంతోష్‌కుమార్ అన్నారు. జిబ్లక్‌పల్లి గ్రామ వార్డు సభ్యునిగా సేవలు అందించి పదవీ విరమణ పొందిన సందర్భంగా ముమ్మిడి నర్సింహాచారిని ఆదివారం స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కూరేళ్ల బ్రహ్మాచారి, కందుకూరి కిషోర్, ముటుకుల్లోజు శ్రావణ్‌కుమార్, చొల్లేటి లక్ష్మీనారాయణ, పర్వతం వెంకటేశ్వరచారి, భిక్షమాచారి, లింగాచారి, నర్సింహాచారి, నక్కర్తి శ్రీధర్‌చారి, శేషు, మల్లికార్జునచారి, నగేష్, ప్రదీప్, కనకాచారి, శివ, మనోజ్, రాంబాబు, సతీష్ తదితరులున్నారు.

# నీటి సమస్య లేకుండా రూ.40లక్షలతో బోర్లు వేసేందుకు ఏర్పాట్లు

అనంతగిరి ప్రభాతవార్త:

అనంతగిరి మండల వ్యాప్తంగా గ్రామాలలో ఎటువంటి నీటి సమస్యలు లేకుండా ప్రజల అవసరాలకు, దాహం తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆదేశాలతో ప్రతి గ్రామంలో మినరల్ డెవలప్మెంట్ ఫండ్ నుండి సుమారు రూ.40లక్షలతో బోర్లు వేసేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని అనంతగిరి ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ముస్కు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు పాలవరం, చనుపల్లి, అనంతగిరి, లకారం, శాంతినగర్, ఖానాపురం (అజ్మీరా తండా), మొగలాయికోట గ్రామాలలో బోరు పాయింటులన జియాలజిస్ట్ యాదగిరిరెడ్డి, మిషన్ భగీరథ ఏఈ నాగరాజుతో కలిసి కేవలం కొద్ది రోజుల లోపే పూర్తిస్థాయిలో బోర్లు వేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు, కోదాడ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గునుకుల గోపాల్ రెడ్డి, బుర్రా పుల్లారెడ్డి, బుర్రా నరసింహారెడ్డి, నాగుల్ మీరా,



పలువురు ముఖ్య నాయకులు, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, గ్రామశాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.




## ఎండిన వరి పొలాలకు నష్టపరిహారం చెల్లించాలి

కోదాడ రూరల్,(ప్రభాతవార్త:



ఎండిపోయిన వరి పంటకు ఎకరానికి రూ.20వేలు చొప్పున ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు బొల్లు ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం తమ్మరలో ఎండిపోయిన వరి పంటలను పరిశీలించి మాట్లాడారు. రైతులు పంటలను కాపాడుకునేందుకు అధిక వడ్డీలకు డబ్బులు తీసుకువచ్చి బావులు తవ్వడం, పూడిక తీయడంతోపాటు, బోర్లు వేసి పంట పెట్టుబడి పెట్టి అన్ని రకాలుగా తీవ్రంగా నష్టపోయారని, రైతులను వెంటనే ప్రభుత్వం ఎండిపోయిన పంటలను అధికారులతో అంచనా వేసి ఆదుకోవాలని అన్నారు. నాలుగు ఎకరాలు పైబడిన రైతులకు నేటి వరకు కూడా రైతుబంధు డబ్బులు జమ కాకపోవడంతో రైతులు వడ్డీ వ్యాపారస్తులను ఆశ్రయిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ రైతులకు సాయం అందించి ఆదుకోవాలని అన్నారు.

## ప్రమాద బాధితులకు సాయం అందజేత

మునగాల ప్రభాతవార్త:



గత నెల 27వ తేదీన మోతె మండలంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, గాయాలపాలైన విజయ రాఘవపురం రేపాల గ్రామాలకు చెందిన వారి కుటుంబీలకు ఆదివారం మండల పరిధిలోని విజయరామపురం గ్రామంలో గల గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య కార్యాలయంలో ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్రాంత కలనల్ గ్రామీణ ఉద్యోగుల సమాఖ్య అధ్యక్షులు సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ.. తమ సంఘ సభ్యుల నుంచి సేకరించిన రూ.1,26,000 విరాళాలను బాధిత కుటుంబ సభ్యులకు అందజేసినట్లు తెలిపారు. ముందుగా మృతి చెందిన వారికి సంతాపంగా మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో సమాఖ్య వ్యవస్థాపక అధ్యక్షుడు గుండు నరసయ్య, ఆర్థిక కార్యదర్శి దయాకర్, రేపాల ఎంపీటీసీ సోమపంగ మోహన్, పోతురాజు నరసయ్య, సీనియర్ నాయకులు సుంకర పిచ్చయ్య, బాధిత కుటుంబ సభ/యులు, గ్రామస్తులు, సమైక్య సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆక్రమణలో ప్రభుత్వ స్థలాలు

మునగాల, ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు ఆయన సంఘటన చోటుచేసుకుంది. 65 నెంబర్ జాతీయ పక్కన ఉన్న ప్రభుత్వ వైద్యశాల ముందు స్థలం వ్యాపారులు ఆక్రమణకు గురి చేస్తూ దుకాణ సముదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఈ విషయమై ప్రభుత్వ అధికారుల దృష్టికి పోలీసుల దృష్టి తీసుకుపోయిన ఫలితం లేకుండా పోయింది. రోడ్ల వెంబడి అక్రమ గురి కావడమే కాక ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలగడం జరుగుతుంది. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు రోడ్డు వెంబడి నిలుచునే వీలు లేకుండా వాహనాలు నిలుపుతూ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని దుకాణ సముదాయాన్ని తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## తక్కువ ఖర్చుతో వైద్య సేవలు

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని కొక్కిరేణిలో వివేకానంద వైద్యశాల తక్కువ ఖర్చుతో అందిస్తున్నట్లు మేదరమెట్ల వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామంలో ఎంబీబీఎస్ డాక్టర్‌తో గుండె చర్మ సంబంధిత పరీక్షల నిర్వహించి వైద్య సేవలు అందిస్తున్నట్లు చెప్పారు. ప్రతి ఒక్కరు ఈ వైద్య సేవలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా నష్టపోకుండా చూసుకోవాలన్నారు.

## మసీదుకు రెండు కూలర్‌లు వితరణ

అనంతగిరి ప్రభాతవార్త:



తెలంగాణ ముస్లిం మైనార్టీ ఉద్యోగుల సంఘం కోదాడ డివిజన్ ఆధ్వర్యంలో అనంతగిరి మసీదుకు రెండు కూలర్లు విరాళంగా అందజేశారు. వేసవిలో రంజాన్ మాస ఉపవాస దీక్షకులకు సౌకర్యం కోసం ఏర్పాటు చేసినట్లు సంఘం బాధ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జాకీర్, కార్యదర్శి గఫార్, ఖాజా మియా, షఫీ, అబ్దుల్ షరీఫ్ సిద్ధిక్, అబ్దుల్ రెహమాన్, ఖాసీం, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వరి కోతలు

మునగాల ప్రభాతవార్త:

మండలంలో వేసి వరి కోతలు ఆదివారం ప్రారంభమయ్యాయి మండలంలోని నారాయణగూడెం తిమ్మారెడ్డి గూడెం గ్రామాలలో మొదలయ్యాయి. తొలుత రేటు బాగానే ఉందని రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. నిన్నటి వరకు నీటి ఎద్దడిని అధిగమిస్తూ నా రైతులు కొంత ఊరట చెందారు. చివరి వరకు ధాన్యం కొనుగోలు రేట్లు తగ్గకుండా ఉండాలని పలువురు భావిస్తున్నారు.

## నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్

నడిగూడెం, మార్చి10, ప్రభాతవార్త ::



తీవ్ర వర్షాభావ పరిస్థితులతో వరిపైర్లు ఎండిపోయి రైతులు నష్టపోయి నందున జరిగిన నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లకొండ సత్యనారాయణ అన్నారు. మండలంలోని వేణుగోపాలపురం గ్రామంలో ఆదివారం రైతు సంఘం సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. మండలంలో వందలాది ఎకరాల్లో వరిపైర్లు ఎండ పోయాయని, రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ఎకరానికి రూ.20వేలు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసు కోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు తిరపయ్య, పిచ్చయ్య, సోమలింగం,సక్కుభాయి,నరిబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ నిధులు విడుదల చేయాలి

నడిగూడెం, మార్చి10, ప్రభాతవార్త ::



పెండింగ్‌లో ఉన్న భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధులు విడుదల చేసి కార్మికులకు వెంటనే అందజేయాలని భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు, ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం మండల కేంద్రంలో జరిగిన భవన నిర్మాణ సంఘ మూడవ మండల మహాసభలో ఆయన మాట్లాడారు. కార్మికులు ఐక్యంగా సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని అన్నారు. పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలను కూడా పెంచాలన్నారు. సమగ్ర కార్మిక చట్టాలను తీసుకువచ్చి అమలు చేయాలన్నారు. ప్రమాదవశాత్తు మృతిచెందిన, గాయపడిన భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడుగా తిరుమలి, కార్యదర్శిగా ఉపేందర్, మరో 11 మంది సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల కన్వీనర్ మల్లెల వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## త్రాగునీటికి ఇబ్బందులు

అనంతగిరి ప్రభాతవార్త:



అనంతగిరి మండలం వాయిల సింగవరం గ్రామంలోని ముదిరాజ్ కాలనీలో త్రాగునీరు లేక అనేక ఇబ్బందులు పడు తున్నామని ముదిరాజ్ కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు. గ్రామపంచచాయతీ ట్యాంకర్ ద్వారా త్రాగునీటిని సరఫరా చేయాలని కోరారు. వెంటనే గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్, పంచాయతీ కార్యదర్శి చొరవ తీసుకొని వెంటనే ముదిరాజ్ బజార్‌లో మంచినీటికి క్రొత్త బోరువేసి ముదిరాజ్ బజార్ వారికి త్రాగునీటి ఇబ్బందులు తొలగించాలని వారు కోరారు.

# శ్రీమతి సావిత్రిబాయిపూలే 127వ వర్ధంతి





నల్లగొండ, మార్చి 10, అర్బన్ ప్రభాతవార్త:-
భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త, రచయిత్రి ఉద్యమకారిణి శ్రీమతి సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి పురుస్కరించుకొని ఉదయం 10 గంటలకు కలెక్టర్ బంగ్లా ఎదురుగా ఉన్న బీపీ మండల్ గారి విగ్రహం వద్ద సావిత్రిబాయి పూలే వర్ధంతి కార్యక్రమాన్ని బీసీ సంక్షేమ సంఘం ఉద్యోగ మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడమైనది ఈ సందర్భంగా బీసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుల దుడుకు లక్ష్మీ నారాయణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు వంగూరు నారాయణ యదవ్ మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు సింగం లక్ష్మి మాట్లాడుతూ 19వ శతాబ్దం మొదటి భాగంలో మన సమాజంలో ఉన్న మూడనమ్మకాలకు వ్యతిరేకంగా తన జీవితాంతం పోరాటం చేసి ప్రజలను చైతన్యంతులు చేసిన వీరవనిత శ్రీమతి సావిత్రిబాయి పూలే అని వీరు తన భర్త ప్రోద్బాలంతో చదువు నేర్చుకొని తన తోటి మహిళలకు చదువు నేర్పడం కోసం అనేకమైన మహిళా పాఠశాలలను నెలకొల్పి వారిని విద్యావంతులు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎన్ని అడ్డంకులు ఎదురైన ధైర్యంగా నిలదొక్కుకొని సమాజాన్ని చైతన్యం చేసిన ఉద్యమకారిణి శ్రీమతి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భువనగిరి దేవేందర్, ఉద్యోగుల సంఘం ప్రధాన కార్యదర్శి బత్తుల శ్రీనివాస్ కార్యదర్శులు అక్కినపల్లి లక్ష్మయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

**పెద్ద గడియారం సెంటర్‌లో....**

ఈ రోజు నల్లగొండలోని పెద్ద గడియారం సెంటర్లో మహాత్మ జ్యోతిబాయి పూలే విగ్రహం వద్ద శ్రీమతి సావిత్రిబాయి పూలే 127వ వర్ధంతి కార్యక్రమం బీసీ సంక్షేమ సంఘం నల్లగొండ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించి నివాళి లర్పించడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు చక్రహరామరాజు మాట్లాడుతూ శ్రీమతి సావిత్రిబాయి పూలే భారత దేశపు తొలి మహిళా ఉపాధ్యాయుని మరియు విద్యకు దూరమైన మహిళలకు విద్య నిషేదించబడిన అట్టడుగు వర్గాలకు చదువు నేర్పాలనే ఉద్దేశంతో 1848లోనే పూణేలో ఒక పాఠశాలను నెలకొల్పి ఆనాటి అగ్రవర్ణాల అఘాయిత్యాలను ఎదుర్కొని బాలికలకు విద్య నేర్పిన గొప్ప ధైర్యశాలి అని ఆనాటి మూడాచారాలకు వ్యతిరేకంగా పోరాడి వారి కొరకు అనాధాశ్రయాలను నెలకొల్పి సమాజంలో మోసపోయిన మహిళలను ఆదుకొనటమే కాకుండా ఆమె జీవితాంతం సమాజసేవకే అంకితం చేసిన గొప్ప మహిళ చివరికి ఆమె ప్లేగు వ్యాధి సోకి అనేకమంది చనిపోతున్నప్పుడు వారిని ఆదుకొని చివరికి తనకు కూడా ప్లేగు వ్యాధి సోకి జీవితాన్ని చాలించిన గొప్ప త్యాగమూర్తి అన్నారు. ఈ సందర్భంగా ఇంకా మాట్లాడుతూ గత ప్రభుత్వంలో బీసీలకు ఏ రకమైన న్యాయం జరగలేదని ఈ మధ్యకాలంలో అసెంబ్లీలో బీసీల కులగణన చేపట్టులకు బిల్లు ప్రవేశపెట్టి ఆమోదం లెలిపినందుకు నల్లగొండ బీసి సంక్షేమ సంఘం నుండి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేస్తూ అదే విధంగా బీసిలకు సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి బీసిల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతూ ఎంతోకాలంగా సావిత్రి బాయి పూలే జన్మదినాన్ని మహిళా ఉపాధ్యాయ దినంగా ప్రకటించాలని ప్రభుత్వా లను డిమాండ్ చేస్తూ వచ్చాము అని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాసోజు విశ్వనాథం, నల్ల సోమల్లయ్య కేశవ మరియు తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ జిల్లా ఓబీసీ సెల్ అధ్యక్షులుగా పిట్టల శ్రీనివాస్



నల్లగొండ, మార్చి 10, ప్రభాతవార్త:-
బీజేపీ ఓబీసీ మోర్చా నల్లగొండ జిల్లా అధ్యక్షుడిడా పిట్టల శ్రీనివాస్ ముదిరాజును ఎంపిక చేసిన జిల్లా అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డికి, నా ఎంపికకు సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీ గంగిడి మనోహర్ రెడ్డి గారికి శ్రీ కాసం వెంకటేశ్వర్లుకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియ చేశారు. నిరంతరము అనుక్షణం జిల్లాలో పార్టీ బలోపేతంనకు కృషి చేస్తాని తెలిపారు.

## హలీమ్ దర్బార్ ప్రారంభం

నల్లగొండ, మార్చి 10, అర్బన్ ప్రభాతవార్త:-



నల్లగొండ పట్టణంలోని మిరియాలగూడెం రోడ్డులోని ఎస్.ఆర్ గార్డెన్స్ సమీపాన ఆదివారం హలీమ్ దర్బార్‌ను ముస్లీంమ్ మత పెద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో రంజాన్ ఉపవాస దీక్షలు ప్రారంభ సమయములో హలీమ్ సెంటర్‌ను ప్రారంభించడం సంతోషదిగ్గ విషయం అన్నారు. పతన మైనారిటీ సోదరులు ఉపయోగించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో హలీమ్ సెంటర్ యజమాని మోహామద్ బసరత్, అబ్దుల్ రఫీ మరియు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక దొడ్డి కోమరయ్య భవనములో నిర్వహించిన నల్లగొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం

నల్లగొండ, మార్చి 10, అర్బన్ ప్రభాతవార్త:-
భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య డివైఎఫ్ఐ నల్లగొండ జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం స్థానిక దొడ్డి కొమరయ్య భవనములో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ హాజరై మాట్లాడారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజేపి ప్రభుత్వం ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలను భర్తీ చేస్తామని హామీ ఇచ్చి అమలు చేయక నిరుద్యోగులను విస్మరించిందన్నారు అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుగుతున్న వేళ దేశంలో మహిళలకు రక్షణ కరువైందన్నారు మణిపూర్లో



మహిళల పైన దాడలు దౌర్జన్యాలు జరుగుతున్న కేంద్ర ప్రభుత్వము ఎటువంటి చర్యలు తీసుకోలేదన్నారు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు కట్టబెట్టిందన్నారు. ప్రభుత్వ వ్యవస్థ పూర్తిగా కార్పొరేట్ల చేతిలో కీలుబొమ్మగా మారిందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న బిజేపికి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలన్నారు. ఈ సమావేశంలో డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్ డివైఎఫ్ఐ జిల్లా నాయకులు గుండాల నరేష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి(ఎమ్.ఆర్.పి.ఎస్) తెలంగాణ రాష్ట్రం

నల్లగొండ, మార్చి 10, ప్రభాతవార్త:-
మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న నాయకత్వంలో జిల్లా అధ్యక్షులు రామంజి సైదులు మాదిగ రాష్ట్ర ఉపాధ్యఉలు బూసాక నరసింహ మాదిగ ఆధ్వర్యంలో ఈ రోజు మునుగోడు నియోజకవర్గ ఇన్చార్జిగా పందుల అశోక్ మాదిగ గారిని జగ్జీవన్ రావ్ భవనంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పందుల పర్వతాలు మాదిగ పందుల సంపత్ కుమార్, మాదిగ పోలె వెంకటేశ్వర్లు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాచీన శివాయలంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి ప్రత్యేక పూజలు

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 10 ప్రభాతవార్త



సంస్థాన్‌నారాయణపురం మండల కేంద్రంలోని ప్రాచీన శివాలయంను ఆదివారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యేను ఆలయ కమిటీ ప్రతినిధులు సన్మానించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు పాలకుర్ల యాదయ్య, కమిటీ సభ్యులు సతీష్, వీరమల్ల కేశవులు, సూర రాజయ్య, శ్రీశైలం, గూడూరు ఇంద్రసేనారెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, నాయకులు గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డి, లింగస్వామి, ఏపూరి సతీష్, కొన్‌రెడ్డి నర్సింహా, జక్కిడి చంద్రారెడ్డి, భిక్షపతి నాయక్, బాలు నాయక్, గుడిగంటి రాజు తదితరులున్నారు.

## బీబీనగర్‌కు చేరిన యాదాద్రి లక్ష్మీనర్సింహస్వామి అఖండ జ్యోతి

బీబీనగర్, మార్చి 10 ప్రభాతవార్త
హైద్రాబాద్‌లో ప్రారంభమైన యాదగిరి లక్ష్మీనర్సింహస్వామి అఖండ జ్యోతి యాత్ర ఆదివారం రాత్రి బీబీనగర్‌కు చేరుకుంది. ఈ సందర్భంగా జెడ్పీటిసి గోళి ప్రణీత పింగల్‌రెడ్డి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో కాసుల సత్యనారాయణగౌడ్, బందారు ఆగమయ్య గౌడ్, మల్లగారి భాగ్యలక్ష్మీ శ్రీనివాస్‌గుప్తా, నెరెళ్లపల్లి ఆంజనేయ శర్మ, పంజాల రామాంజనేయులుగౌడ్, సోమ గోపాల్, మంగ అశోక్, శ్రీనివాస్, తిప్పరిశెట్టి సత్యనారాయణ, దయానందచారి, సత్యనారాయణ, ఆల్వ మోహన్‌రెడ్డి, మన్నె బాలరాజు,కొండమడుగు మెట్టు వద్ద జరిగిన ఆకర్యక్రమంలో వైస్ ఎంపిపి వాకిటి గణేష్‌రెడ్డి, కడెం రాజేష్‌బాబు, రంగ గోపాల్‌గౌడ్, కనకబోయిన రాజమల్లేశం, గోపాల్, వాటికి నర్సింహారెడ్డి తదితరులున్నారు.



## బీబీనగర్ మండల బిజెపి అధ్యక్షునిగా ఇంజమూరి ప్రభాకర్

బీబీనగర్, మార్చి 10 ప్రభాతవార్త



బీబీనగర్ మండల బిజెపి అధ్యక్షునిగా ఇంజమూరి ప్రభాకర్ నియమితులయ్యారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ నియామక పత్రాన్ని ఆదివారం అందజేశారు. కాగా నూతన అధ్యక్షునిగా నియమితులైన ప్రభాకర్ మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో బిజెపి గెలుపే లక్ష్యంగా తనవంతు శక్తి వంచన లేకుండా పాటుపడతానన్నారు. మోడీ సంక్షేమ పథకాలను గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకెళ్లి ఎంపీ ఎన్నికల్లో బిజెపి బలపర్చిన అభ్యర్థి గెలుపు కోసం పాటుపడతానన్నారు. తన ఎంపికకు సహకరించిన పార్టీ నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తక్షణమే రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలి

..బండ శ్రీశైలం

చండూరు,10మార్చి,(ప్రభాతవార్త):

రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రూ.2 లక్షల రుణమాఫీ అమలు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటి సమావేశం జెర్రిపోతుల ధనుంజయగౌడ్ అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు తక్షణమేవరి ధాన్యం క్వింటాకు రూ.500 బోనస్ ప్రకటించాలని,రైతులకు వెంటనే రుణమాఫీ అమలు చేయాలని డిమాండ్ చేశారు.మునుగోడు నియోజకవర్గంలో వివిధ మండలాలల్లో రైతులు ఆరుగాలం శ్రమించి ఎన్నో కష్టనష్టాలకు ఓర్చి సాగుచేసిన పంటపొలాలు చేతికొచ్చే సమయంలో ఎండిపోవడం చూసి రైతులు ఆందోళకు గురి అవుతున్నారని,తక్షణమే ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.భూగర్భ జలాల నీటిమట్టం రోజు రోజుకూ పడిపోతుండటంతో వాటి ఆధారంగా సాగు చేసిన పంటపొలాలకు తీవ్రనీటి కొరత ఏర్పడుతుందని ఈ పరిస్థితుల్లో ఏఎమ్మార్పి వరద కాలువల




ద్వారా వీలైనన్ని చెరువులను నీటితో నింపితే భూగర్భ జలాలు అందుబాటులోకి వస్తాయని, ఆ దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శిమొగుదాల వెంకటేశం,మండల కమిటి సభ్యులు చిట్టిమల్ల లింగయ్య, కొత్తపల్లి నరసింహ, గౌసియాబేగం,కంచర్ల రవి,తదితరులు పాల్గొన్నారు.




# భువనగిరి గడ్డమీద కాషాయ జెండా ఎగురవేయాలి

...మండలాధ్యక్షులు జనార్ధన్‌రెడ్డి

చండూరు,10మార్చి,ప్రభాతవార్త: దేశంలో బిజెపి మరోసారి అధికారంలోకి వస్తుందని చండూరు మండలాధ్యక్షులు కాసాల జనార్ధన్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశం సుభిక్షంగా ఉండాలంటే ముచ్చటగా మూడోసారి కేంద్రంలో నరేంద్రమోడి సర్కారు రావాల్సిందేనని, విశ్వాసానికి, విశ్వసనీయతకు మారుపేరే నరేంద్రమోడి అన్నారు. మోడి నాయకత్వంలో బ్రహ్మాండ మైన అభివృద్ధి, సంక్షేమ పాలన సాగుతుందని, దేశవ్యాప్తంగా ప్రజలకు ఉచిత బియ్యం పంపిణీ చేసేది నరేంద్రమోడి సర్కారే అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో వేల కిలోమీటర్ల జాతీయ రహదారుల నిర్మాణం చేశారని తెలిపారు.అయోధ్య శ్రీరామ జన్మభూమిలో రామమందిర నిర్మాణం చేసిన ఘనత నరేంద్రమోడిదే అన్నారు.భువనగిరి పార్లమెంటు పరిధిలో బిబినగర్ ఎయిమ్స్ ఏర్పాటు చేశారని, ఈసారి రాబోయే భువనగిరి పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి ఎంపి అభ్యర్థి బూరనర్స య్యగౌడ్ విజయమే లక్ష్యంగా నాయకులు,కార్యకర్తలు పని చేయాలని సూచించారు.



# నూతనంగా ఏర్పడిన గ్రామపంచాయతీలో వసతులు కరువు

...రేషన్ సరుకులకోసం కిలోమీటర్లు ప్రయాణించాల్సి వస్తోంది

...కమ్యూనిటీ హాల్‌లోనే కొనసాగుతున్న గ్రామపంచాయతీ భవనం

చండూరు,10మార్చి,(ప్రభాతవార్త):

నూతనంగా గ్రామ పంచాయతీలలో చండూరు మండలంలో పడమటితాళ్ల, సిరిగిరాడెం, చొప్పరివారి గూడెం నూతన గ్రామ పంచాయతీ లుగా అప్పటి ప్రభుత్వం ఏర్పాటు చేసింది.నూతన గ్రామ పంచాయతీలో మౌలిక వసతులు కల్పించాలని ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు కోరుతున్నారు. తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. చండూరు పట్టణ కేంద్రానికి చెందిన పడమటితాళ్ల గ్రామ ప్రజలు రేషన్ సరుకుల కోసం కిలోమీటర్ ప్రయాణం చేయాల్సి వస్తోంది.ఉమ్మడి ఉడతలపల్లి గ్రామంలో పడమటితాళ్ల గ్రామాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసింది.ఇక్కడ రేషన్ దుకాణం లేక,కిలోమీటరు వెళ్లి సరుకులు తెచ్చుకోవాల్సి న పరిస్థితి ఏర్పడుతుందని ప్రజలు అంటున్నారు.వారి గ్రామ పంచాయతీలోనే రేషన్ సరుకులు అందించేవిధంగా రేషన్ దుకాణాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**గ్రామ పంచాయతీకి సొంత భవనం నిర్మించాలి:**

నూతనంగా ఏర్పడిన పడమటితాళ్ల గ్రామంలో సొంత గ్రామపంచాయతీ భవనం నిర్మించాలని ఇక్కడి ప్రజలు కోరుతున్నారు.తక్షణమే ప్రభుత్వం స్పందించి సొంత భవనం నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.బాలిక శిశు సంరక్షణలో భాగంగా భవనం నిర్వహించాలని కోరుతున్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం

..బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యత్తపు మధుసూదన్‌రావు

చండూరు రూరల్,10మార్చి,(ప్రభాతవార్త :

క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు యత్తపు మధుసూదన్ రావు,చండూరు మున్సిపల్ వైస్ చైర్మెన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్ అన్నారు.ఆదివారం చండూరు మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో జాతర సందర్భంగా తుమ్మలపల్లి ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంటును వారు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ క్రీడలవల్ల గ్రామాల మధ్య స్నేహభావం ఏర్పడుతుందన్నారు. ఈ క్రికెట్ టోర్నమెంట్‌కి ప్రథమ బహుమతి దాతగా యత్తపు మధుసూదన్‌రావు రూ.25వేలు,ద్వితీయ బహుమతి దాతగా దోటి సుజాత వెంకటేష్ యాదవ్ 15వేలు,తృతీయ బహుమతి దాతగా కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షులు కోడి గిరిబాబు,బిఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి షీల్డ్ బహుమతి దాతగా,క్రికెట్ కిట్టు దాతగా గుండ్రెడ్డి రామలింగారెడ్డి,మ్యాన్‌ఆఫ్‌ది మ్యాచ్ షీల్డ్ దాతగా కురుపాటి సుదర్శన్,ఆదేవిదంగా ఈ టోర్నమెంట్ నిర్వాహ



కులకు తుమ్మలపల్లి గ్రామానికి చెందిన పోలోజు సత్యనారాయణ టీషర్ట్లు దాతగా స్పాన్సర్ చేశారు.ఈ కార్యక్రమంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వాహకులు కాశమల్ల అనిల్ కుమార్, జెర్రిపోతుల రాజు గౌడ్, జి.హనుంతురెడ్డి, సల్వాది వెంకటేశం,కేతమళ్ల నవీన్,కేతమళ్ల ప్రకాష్, జక్కలి శివ,కురుపాటి చందు, మహేశ్వరం అజయ్, నలపరాజు రాకేష్,తదితరులు పాల్గొన్నారు.

# బీజేపి మర్రిగూడ మండల అధ్యక్షులుగా పి. రాజేందర్ నాయక్ ఏకగ్రీవ ఎంపిక

మర్రిగూడ, మార్చి 10, (ప్రభాతవార్త):-

మర్రిగూడ మండల బీజేపి అధ్యక్షులుగా పి. రాజేందర్ నాయక్‌ను జిల్లా అధ్యక్షులు డా. నాగం వర్షిత్ రెడ్డి ఎంపిక చేశారు. తన ఎంపిక పట్ల కృషి చేసిన బీజేపి రాష్ట్ర జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. రాజేందర్ నాయక్ మాట్లాడుతూ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు.



# బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా వానం నరేందర్‌రెడ్డి

డిండి, మార్చి 10, (ప్రభాతవార్త

భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులుగా డిండి మండలానికి చెందిన వానం నరేందర్‌రెడ్డి ని నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీచేశారు. డిండి మండలం కందుకూరు గ్రామానికి చెందిన వానం నరేందర్‌రెడ్డి విద్యార్థి దశలో ఎబివిపి విభాగంలో పనిచేశారు. రసాయన శాస్త్రంలో ఉన్నత విద్యను అభ్యసించి పరిశోధన రంగంలో ఉద్యోగంచేసి గత స్థానిక సంస్థల ఎన్నికలలో కందుకూరు గ్రామం నుండి తన భార్య సర్పంచిగా ఎన్నిక ఐన తరువాత తన ఉద్యోగానికి రాజీనామా చేసి ప్రజలకు అందుబాటులో వుంటూ బిజెపి డిండి మండలపార్టీ అధ్యక్షులుగా బాధ్యతలు నిర్వహిస్తూ మండలంలో పార్టీ పటిష్టతకు కృషిచేశారు.తన సేవలను గుర్తిస్తూ జిల్లా కమిటీ లో స్థానం కల్పించినందుకు రాష్ట్ర, జిల్లా పార్టీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజులలో గ్రామ గ్రామానికి పార్టీని తీసుకెళ్లి పార్టీ నిర్ణయాలను అమలు పరుస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అవలంభిస్తే ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల తరుపున పోరాడుతామన్నారు.



# నేడు మండలంలో ఎమ్మెల్యే వీరేశం పర్యటన

పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్స వాలు, శంకుస్థాపనలు

కట్టంగూర్, మార్చి 10, (ప్రభాతవార్త

మండలంలోని వివిధ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు,శంకుస్థాపనలు చేసేందుకు నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం మండలంలో పర్యటించనున్నట్లు మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు పెద్ది సుక్కయ్యగౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈమేరకు ఆదివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మండలంలోని అయిటి పాముల, బొల్లేపల్లి, కట్టంగూర్, పందెనపల్లి, ఈదులూరు, మును కుంట్ల, పరడ, ముత్యాలమ్మగూడెం, ఇస్మాయిల్‌పల్లి తదితర గ్రామాల్లో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వీరేశం శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు.



# చండూరు పట్టణ బిజెపి అధ్యక్షునిగా సత్యంగౌడ్

చండూరు,10మార్చి,(ప్రభాతవార్త):

చండూరు పట్టణ బిజెపి నూతన అధ్యక్షునిగా పందుల సత్యంగౌడ్‌ను జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి ఎన్నిక చేసినట్లు తెలిపారు.ఈ మేరకు నియామక పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా సత్యంగౌడ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి తన సహకారం అందిస్తానని, గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.తన ఎన్నికకు సహకరించిన బిజెపి పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



# గుర్తుతెలియని వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, మార్చి 10 (ప్రభాతవార్త

ప్రముఖ శైవక్షేత్రం చెర్వుగట్టు గుట్టపై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది పడిఉన్నారు.విషయం తెలుసుకున్న ఆలయ అధికారులు ఆదివారం స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 65-70 సంవత్సరాలు గల వృద్ధుడు గట్టుపై గైరీ సదన్ వద్ద మరణించి ఉన్నట్లు వారు తెలిపారు.మృతుని వివరాలు ఎవరికైనా తెలిస్తే తమను సంప్రదించాలని కోరారు.



# వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12వేలు వెంటనే అందించాలి

చిట్యాల రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:
రైతు భరోసాతో వ్యవసాయ కూలీలకు ఏడాదికి రూ. 12వేలు అందిస్తామని ప్రకటించిన రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీని వెంటనే అమలుచేసి పేద కూలీలకు ఆదుకోవాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చిట్యాల మండలం నేరడ గ్రామంలో ప్రజాసంఘాల సభ్యత్వ కార్యక్రమాన్ని ఆయన ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూగర్భజలాలు అడుగంటి నీరందక పంటలు ఎండిపోవడంతో రైతులుపెట్టిన పెట్టుబడులు అందక ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతాంగానికి వెంటనే పంట నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ కూలీలకు పనులను 200 రోజులకు పెంచేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతన చట్టాన్ని సవరించి, కార్మికులకు వేతనాలు పెంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు బొజ్జ చిన్నవెంకులు, సిఐటియు జిల్లా కమిటి సభ్యులు జిట్ట నగేష్, ఐద్వా రాష్ట్ర కమిటి సభ్యురాలు జిట్ట సరోజ, రైతు సంఘంరాష్ట్ర కమిటి సభ్యులు



ఐతరాజు నర్సింహ్మ, వివిధ ప్రజా సంఘాల నాయకులు కల్లూరి కుమారస్వామి, కందగట్ల గణేష్, సంకోజు నరసింహచారి, కల్లూరి క్షత్రయ్య, లక్ష్మయ్య, పోలోజు ఈశ్వరాచారి, పెండోట శంకరాచారి, రూపని లక్ష్మణ్, చిర్రబోయిన వెంకన్న, విజయ్ కుమార్, కర్నాటి బిక్షం, సిలివేరు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## వాసవీ సత్రంలో ప్రత్యేక పూజలు,అన్నదానం

నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త




అమావాస్య సందర్భంగా యల్లారెడ్డిగూడెం వాసవీ నిత్యాన్నదాన సత్రం మరియు వృద్ధాశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో వాసవీమాత సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం దాతల సహకారంతో చెర్వుగట్టుకు వచ్చే భక్తులకు దాతల సహకారంతో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.వివిధ ప్రాంతాలనుండి ప్రతి అమావాస్యకు చెర్వుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రమాలింగేశ్వర స్వామి దేవాలయానికి తరలి వచ్చే భక్తుల ఆకలిని తీర్చడానికి సత్రం నిర్వాహకులు ప్రతి నెల అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని చేపడుతున్నారు.కేవలం ఆర్యవైశ్యులకే కాకుండి అన్ని వర్గాలకు చెందిన వారికి కూడా ఆకలిని తీర్చుతున్నారు.వాసవీ మాత, పరమశివుని కృపా కటాక్షాలతో ఈ కార్యక్రమాన్ని ప్రతి నిత్యం చేపడుతున్నామని, మున్ముందు కూడా కొనసాగిస్తామని, ఎవరైనా దాతలు ఆర్థికంగా హార్థికంగా చేయూతనందించాలని అనుకున్నా స్వాగతిస్తామని నిర్వాహకులు రంగ శేఖర్ గుప్తా , మీలా సోమయ్య తెలిపారు.కార్యక్రమంలో అన్నదాతలు గంధం భాస్కర్ వాణి,కందగట్ల శ్రీనివాస్, ఆర్యవైశ్యులు,పలువురు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి

చిట్యాల రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:



చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి గ్రామంలో ఆదివారం పలు అభివృద్ధి పనుల శంకుస్థాపనలు, ప్రారంభోత్సవానికి వచ్చిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశంను ఆ గ్రామ మాజీ సర్పంచ్ నర్సింగ్ వెంకటేశం కలిశారు. గుండ్రాంపల్లి గ్రామంలో నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం సమర్పించారు. గ్రామంలో పలుచోట్ల విద్యుత్ నియంత్రికలకు రక్షణ వలయాలు లేక ప్రమాదకరంగా మారాయని వెంటనే రక్షణ వలయాలు ఏర్పాటు చేయించాలని జాతీయ రహదారి పక్కన సర్వీస్ రోడ్డువెంట అసంపూర్తిగా ఉన్న మురుగుకాల్వను పూర్తి చేయించాలని కోతుల బెడదను నివారించాలని, పలు వార్డులో విద్యుత్ స్తంభాలు, మురుగు కాల్వలు, సిసి రోడ్లు ఏర్పాటు చేయాలని నర్సింగ్ వెంకటేశం వినతి పత్రంలో పేర్కొన్నారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

## ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త



నూతనంగ ఆనిర్మిస్తున్న గదిలో నీళ్లు కొడుతూ కరెంటు షాక్‌కు గురై వ్యక్తి మృతి చెందిన సంఘటన ఆదివారం మండలంలోని యల్లారెడ్డిగూడెం గ్రామంలో చోటు చేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన శివరాత్రి సత్యనారాయణ (58) ఈ సంఘటనలో ప్రాణాలు కోల్పోయారని, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి తెలిపారు.

## ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపిన ఆర్‌టిసి ఉద్యోగులు

నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త



2017 నుండి ఆర్‌టిసి వారు ఎదురుచూస్తున్న పిఆర్‌సి ని రేవంత్ రెడ్డి ప్రభుత్వం 21 శాతం ఫిట్‌మెంట్‌తో ప్రకటించడం పట్ల సర్వత్రా ఆనందోత్సాహాలు వెల్లువెత్తాయి.ఆదివారం నార్కట్‌పల్లి డిపో సిబ్బంది రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ మిఠాయిలు పంచుకుని తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు.పిఆర్‌సి ప్రకటించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టిఎస్‌ఆర్‌టిసి విసి మరియు ఎండి సజ్జనార్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో నార్కట్‌పల్లి ఆర్‌టిసి డిపో మేనేజర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## జ్యోతిషరత్న, ఆధ్యాత్మిక వైదిక శిరోమణి అవార్డులు పొందిన అర్చకులు

నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త




పొట్టి శ్రీరాములు విశ్వ విద్యాలయం నాంపల్లి హైద్రాబాదు వారి ఆధ్వర్యంలో నార్కట్‌పల్లి మండలం మాండ్ర గ్రామానికి చెందిన అర్చకులు ఉత్తరపల్లి నరసింహ్మచార్యులకు ఆధ్యాత్మిక మరియు జ్యోతిష రంగంలో ఆయన చేస్తున్న సేవలకు గుర్తింపుగా జ్యోతిషరత్న మరియు ఆధ్యాత్మిక వైదిక శిరోమణిరత్న అవార్డును అందజేశారు. నర్సింహ్మాచార్యులు అన్ని ఆధ్యాత్మిక జ్యోతిష రంగాలలో చేసిన విశేష సేవలకు గుర్తింపుగా ఈ అవార్డును ప్రధానం చేసినట్లు ప్రొ.డా॥నరసింహ్మ స్వామి తెలిపారు.తనకు ఈ అవార్డును అందించడం పట్ల అవార్డు గ్రహీత కతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో సురేష్ బాబె, జ్యోతిష్యవేత్త, ఆకుల రజినీ ప్రవీణ్ కుమార్, డా॥సోములు బాబు, లక్ష్మీ అరుణ, లావణ్య మిత్ర, గాంధి గుడి అర్చకులు చొల్లేటి ప్రవీన్ కుమార్, అవార్డు గ్రహీతలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




## బిజెపిలో చేరిన సంజయ్‌దాస్ గౌడ్

చిట్యాల, మార్చి 10, ప్రభాతవార్త:



తెలంగాణ సీనియర్ మలిదశ ఉద్యమ నాయకుడు బిఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు కూనూరు సంజయ్‌దాస్ గౌడ్ ఆదివారం భువనగిరిలో జరిగిన బిజెపి పార్లమెంట్ ముఖ్య నాయకుల సమావేశంలో బిజెపి జాతీయ కార్యదర్శి సత్యకుమార్ సమక్షంలో పార్టీలో చేరారు. సత్యకుమార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తెలంగాణ ఉద్యమకారులు బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భువనగిరి బిజెపి అభ్యర్థి మాజీ ఎంపి బూర నర్సయ్యగౌడ్, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు గొంగడి మనోహర్‌రెడ్డి, బిజెపి నల్లగొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డి, భువనగిరి పార్లమెంట్ కన్వీనర్ బందారపు లింగస్వామి, మైల నరసింహ, మాస శ్రీనివాస్, గుండాల నరేష్‌గౌడ్, కన్నెబోయిన మహాలింగం తదితరులు ఉన్నారు.

## మూసీ ప్రాజెక్టు సమాచారం

కేతేపల్లి, మార్చి 10, ప్రభాతవార్త:
మూసీ ప్రాజెక్టు రిజర్వాయర్‌లో నేడు నీటిమట్టం 645 ఫీట్లకు గాను 627.28 ఫీట్లుగా ఉన్నది. ప్రాజెక్టు ఏఈ ఉదయ్‌కుమార్ తెలిపారు. పైను ప్రవాహం ఏమి రావటం లేదని తెలిపారు. రిజర్వాయర్ నిల్వ సామర్థ్యం 4.46 టియంసి కాగా ప్రస్తుతం 1.113 టియంసి నీరు వుందని ఆయన తెలిపారు.

## పిఎం విశ్వకర్మ దరఖాస్తులు చేసుకునే విధంగా ప్రజలకు అవగాహన

కేతేపల్లి, మార్చి 10,ప్రభాతవార్త:
జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పిఎం విశ్వకర్మ ప్రతి గ్రామపంచాయతీల నుండి విరివిగా దరఖాస్తులు చేసుకునే విధంగా గ్రామపంచాయతీలలో వాట్సప్ గ్రూప్‌లలో పోస్ట్ చేసి ప్రజలకు అవగాహన కల్పించి ప్రతి గ్రామ పంచాయతీ నుండి రేపటి నుండి సిఎస్‌సి సెంటర్ ద్వారా దరఖాస్తులు చేసుకునే విధంగా చూడాలని కేతేపల్లి ఎంపిడిఓ బి శ్రీనివాస్‌రావు తెలిపారు.

## రూ.500లకే నేరుగా లబ్ధిదారులకు గ్యాస్ సిలెండర్ అందించాలి

-సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు



ప్రభాతవార్త సూర్యాపేట: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇస్తున్న గ్యాస్ సిలిండర్ నేరుగా రూ.500లకు లబ్ధిదారులకు అందించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ధర్మభిక్షం భవన్ సిపిఐ ఆఫీస్లోని జరిగిన సమావేశంఒలె ఆయన మాట్లాడుతూ.. గతంలో కేంద్ర ప్రభుత్వం కూడా సబ్సిడీ పైసలు బ్యాంకు ఖాతాలలో జమ చేస్తున్నామని చెప్పి, రెండు, మూడు నెలలు జమ చేసి ఆ తర్వాత జమ చేయలేదని ఆయన అన్నారు. వీటన్నిటిని దృష్టిలో ఉంచుకొని నేరుగా లబ్ధిదారులకు రూ.500లకే గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో నాయకులు నిమ్మల ప్రభాకర్, పెన్నా కృష్ణ, దండుగల సురేష్, సింగజోగి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సాగునీరు లేక అన్నదాతలు తంటాలు


**మోతె,10మార్చి,(ప్రభాతవార్త) :** ఆరుగాలం శ్రమించి రైతులు సాగు చేసిన పంటలకు వర్షాలు లేక భూగర్భ జలాలు అడుగంటిపోయాయి .బోరుబావులలు వట్టిపోయి దర్శనమిస్తున్నాయి.నీరందక పొట్టదశలోకి వచ్చిన వరి పంట కళ్లముందే ఎండుతుంటే ఒక్క ఎకరానికి వేలకొద్ది పెట్టుబడులు పెట్టిన రైతుల విధిలేక పొలాల్లో పశువులను కట్టేసి మేపుతున్నారు.

**మండలంలో పరిస్థితి దయనీయం:**

చివరి ఆయకట్టు ప్రాంతమైన మోతె మండలంలో ఈ యాసంగిలో 19,742 వరి సాగైది. ఈసారైనా ఎస్సారెస్పీ 36ఎల్,22 ఎల్ కాలువల ద్వారా గోదావరి జలాలు నీరందిస్తారనే ఆశలు అడియాశలు అయ్యాయి.దీంతో ఈ కాలువ పరిధిలో మండలంలో సాగైన 3వేల ఎకరాల్లో వరి పంట ఎండింది.మండల వ్యాప్తంగా 5వేల ఎకరాలపైన సాగునీరు లేక అన్నదాతలు వదిలేశారు. వీటిలో పశువులను మేపుతున్నారు.

**రోజుకో మడి ఎండుతూ...**

గత వానాకాలం సీజన్లో అన్నదాతకు దిగుమతులు,మద్దతు ధరల పరంగా కలిసొచ్చిన ఏకైకైక పంట వరి.ఈ నేపథ్యంలో వరి సాగుపై దృష్టి పెట్టారు.సాగునీటితో అవసరాలు ఎక్కువగా ఉన్నాయని తెలిసినా వరి పంటపైన ఆశలు పెట్టుకున్నారు.మూడు నెలల క్రితం భూగర్భ జలాలు సమృద్ధిగా ఉండటంతో మడిమడి పెంచి ఉన్నదంతా సాగు చేశారు. రెండు నెలల తరువాత పరిస్థితి మారిపోయింది.మోటార్లు నడిపేందుకు విద్యుత్ సరఫరా ఉన్నా భూగర్భంలో జలం అందుబాటులో లేదు.గత రెండు మూడు వారాలుగా రోజూ మడి ఎండిపోతుంది.ఇప్పటికే ఎకరాకు 15వేల పైన పెట్టుబడులు అయ్యాయి.మరో రెండు మూడు వారాలు గడిస్తే పంట చేతికి వస్తుంది కానీ బావులు,బోర్లు ఎండిపోయాయి.ఈ పరిస్థితులలో అధికారులు ,పాలకులు చొరవ తీసుకుని చివరి ఆయకట్టు ప్రాంతానికి సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.





# సీఎం ఏర్పాట్ల పనులను పరిశీలించిన ప్రభుత్వ విప్ ఐలయ్య



**యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :** ప్రముఖ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆరుగురు మంత్రులతో కలిసి సోమవారం యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామివారి సీఎం రేవంత్ రెడ్డి దర్శించుకోనున్నారు. బ్రహ్మోత్సవాలలో మొదటిరోజు స్వస్తి వాచనం పూజలలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పాల్గొననున్నారు.

# అమాత్యుల పర్యటనతోనైనా ... ఆలేరు సమస్యలు తొలిగేనా ..

మొదటిపేజీ తరువాయి

ఆలేరు నియోజకవర్గంలో తుర్కపల్లి మండలంలోని వాసాలమర్రిని దత్తత తీసుకుంటున్నట్లు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్పష్టంగా ప్రకటించి ఆ గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దేందుకు సుమారుగా రూ.58కోట్లను మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఆగ్రామంలో 481 మంది లబ్ధిదారులకు ఇండ్లు నిర్మించేందుకు వాసాలమర్రిలో మరో రూ.50కోట్ల నిధులు మంజూరు అయినా నిధుల పురోగతి మాత్రం ఆశించిన స్థాయిలో కనపడలేదు. గంధమల్ల చెరువును రిజర్వాయర్ చేసి 10 టీఎంసీల నీటిని పెంచి నియోజకవర్గంలోని ఆలేరు, తుర్కపల్లి, గుండాల, బొమ్మలరామారం మండలాల వ్యవసాయ రైతులకు త్రాగునీరు అందించాలనే లక్ష్యంతో శ్రీకారం చుట్టినా నేటికి పనులు నత్తనడకనే సాగుతున్నాయి. తుర్కపల్లి నుండి యాదగిరిగుట్ట వరకు 18 కిలోమీటర్ల రోడ్డును బీటీ రోడ్డుగా మార్చడానికి నిధులు మంజూరు చేసినా కాంట్రాక్టర్లు పనులు చేయడానికి ముందుకు రావడం లేదు. ఇదే మండలంలో జూనియర్ కాలేజీ మంజూరు చేస్తున్నట్లు అప్పటి మాజీ సీఎం ప్రకటించిన నేటికి కార్యరూపం దాల్చలేదు. అలాగే గుండాల మండలంలో త్రాగునీరు లేక ఎడారిగా మారిన వ్యవసాయ రైతాంగానికి త్రాగునీటి వనరులను కల్పించడానికి అప్పటి ఇరిగేషన్ మంత్రి నవాబుపేట రిజర్వాయర్ పనులకు నవంబర్ 3, 2017న శంకుస్థాపన చేశారు. ఏడేండ్లు గడిచిపోతున్నా మూడు అడుగులు ముందుకు .. ఆరు అడుగులు వెనక్కు అన్న చందంగా పనులు సాగుతున్నాయి. ఇప్పటికి కాల్వల తవ్వకంతో భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం 92 ఎకరాలకు చెల్లించాల్సి ఉంది. పరిహారం చెల్లించకపోతుండడంతో కోట్లాది రూపాయలతో కొనసాగుతున్న కాలువ నిర్మాణ పనులను భూములు కోల్పోయే రైతులు అడ్డుకున్నా ప్రయోజనం లేకుండా పోయింది. ఫలితంగా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం నెరవేరకుండా పోయింది. మండలంలోని వయా గంగాపురం మీదుగా పరిపడగ, జామచెట్లబావి క్రాస్ రోడ్డు నుండి వయా తుర్కలషాపురం మీదుగా దేవరప్పుల క్రాస్ రోడ్డు వరకు, రామారం క్రాస్ నుండి వయా వెల్మజాల మీదుగా కొమ్మాయిపల్లి వెళ్ళే రోడ్డు, సీతారాంపురం క్రాస్ రోడ్డు నుండి వయా మరిపెడగ మీదుగా సూర్యాపేట, జనగాం వరకు గుండాల మండల కేంద్రం నుండి వయా నూనెగూడెం మీదుగా జనగామ క్రాస్ రోడ్డు వరకు, జామచెట్ల బావి క్రాస్ రోడ్డు నుండి అంబాల గ్రామానికి వెళ్ళే రోడ్లన్ని కంకర తేలి అధ్వానంగా మారి తరుచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. మండల కేంద్రంలో రూ.2 కోట్లతో నిర్మించతలపెట్టిన డబుల్‌బెడ్‌రూం నిర్మాణాలు గత ఆరు యేండ్లుగా శంకుస్థాపనలకే పరిమితం అయ్యాయి. గుండాల మండల వ్యవసాయ రైతాంగానికి తలపునే రిజర్వాయర్ ఉన్నప్పటికి మత్తడ్లు తడవకపోతుండడంతో సాగునీటి కోసం వ్యవసాయ రైతాంగం ముష్టి యుద్దాలు చేసినా పాలకుల్లో కనికరం కనిపించడం లేదు. అలాగే పరిపాలన సౌలభ్యం నిమిత్తం కొత్త మండలాలకు అప్పటి ప్రభుత్వం అక్టోబర్ 11, 2016న శ్రీకారం చుట్టింది. యాదాద్రి భువనగిరి జిల్లాలో మోటకొండూర్, అడ్డగూడూరు మండలాలను ఏర్పాటు చేసి 8 ఏండ్లు గడిచిపోతున్నా నేటికి అద్దె భవనాలలో ప్రభుత్వ పాఠశాలలు, పశువైద్యశాలల్లో ప్రభుత్వ కార్యాలయాలు కొనసాగించాల్సిన దుస్థితి నెలకొన్నా శాశ్వత పరిష్కారం చూపే నాధుడే కరువయ్యారని స్థానిక ప్రజాప్రతినిధులు ఆవేదన వెలుబుచ్చుతున్నారు. దివంగత మాజీ సీఎం వై.ఎస్.రాజశేఖర్‌రెడ్డి హయాంలో ఆత్మకూరు, వలిగొండ, మోత్కూరు, మండలాల రైతులకు సాగునీటి వనరులను కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో అప్పటి చిన్ననీటిపారుదల శాఖ మంత్రి చత్తుశర్ల విజయరామరాజు మోత్కూరు మండలం ధర్మారం గ్రామాల్లో ఏప్రిల్ 24, 2006న శంకుస్థాపన చేసినప్పటికి బున్యాదిగాని కాలువ నిర్మాణ పనులు అసంపూర్తిగానే ఆగిపోయి బొందలుగా దర్శనమిస్తున్నాయి. నేడు మరో తిరుపతిగా భక్తులకు దర్శనమిస్తున్న శ్రీయాదగిరి లక్ష్మీనరసింహస్వామి పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఆశించిన స్థాయిలో సౌకర్యాలు అందకపోతుండడంతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. నీటి వసతి, పార్కింగ్, రోడ్ల నిర్మాణం ఏర్పాటు చేయడంతో పాటు పబ్లిక్ రద్దీ డిమాండ్ మేరకు మున్సిపాలిటీలకు కార్మికులు లేకపోవడంతో ఆశించిన స్థాయిలో ఎప్పటికప్పుడు పేరుకుపోతున్న పారిశుద్ధ్యాన్ని తొలగించలేకపోతున్నారు. ప్రధానంగా గుండాల మండల కేంద్రానికి చెందిన పీహెచ్‌సీ స్థాయి పెంచకపోవడమే కాకుండా ఉన్న 24 గంటల వైద్యసేవలను ఎత్తి వేయడంతో ఇక్కడి ప్రజానీకం అత్యవసరాల సందర్భంలో వైద్యసేవలు పొందాలంటే 60 కిలోమీటర్ల దూరంలో గల భువనగిరి, జనగామ, వరంగల్ వంటి పట్టణాలకు వెళ్ళాల్సిన దుస్థితి నెలకొంది. కనీసం ఈ పీహెచ్‌సీలో కనీసం గర్భిణీలకు కాన్పులు స్థాయి సౌకర్యం కల్పించకపోవడం గమనార్హం. హైవేల మీద ఉన్న హస్పిటల్‌లనే స్థాయి పెంచుతూ గ్రామీణ ప్రాంతాల్లోని గుండాల, మోత్కూర్ వంటి ఆసుపత్రుల స్థాయిని పెంచడానికి పాలకుల మనస్సు మాత్రం చలించడం లేదు. దీనికి తోడు మోత్కూరు మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాల లేకపోవడంతో హైద్రాబాద్ వంటి ప్రాంతాలకు వెళ్ళి విద్యార్థులు ఉన్నత చదువులు చదవాల్సిన దుస్థితి నెలకొంది. అన్ని రంగాలలో అభివృద్ధిలో అందనంత దూరంలో ఆలేరు నియోజకవర్గం సమస్యల సుడిగుండంలో కొట్టుమిట్టాడుతోంది. కేవలం ప్రజాప్రతినిధులుగా ఎన్నికయ్యేందుకు, ప్రతిపక్షాలకు ఓటు బలం పెరిగేందుకు మాత్రమే ఇట్టి వసతులను కల్పిస్తున్నామంటూ దాటవేసే ధోరణి అవలంబిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంపై గంపెడు ఆశలతో స్థానిక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్‌ను గతంలో ఎవ్వరికి ఇవ్వని రికార్డు మెజార్టీతో గెలిపించారు. నేటి సీఎం పర్యటనలో నియోజకవర్గంలో పేరుకుపోయిన మౌళిక సమస్యలకు శాశ్వత పరిష్కారం పొందేందుకు ఏ మేరకు తన రాజకీయ చాతురాత్యాన్ని ప్రదర్శిస్తారోనని నియోజకవర్గ ప్రజలు ఆశగా ఎదురుచూస్తున్నారు. నేటి అమాత్యుల పర్యటనతోనైనా నియోజకవర్గంలో పేరుకుపోయిన మౌళిక సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని స్థానిక ప్రజానీకం గంపెడు ఆశలతో ఎదురుచూస్తుంది.












# ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గాన్ని, డిండి ప్రాజెక్టును పూర్తి చేస్తాం

ఎంపి ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ దుకాణం బంద్

తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయి

ప్రతి పేదవాడు గుడిసెల్లో ఉండకుండా ఇందిరమ్మ ఇండ్లలో ఉంటే గౌరవం

కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడం కాదు, బిఆర్ఎస్ పార్టీని కాపాడుకోండి

మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**దేవరకొండ, మార్చి 10, ప్రభాతవార్త:** రెండున్నర సంవత్సరాలలో ఎస్ఎల్‌బిసి సొరంగ మార్గాన్ని, డిండి ప్రాజెక్టును పూర్తి చేస్తామని రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్‌తో కలిసి పట్టణంలో రూ. 14కోట్ల వ్యయంతో డిండి ఎక్స్ రోడ్ నుండి మైనంపల్లి బ్రిడ్జి వరకు రోడ్డు వెడల్పు, సెంట్రల్ లైటింగ్ పనులకు శంకుస్థాపన చేసిన అనంతరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ ఎంపి ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ దుకాణం బంద్ అవుతుందన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కెసిఆర్ కోట్లు దోచుకున్నారని మండిపడ్డారు. తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని, వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలిచి ఎక్కువ సీట్లు కాంగ్రెస్‌కే వస్తాయని తెలిపారు. ప్రతి పేదవాడు గుడిసెల్లో ఉండకుండా ఇందిరమ్మ ఇండ్లలో ఫ్యాన్ వేసుకొని ఉంటే మాకు గౌరవం ఉంటుందన్నారు. 6 గ్యారెంటీలతోపాటు రాష్ట్రంలో ప్రాజెక్టులను పూర్తి చేసి, ఇచ్చిన హామీలన్నింటిని నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం పడిపోవడం కాదు, ముందుగా బిఆర్ఎస్‌పార్టీని కాపాడుకోవాలని హెచ్చరించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ఎంపిలు 14 సీట్లకు పైగా గెలుస్తారని తెలిపారు. నల్లగొండ భువనగిరి ఎంపిలుగా పోటీ చేయడానికి బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థులు లేరన్నారు. నల్లగొండ కాంగ్రెస్ ఎంపి అభ్యర్థి రఘువీరారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. దేవరకొండ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. పట్టణంలోని గరుడాద్రి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్, జాల నరసింహారెడ్డి, సిరాజ్‌ఖాన్, అల్లంపల్లి నరసింహ, కిన్నెర హరికృష్ణ, వివిధ మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేస్తా

## ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ప్రభాతవార్త బొమ్మలరామారం:** అంబేద్కర్ ఆశయ సాధనకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళల కృషి చేస్తుందని ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. ఆదివారం మండలంలోని మేడిపల్లి గ్రామంలో ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించి, అనంతరం జరిగిన సభలో మాట్లాడుతూ.. బి.ఆర్.అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే నేడు భారతదేశం మొత్తం అనుసరిస్తుందని, అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా బడుగు బలహీన వర్గాలకు చెందిన దళితులను అగ్రస్థానంలో ఉంచడానికి తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని ఆయన అన్నారు.

ప్రభుత్వం తరపున ప్రతి కుటుంబానికి ఆరు పథకాలు అందే విధంగా చూస్తామని ఆయన అన్నారు. అనంతరం మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు మాట్లాడుతూ.. దళిత వర్గాల అభ్యున్నతి కోసం అంబేద్కర్ ఎంతో కృషి చేసి అంటరానితనాన్ని నిర్మూలించడానికి ఎంతగానో కృషి చేశారని, రాజ్యాంగం రూపొందించి దాని ద్వారా ప్రతి ఒక్కరికి రాజ్యాంగ హక్కు కల్పించే విధంగా చట్టాలు రూపొందించారని, దాని ద్వారా దళితులు ఉన్నత చదువుల చదువుకొని రాజకీయంగా ఉద్యోగ పరంగా ఎంతో అత్యున్నత స్థానాల్లో ఉన్నారని, దానికి పునాది వేసింది అంబేద్కర్ అని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ నాయకులు ఆదం సంజీవరెడ్డి, బొమ్మలరామారం మండల కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు సింగిర్తి మల్లేశం, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు శ్రీరాములు నాయక్, సీనియర్ నాయకులు రామిరెడ్డి జంగారెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు రాముడి శ్రవణ్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు దేశెట్టి చంద్రశేఖర్, మండల నాయకులు మైలారం ఈశ్వర్, కాంగ్రెస్ నాయకులు తునికి మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# అంగరంగా వైభవంగా శ్రీభ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి కళ్యాణ వేడుకలు

## పట్టు వస్త్రాలు సమర్పించిన నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట, మార్చి 10, ప్రభాతవార్త** రామన్నపేట మండల పరిధిలోని నిదానపల్లి గ్రామశివారులోని ప్రసిద్ధ శైవక్షేత్రమైన (చిన్న శ్రీశైలం)మల్లన్నగుట్టపై శనివారం అర్ధరాత్రి శ్రీభ్రమరాంభ సమేత మల్లిఖార్జున స్వామి వార్ల కళ్యాణాన్ని కన్నులపండుగగా నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయ నిర్వహణ కమిటి భక్తులకు ఏలాంటి అసౌకర్యాలు కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్వామివారి కళ్యాణానికి ముఖ్య అతిథులుగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం బేతోజు సత్యనారాయణశాస్త్రి అర్చక బృందం ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఇక్కడి మల్లికార్జున స్వామిని ప్రజలు మల్లన్నగా పిలుచుకుంటారు. మల్లన్నస్వామినినమ్ముంటే ఎలాంటి కష్టాలైన తొలగిపోతాయని భక్తుల ప్రగాడ విశ్వాసం. ఈసందర్భంగా భక్తులు,దంపతులు నూతన వస్త్రాలను ధరించి కళ్యాణ కార్యక్రమంలో పాల్గొని స్వామివార్లకు ప్రత్యేక పూజలుచేశారు. ఈపరిసర ప్రాంతాల ప్రజలు మల్లన్నస్వామి మహిమగల స్వామి అని కొలుస్తారు. కళ్యాణాన్ని తిలకించడానికి వచ్చిన భక్తులతో ఆలయప్రాంగణం కిక్కిరిసింది. ఆలయ పరిసరాలు శివనామస్మరణలతో మారుమోగాయి. ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సిఐ ఎన్ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ఎస్ఐ పి.మల్లయ్య పటిష్ట బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ డైరెక్టర్ మండడి ప్రభాకర్‌రెడ్డి,ఎంపీటీసీ గోగు పద్మ సత్తయ్య, ఎంపీఓ అంజిరెడ్డి, స్పెషల్ ఆఫీసర్ నాగిరెడ్డి,టిఆర్ఎస్ నాయకులు వ్యాపారవేత్త కునూరు సాయికుమార్‌గౌడ్, సిరిగిరెడ్డి మల్లారెడ్డి, గంగుల వెంకట రాజిరెడ్డి, తిమ్మాపురం మహేందర్ రెడ్డి, గుత్తా నర్సింహారెడ్డి,కొండ బుచ్చిబాబుగౌడ్, కొండ మల్లేశంగౌడ్, మండడి ఉదయ్‌రెడ్డి,కొండ శేఖర్‌గౌడ్, కొండ సంతోష్ కుమార్, కట్టాగురి ప్రసాద్‌బాబు, బొడ్డుపెల్లి మహేష్, రాచకొండ యాదగిరి, కొండ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలను సస్యశ్యామలం చేయడమే లక్ష్యం

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం



**రామన్నపేట, మార్చి 10,ప్రభాతవార్త** నకిరేకల్ నియోజకవర్గం పరిధిలోని ప్రతి గ్రామాని అభివృద్ధి చేసి సస్యశ్యామలం చేయడమే లక్ష్యం అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు,ఆదివారం రామన్నపేట మండలం లోని వివిధ గ్రామాల్లో శంకుస్థాపన కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే వీరేశం బాచుప్పల గ్రామంలో ఎంజిఎన్ఆర్ఈజిఎస్ నిధుల నుంచి రూ.పది లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎన్నారంలో రూ.ఐదు లక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా కల్వర్లకుంటలో రూ.ఐదు లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం పల్లివాడలో రూ.పదిలక్షల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అదేవిధంగా మండలంలోని మునిపంపుల, దుబ్బాక, నీర్నేముల, తదతర గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# భువనగిరిలో బీజేపీ విస్తృత స్థాయి సమావేశం



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:** స్థానిక వైఎస్ఆర్ గార్డెన్‌లో ఆదివారం భువనగిరి పార్లమెంట్ విస్తృత స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ యొక్క కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా భారతీయ జనతా పార్టీ జాతీయ సంస్థాగత కార్యదర్శి సత్యకుమార్ పాల్గొని, మాట్లాడుతూ.. భారత ప్రధాని నరేంద్ర మోదీ మూడవ సారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తథ్యమని, ప్రపంచంలో అత్యంత శక్తివంతమైన దేశాలు కూడా భారతదేశం వైపు చూస్తున్నాయని, కరోనా సమయంలో ప్రపంచ దేశాలకు వాక్సిన్ అందించిన ఘనత భారత ప్రధాని నరేంద్ర మోడీది అని, భారత ప్రజలకు గరిబ్ కళ్యాణ్ యోజన ద్వారా రేషన్ అందించడం, మహిళలకు ఉచిత ఉజ్వల గ్యాస్ కనెక్షన్లు ఇచ్చిన, గ్యాస్ సబ్సిడీ ఇవ్వడం, రైతులకు పంట పెట్టుబడి కింద ప్రధాన మంత్రి సన్మాన్ నిధి, రైతు భీమా, స్వానిధి, ప్రధాన మంత్రి అవాస్ యోజన కింద ఇండ్లు లేనివారికి ఇండ్ల నిర్మాణానికి సాయం, పేదవారికి ఆరోగ్య భీమా కొరకు ఆయుష్మాన్ భారత్, బ్యాంక్ అకౌంట్‌లేని వారికి జీరో బ్యాలన్స్‌తో జన్ ధన్ ఖాతాలు, ముస్లిం మహిళలకు త్రిబుల్ తలాక్ నుండి విముక్తి కల్పించడం, ఆర్టికల్ 370 రద్దు చేసి కాశ్మీర్ ప్రజలకు స్వేచ్ఛ కల్పించడం, భారత దేశ ప్రజలకు వివిధ దేశాలలో భద్రత కల్పించి ఉపాధి కల్పించడంలో విజయం సాధించారని, మరొకసారి నరేంద్ర మోడీ అధికారం చేపట్టేలా కార్యకర్తలు, నాయకులు కలిసి పనిచేయాలని భువనగిరిలో బీజేపీ జెండా ఎగురవేయాలని అన్నారు. ఈ కార్యక్రమంఓల భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాసం వెంకటేశ్వర్లు, పాశం భాస్కర్, గంగిడి మనోహర్ రెడ్డి, చందా మహేందర్ గుప్త, పార్లమెంట్ కన్వీనర్ లింగా స్వామి, రంగారెడ్డి, నల్లగొండ, జనగాం, జిల్లా అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# శివాజీ మహారాజ్ దిమ్మెను కూల్చివేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## -హిందూవాహిని జిల్లా అధ్యక్షులు రామకృష్ణ

*మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త*

మిర్యాలగూడ పట్టణంలోని 6వ వార్డు ఇందిరమ్మకాలనీలో ఏర్పాటు చేసిన హిందువుల అరాధ్యదైవం ఛత్రపతి శివాజీ మహారాజ్ దిమ్మెను(విగ్రహస్థూపం) కూల్చివేసి చిత్రపటాన్ని చెత్తలో పడేసి కాషాయ జెండాను చించేసిన వ్యక్తులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని హిందూవాహిని జిల్లా అధ్యక్షుడు పెద్దబోయిన రామకృష్ణ అన్నారు. ఈవిషయమై శనివారం రాత్రి డిఎస్‌పిని కలిసి ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఫిబ్రవరి 19న చత్రపతి శివాజీ మహారాజ్ జయంతిని పురస్కరించుకొని స్థానిక ఇందిరమ్మకాలనీలో శివాజీ విగ్రహ(దిమ్మె) స్థూపాన్ని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. దిమ్మెను కూల్చి, చిత్రపటాన్ని చెత్తలో వేశారని అవేదన వ్యక్తం చేశారు. పరమత సహనం పాటిస్తూ ముందుకు సాగాల్సిన తరుణంలో శివాజీ మహారాజ్ చిత్రపటం చెత్తలో వేయడం సరైంది కాదన్నారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో



హిందూవాహిని జిల్లా ఉపాధ్యక్షుడు పందిరి మధు, పట్టణ ప్రధానకార్యదర్శి రాజేష్, కార్యదర్శులు వరకాల సురేష్, సాధినేని నాగేశ్వర్‌రావు, సతీష్, కాలనీవాసులు మురళిచారి, నందిపాటి నరేష్, శంకర్, గౌతమ్, శివ, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయిపూలే అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

*మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త*



సావిత్రిబాయిపూలే ఉపాధ్యాయురాలుగా సమాజాన్ని మార్చిన ధీరవనిత చైతన్య స్ఫూర్తి, అమె అశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బిసి జేఎసి నాయకులు మారం శ్రీనివాస్,డివిజన్ యాదవ సంఘం ప్రధానకార్యదర్శి గుడిపాటి కోటయ్యయాదవ్‌లు అన్నారు. అదివారం స్థానిక జ్యోతిరావుపూలే భవనం బయట బిసి జేఎసి అధ్వర్యంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, అన్ని కుల సఘాలు సావిత్రిబాయిపూలే వర్ధంతి సందర్భంగా అమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా



వారు మాట్లాడుతూ స్త్రీల విద్యకై కృషి చేసిన తొలితరం మహిళా ఉపాధ్యాయుని, స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకురాలు కులమతాలకతీతంగా స్త్రీ పురుషులు విద్యావంతులు కావాలని పాఠశాలలు నడిపి, ఎన్నో అవరోధానాలను, అటంకాలను ఎదుర్కొంటూ ముందుగు వేసిన సృజనశీలి అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిసి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సర్నాల వెంకన్న, వివిధ సంఘాల నాయకులు జయరాజు, మురళి, బంటు కవిత, నాగభూషణం, సుదర్శన్‌రెడ్డి, అంగోతు కురువా, కొర్ర కృష్ణకాంత్‌నాయక్, తిరుపతినాయక్, ధీరావత్ ధర్మానాయక్, తావుర్యనాయక్, రాజేశ్వరి, మంగా తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం సానుకూలం

## -క్యాలెండర్‌ను అవిష్కరించిన ఎమ్మెల్యే బిఎల్‌అర్

*మిర్యాలగూడ, మార్చి 10 ప్రభాతవార్త*

ప్రభుత్వ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అనుకూలంగా వ్యవహరిస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) అన్నారు. అదివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి(బిఎల్‌అర్) మిర్యాలగూడ అర్బన్, రూరల్ టీఎన్జీఓ యూనిట్ల 2024 క్యాలెండర్‌ను అవిష్కరించారు. అనంతరం అయన మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వం జీఓ 317పై కమిటి ఏర్పాటు చేసిందన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు వారిదిగా ఉండే ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టబడి ఉందన్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన టీఎన్జీఓ అధ్యక్షులు నాగిల్ల మురళి, కార్యదర్శి జె.శేఖర్‌రెడ్డి, సహాధ్యక్షులు డి.ఎల్.రాజు, సంయుక్త కార్యదర్శి డి.సైదులును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా కార్యదర్శి కె.చంద్రారెడ్డి, అర్బన్ అధ్యక్షులు తవిడబోయిన సైదులుగంగపుత్ర, రూరల్ యూనిట్



అధ్యక్షులు డి.నారాయణస్వామి, కార్యదర్శులు వడ్ల మధుసూదనాచారి, నుస్రత్‌అలీ, జిల్లా ఉపాధ్యక్షులు హబీబ్, సహాధ్యక్షులు ఎంఎ జానిపాషా, కోశాధికారులు కృష్ణనాయక్, ఎండి అజీమోద్దీన్, రవీందర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి, సోమ్లానాయక్, ప్రసాద్, వెంకటేశ్వర్లు, రవీందర్, రాహుల్, రాంకోటి, వేణు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతుల సంక్షేమమే నార్ముల్ మదర్ డైరీ లక్ష్యం

## డైరెక్టర్ లచ్చ లక్ష్మీ నరసింహారెడ్డి

*మోత్కూర్ ప్రభాతవార్త:*

పాడి రైతుల సంక్షేమమే లక్ష్యంగా నార్ముల్ మదర్ డైరీ ముందుకు సాగుతోందని, మదర్ డైరీ డైరెక్టర్ రచ్చ లక్ష్మీనరసింహారెడ్డి అన్నారు. ఆదివారం పాటిమట్ల పాల సంఘంలో బీ.ఐలయ్య అనే పాడిరైతు మరణించగా వారి భార్య మీనమ్మకు నార్ముల్ మదర్ డైరీ యూనియన్ తరపున రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘ డైరెక్టర్లు బి.నర్సిరెడ్డి, రఘుపతి రెడ్డి, ఎం.రాధాకిశన్ రెడ్డి, వేతన కార్యదర్శి, ఎం.విజయ్‌రెడ్డి, సూపర్వైజర్ జే.శ్రీనివాస్, పాడి రైతులు పాల్గొన్నారు.






# హుజూర్‌నగర్ పట్టణంలో సావిత్రిభాయి పూలే వర్ధంతి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త*



హుజూర్‌నగర్ పట్టణంలోని జాతీయ బిసి సంక్షేమసంఘం ఆఫీసునందు సావిత్రిభాయి పూలే వర్ధంతి కార్యక్రమం ఆదివారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్ర మంలో పట్టణ బిసి సంక్షేమసంఘం అధ్యక్షులు బొడ్డు గోవిందరావు మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే అణగారిన వర్గాలకోసం, మహిళలకోసం పోరాడిన వీరనారి అన్నారు. భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలిగా స్వాతంత్ర్యానికి పూర్వం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొని అణగారిన మహిళలకు విద్యను అం దించడం కోసం పోరాడిన మహనీయురాలని అన్నారు. ఆ మహనీయురాలి సేవలను గుర్తు చేసుకుంటూ నివాళులు అర్పించడం ఎంతో గొప్పగా భావిస్తున్నామన్నా రు. ఈ కార్యక్రమంలో పట్టణ బిసిసంఘం మహిళ అధ్యక్షురాలు గూడెపు దీప, బిసి ఉపాధ్యక్షులు చేపూరి నర్సింహాచారి, బొడ్డు చందు, బండా రు రవి, ఆత్కూ రి సుధాకర్, క్రాంతికుమార్, ఒరుగంటి పుల్లయ్య, హనుమంతచారి తదితరులు పాల్గొన్నారు.

# తొలిదశ తెలంగాణ ఉద్యమకారులను ఆదుకోండి

## - ఉచిత వైద్యం, ఇంటి స్థలం ఇవ్వాలి

## - నేడు జరిగే సమావేశంను జయప్రదం చేయాలి

*హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర సాధన కోసం 1969నుంచి ఉద్యమం చేసిన ఉద్యమకారులను కెసిఆర్ ప్రభుత్వం విస్మరించిందని నూతనంగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆనాటి ఉద్యమకారు లను గుర్తించాలని హుజూర్‌నగర్ నియోజకవర్గ ఉద్యమకారుల అధ్యక్షులు ముత్తినేని వెంకటేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. మలిదశ ఉద్యమకారులకు ఇచ్చినట్లుగా ఇంటిస్థలం, ప్రభుత్వ పథకాలు అందించాలని కోరారు. పోలీస్‌స్టేషన్‌లో ఎఫ్ఐఆర్ తో సంబంధం లేకుండా ఉద్యమకారులను గుర్తించి నెలసరి పింఛన్ సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొట్లాడి తెచ్చుకున్న ప్రభుత్వంతో న్యాయం జరగలేదని, ఈ ప్రభుత్వంలోనైనా ఉద్యమకారులను గుర్తించి ప్రభుత్వం తగిన విధంగా సహకరించాలని ముత్తినేని వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. ఉద్యమకారుల సమస్యలపై నీటిపారుదల, పౌరసరఫరాలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. సోమవారం హుజూర్‌నగర్ పట్టణంలోని వర్తక సంఘం భవనంలో జరిగే 1969 తొలి దశ ఉద్యమకారుల సమావేశంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశానికి ఆనాటి ఉద్యమకారుల రాష్ట్ర నాయకత్వం హాజరవుతున్నట్లు తెలిపారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చిరు వ్యాపారులకు గొడుగుల వితరణ



**నూతనకల్,10మార్చి,(ప్రభాతవార్త):**
మండల కేంద్రంలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో బస్‌స్టాండ్ పరిసర ప్రాంతంలోని వీధి చిరు వ్యాపారులకు ఎండనుండి రక్షణ కల్పించేందుకు ఆదివారం గొడుగులను అందజేశారు.ఈ సందర్భంగా చేపలు అమ్ముకునేవారు ఇద్దరికి, తాళాలు రిపేర్ చేసేవారు,చెప్పులు కుట్టేవారు,మట్టిపాత్రలు,పండ్లు అమ్మేవారు ఇలా ఎండలో పని చేస్తున్న ఆరుగురిని గుర్తించి వారికి గొడుగుల వితరణ చేసినట్లు తెలిపారు.ఎండ తీవ్రత పెరుగుతున్న ఈ తరుణంలో తమకు గొడుగులు ఇచ్చి సహాయం చేసిన లయన్స్‌క్లబ్‌వారికి లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షులు లయన్ షేక్ నాగుల్ మీరా, కార్యదర్శి లయన్ ఏలేటి నారాయణరెడ్డి, కోశాధికారి లయన్ బందు కృష్ణయ్య,ఎల్‌సిఐఎఫ్ కోఆర్డినేటర్ లయన్ సాబాది వెంకట్‌రెడ్డి, లయన్ బూరెడ్డి సంజీవరెడ్డి, లయన్ తీగల గిరిధర్‌రెడ్డి, లయన్ నాగం సుధీర్‌రెడినడ, లయన్ షేక్ యాకూబ్ అలీ, లయన్ గిలకత్తుల రామస్వామి,చురికంటి చంద్రారెడ్డి, బద్దం వెంకట్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలు ప్రారంభం

**పెన్‌పహాడ్,10మార్చి,(ప్రభాతవార్త :**
మండల పరిధిలోని నాగులపహాడ్ త్రికోటేశ్వరాలయం వద్ద నిర్వహిస్తున్న మహాశివరాత్రి ఉత్సవాలలో భాగంగా ఆదివారం ఉమ్మడి జిల్లా స్థాయి కబడ్డీ క్రీడలను ఉత్సవ కమిటి చైర్మన్ శంకరమద్ది సుధీర్‌రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు స్నేహభావాలతో పాల్గొని క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు స్నేహభావాలతో పాల్గొని క్రీడానైపుణ్యం చూపాలని కోరారు.ఈ క్రీడలకు 15టీములు హాజరు కావడం విశేషమని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటమిలు సహజమన్నారు.ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటి వైస్ చైర్మన్ ఒగ్గు దేవయ్య,కమిటి సభ్యులు నిరంజన్‌రెడ్డి, శ్రవణ్‌రెడ్డి, జానకి రాములు, శ్రీనివాసు,ం ాంరెడ్డి,దామో దర్‌రెడ్డి, పిఈటిలు,శ్రీనిఎ ాస్,మైసయ్య,మ ల్సూ ర్,త ిదితరులు పాల్గొన్నారు.



## యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా జైకృష్ణ

**త్రిపురారం,10మార్చి,(ప్రభాతవార్త:**
త్రిపురారం మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులుగా జైకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు నాగార్జున సాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్‌రెడ్డి ఆదివారం నియామక పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎంపి,స్థానిక సంస్థల ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ పటిష్టతకు కృషి చేయాలన్నారు. అనంతరం జైకృష్ణ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజా రమేష్‌యాదవ్, నియోజకవర్గ అధ్యక్షులు పగడాల నాగ ిరా జు,ఎంపిపి అనుముల పాం డవ మ్మ ,జడ్పీటిసి ధనావ త్భా రతి,మండల కా ంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు ముడిమాళ్ల బుచ్చి ఒడ్డిలకు కృతజ్ఞతలు తెలిపి ారు.ఆయనను మండలి యు వజన కాంగ్రెస్ అధ ్యక్షులు పిబి రవి,యువజన కాంగ్రెస్ నియో ాజకవర్గ నాయకులు కసిరెడ్డి నరేష ్,కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను, తదితరులు అభినందించారు.



## పోలీస్ కవాతు

**మోతె,10మార్చి,(ప్రభాతవార్త :**
సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరుగకుండా భద్రతపరంగా సిఐఎస్ఎఫ్ బలగాలతో ముందు చర్యల్లో భాగంగా ఈ కవాతు నిర్వహించినట్లు సిఐ రామకృష్ణారెడ్డి తెలిపారు.ఆదివారం మండల పరిధిలోని నామవారం,రాఘవపురం, రాఘవపురం ఎక్స్‌రోడ్డు,సిరికొండ, రావిపహాడ్ గ్రామాలలో పోలీస్ కవాతు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా జరిపేందుకు ప్రజలందరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ యాదవేందర్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనం

**వేములపల్లి (ప్రభాతవార్త:**
వేములపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2004-05 పూర్వ విద్యార్ధుల ఆత్మీయ సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్ధులు 20 ఏళ్ల తదుపరి ఆత్మీయ సమ్మేళన సభను ఏర్పాటు చేసుకోవడం ఆనందంగా ఉందని పాఠశాలలో గడిపిన తీపి గుర్తులను వ్యక్తపర్చారు. అలనాడు విద్యబద్ధులు నేర్పిన గురువయ్యలు సమావేశంలో పాల్గొని విద్యార్ధుల జీవితం పూర్వం ఎలా ఉండేదో ఇప్పుడు మాత్రం అలా ఉండడం లేదని తెలిపారు. పూర్వ ప్రధానోపాధ్యాయులు మురారి మాట్లాడుతూ.. ఈ నాటి యంత్రిక ప్రపంచంలో పూర్వ విద్యార్ధులు ఒకచోట చేరి తమ బాల్యస్మృతులను నేమారువేసుకొని ప్రస్తుతం వివిధ వృత్తుల్లో ఉండి ఒకరికొకరు కుటుంబ విషయాలు తెలుసుకోవడం అభినందనీయమన్నారు.

## మహిళాభ్యున్నతికి జీవితాన్ని అంకితం చేసిన సావిత్రిబాయి పూలే

**మోత్కూర్ (ప్రభాతవార్త:**
మహిళల హక్కుల కోసం వారి అభ్యున్నతి కోసం జీవితాన్ని అంకితం చేసిన గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే అని టీఎస్ యుటిఎఫ్ మోత్కూర్ మండల శాఖ అధ్యక్షులు ఎ.సత్త య్య అన్నారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రాంతీయ కార్యాలయంలో సావిత్రిబాయి పూలే వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ ఆత్మకూరు, గుండాల మండల అధ్యక్షులు దర్శనం వెంకన్న, దోర్నం వెంకన్న, సీనియర్ నాయకులు దునుక సోమేశ్వర్, సుబ్రహ్మణ్య శర్మ, తొర్ర ఉప్పలయ్య, గుండా మల్లేశం, దడిపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.






## నాగార్జున పూర్వ విద్యార్ధుల అపూర్వ సమ్మేళనం

**నూతనకల్,10మార్చి,(ప్రభాతవార్త:**



నాగార్జున ఉన్నత పాఠశాలలో 2001-02 విద్యాసంవత్సరంలో 10వ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తమ ఉజ్వల భవిష్యత్తుకు బంగారు బాటలు వేసిన ఉపాద్యాయులకు జీవితాంతం రుణపడి ఉంటామని పూర్వ విద్యార్థులు తెలియజేస్తూ ఉపాద్యాయులను ఘనంగా సన్మానించి ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా చిన్ననాటి మధుర స్మృతులను పాలుపంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు బైరెడ్డి వెంకట్‌రెడ్డి, పెద్దింటి ప్రశాంత్,తీగల శ్రీలత, బద్దం సరిత,మైపాల్‌రెడ్డి,సంతోష్, నాగరాజు, కరస్పాండెంట్ మారగాని వెంకట్‌గౌడ్, ఉపాద్యాయులు సాబాది వెంకట్‌రెడ్డి,శ్యాంబాబు,యాదగిరి, ఉపేందర్, మల్లేష్‌లు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం

**పెన్‌పహాడ్,10మార్చి,(ప్రభాతవార్త :**



మండల పరిధిలోని అనంతారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2002-03 విద్యాసంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థిని విద్యార్థుల పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది.పూర్వ విద్యార్థులు దాదాపు 22 సంవత్సరాల తరువాత కలుసుకోవడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయాయి.నాడు పాఠశాలలో గడిపిన మధుర స్మృతులు,జ్ఞాపకాలను గుర్తు తెచ్చుకుని సంతోషంగా గడిపారు.ఇక్కడ చదివిన విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి వివిద స్థాయిలో అత్యున్నత స్థానాలలో స్థిరపడ్డారు. ఆనాడు తమకు విద్యాబుద్దులు నేర్పిన గురువులను సాదరంగా ఆహ్వానించి శాలువాలు, పూలదండలతో సన్మానించి,మెమొంటోలు అంది ంచారు. అనంతరం ఉపాద్యాయులు మాట్లాడుతూ 22 సంవత్సరాల తరువాత తమను గుర్తు పెట్టుకుని ఇంతటి తీపి జ్ఞాపకాలను తిరిగి ఆస్వాదించేలా చేయడం ప్రతి విద్యార్థి ఉన్నత స్థానంలో ఉండటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాద్యాయులు బైరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పూర్ణచారి, భిక్షం, నర్సారాజ,నారాయణ,మామిడి అంజయ్య,ద ింతాల శ్రీనివాస్, షరీఫ్,శ్రీనివాస్,పూర్వ విద్యార్థులు,త ిదితరులు పాల్గొన్నారు.

## హైకోర్ట్ ఏజిపి లచ్చిమల్ల సందీప్‌కు సన్మానం

**హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 10 ప్రభాతవార్త**
హుజూర్‌నగర్ పట్టణంలోని తిలక్‌నగర్‌కు చెందిన లచ్చిమల్ల నాగేశ్వరరావు విజయకుమారిల పెద్ద కుమారుడు లచ్చిమల్ల సందీప్ హైకోర్ట్ ఏజిపిగా నియ ుమించ బడి నంద ుకు తిలక్‌నగర్ మాల మహానాడు యూత్ సభ్యులు ఆదివారం ఘనంగా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ సందీప్ భవిష్యత్‌లో మరింత ఉన్నత స్థానానికి ఎదగాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోల్లపూడి శ్రీనాథ్, చంటి, సూర్యాపేట జిల్లా మాలమహానాడు నాయకులు మామిడి వసంత, జడ సుధాకర్, మామిడి అశోక్, కొల్లపూడి శ్యామ్, లచ్చిమల్ల హరీష్, కోల్లపూడి అరుణామణి, దగ్గుపాటి సబిత, దగ్గుపాటి కవిత, కోల్లపూడి చందు, విజయకుమారి, అబ్రహాం, వెంకటేష్, దగ్గుపాటి బాబూరావు, మాల మహానాడు పట్టణ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



# హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ఆలేరు ప్రభాతవార్త:

హమాలీ కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించి సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సిఐటియు జిల్లా నాయకులు మొరిగాడి రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం స్థానిక పట్టణ కేంద్రంలో బజారు హమాలీ కార్మికుల సంఘం సమావేశం ఆ సంఘం అధ్యక్షులు అంగిరేకుల సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశానికి హాజరైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హమాలి కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేసి దాని ద్వారా హమాలి కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి సహకారంగా ఉండాలని, భావన నిర్మాణ కార్మికులకు ఏ విధంగా అయితే సంక్షేమ బోర్డు ఉపయోగపడుతుందో అదేవిధంగా హమాలీ కార్మికులకు కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. నాలుగు లేబర్ కోడ్‌లను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో ఎగిడి ఐలయ్య, చిమ్మి సుధాకర్, బండ సిద్దులు, గోపాల జగన్, మాడిశెట్టి బిక్షపతి, ఆరే నరసయ్య, డి.నరేష్, చిమ్మి ప్రభాకర్, బి.మల్లయ్య, పి.శ్రీను, పి.ప్రభాకర్, ఎమ్మా కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రి బాయి పూలే దంపతులకు భారతరత్న ఇవ్వాలి: బీసీ సంఘం

వలిగొండ ప్రభాతవార్త:

స్త్రీల చదువుకోసం, మహిళా హక్కుల కోసం పోరాడిన సావిత్రిబాయి పూలే దంపతులకు భారతరత్న బిరుదాంకితం చేసి గౌరవించాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్లగోర్ల మోదీరాందేవ్ అన్నారు. ఆదివారం మండలంలోని లోతుకుంట గ్రామంలో గల కస్తూరిబా పాఠశాలలో సావిత్రి బాయి పూలే 127వ వర్ధంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా మండల కేంద్రంలోని శాఖ గ్రంథాలయంలో బీసీ సంఘం ఆధ్వర్యంలో ఆమె వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, పలువురు మాట్లాడుతూ.. ఆమె స్త్రీ అభ్యున్నతి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో గొలుసుల మధు, విద్యార్థులు, బీసీ సంగం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి, పట్టణ అధ్యక్షులు నానాచర్ల రమేష్, పల్లెర్ల రాంచెందర్, బత్తిని బాలరాజు,



ఎక్కలదేవి శ్రీనివాస్, మైసోల్ల ప్రవీణ్, బత్తిని రాఘవేందర్, గొలనుకొండ శ్రీనివాస్, క్రాంతి, క్రిష్, అజాం సర్కార్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎండిపోయిన పంటలను పరిశీలించిన సిపిఐ నేతలు

గుండాల ప్రభాతవార్త:

భూగర్భ జలాల అడుగంటిపోయి చేతికి అందొచ్చిన పంటలు బీటలు బారి ఎండిపోతున్న వరి పంట చేన్లను సిపిఐ మండల కమిటీ ఆధ్వర్యంలో సిపిఐ జిల్లా నేతలు పంటలను పరిశీలించారు. ఆదివారం మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో ఎండిపోయిన వరి పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర మాట్లాడుతూ.. మండలంలో ఎక్కడ చూసినా ఎండిపోయిన పంట పొలాలు, మూగజీవాలవు మేస్తున్న పంటలు పొలాలే దర్శనమిస్తున్నందున గుండాల మండలాన్ని కరువు మండలంగా ప్రకటించాలని, పంటలు ఎండిపోయిన రైతుకు ఎకరాకు 30వేల చొప్పున పరిహారం అందించి ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం నవాబ్ పేట రిజర్వాయర్ నీటిని గుండాల మండలానికి సకాలంలో విడుదల చేయించి, వ్యవసాయ రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో



సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, నాయకులు సుంకరి రామచంద్రయ్య, పులి నరసయ్య, ఉప్పుల కొమురయ్య, సురిగల బిక్షం, కోర్న ఏసేపు, వంగాల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదానం

రాజాపేట ప్రభాతవార్త:

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరం వద్ద ఆదివారం అమావాస్య అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. అందుకోసం ప్రత్యేకమైన టెంట్లను ఏర్పాటు చేశారు. 400 మందికిపైగా అన్నదానంలో పాల్గొని అభినందించారు. మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో మొదటగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ప్రతిష్ట మూర్తులకు ప్రత్యేక పూజలు చేయగా తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పారుపల్లి సత్యనారాయణ, నంగునూరి రాజు, ఇమ్మిడి శ్రీనివాసులు, పారుపల్లి సత్యనారాయణ, బెజుగం శ్రీనివాసులు, యువజన సంఘం మండల శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పెద్ది సంతోష్‌కుమార్, బెజుగం సత్యనారాయణ, మార్త జగదీష్, ఉప్పల శ్రీనివాసులు, బెజుగం చంద్రశేఖర్, మండల శాఖ కోశాధికారి గంగిశెట్టి రాజు, నంగునూరి సోమయ్య, పుల్లూరు శ్రీను, బుడమ సత్యనారాయణ, బెజుగం నాగభూషణం, ఇమ్మడి నరిములు, రాజాపేట మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఉప్పల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ప్రతినెల అమావాస్య అన్నదాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందని



పాల్గొన్న పలువురు అభినందించారు. పెద్దల జ్ఞాపకార్థం అన్నదానం చేయడం ఎంతో పుణ్యకార్యమని అన్నారు. అన్నదాన కార్యక్రమంలో పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్, పుల్లూరు నాగభూషణంల జ్ఞాపకార్థం వారి చిన్న కుమారుడు పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు అవసరమైన బియ్యం అందించడం పట్ల పలువురు అభినందించారు.

## యాదాద్రి భువనగిరి వార్త

# చలివేంద్రం ఏర్పాటు అభినందనీయం: ఎస్ఐ

ఆలేరు ప్రభాతవార్త:



వేసవిలో పాదాచారులకు దాహార్తిని తీర్చే విధంగా చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆలేరు ఎస్ఐ వెంకట శ్రీను పేర్కొన్నారు. ఆదివారం స్థానిక రైల్వే గేట్ ఆవరణంలో ఎండి గౌస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన నూతన చలివేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎండాకాలం ప్రజలు దాహార్తి తీర్చడం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మంచినీరు వృధాగా పోకుండా చూసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాజ్, కొలనుపాక మాజీ సర్పంచ్ ఆరుట్ల లక్ష్మీప్రసాద్ రెడ్డి, కౌన్సిలర్ సంగు భూపతి, జెట్టా సిద్దులు, హమాలీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు

# నాగినేనిపల్లి ప్రీమియర్ లీగ్‌ను ప్రారంభించిన మాజీ సర్పంచ్ బక్కీర్ బీరప్ప

ప్రభాతవార్త బొమ్మలరామారం:



మండలంలని నాగినేని పల్లి గ్రామంలో ఎన్‌పిఎల్ క్రికెట్ టోర్నమెంట్‌ను మాజీ సర్పంచ్ భట్కిర్ బీరప్ప ప్రారంభ మ్యాచ్‌ను ఇరిజట్ల మధ్య టాస్ వేసి క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించారు. అనంతరం రూ.20వేల ఖర్చుతో క్రికెట్ ఆడే క్రీడాకారులకు జెర్సీ టీ షర్ట్‌లను అందజేశారు. అనంతరం క్రీడలు మానసిక ఉల్లాసానికి, శరీర ధృడత్వానికి ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు పాల్గొన్నారు.

# వలిగొండ వర్తక సంఘం అభివృద్ధికి కృషి చేస్తా

## -నూతన అధ్యక్షులు శివనాదుల రమేష్ గుప్త

వలిగొండ ప్రభాతవార్త:



వలిగొండ మండల వ్యాపార సంస్థల యజమానుల సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని నూతనంగా నియమితులైన అధ్యక్షులు శివనాదుల రమేష్ గుప్తా అన్నారు. ఆదివారం వ్యాపార సంస్థల యజమానులు స్థానిక దేవిశ్రీ గార్డెన్‌లో సమావేశం అని నూతనపాలక మండలిని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షునిగా శివనాదుల రమేష్ గుప్త, ఉపాధ్యక్షునిగా వన్నిరు సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా బెలిదే శ్రీనివాస్ గుప్త, కోశాధికారిగా చిలుముల రాంరెడ్డి, కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో యాస నర్సిరెడ్డి, గంజి నారాయణ, మెలుగు నర్సయ్య, ములపోజు చంద్రమౌళి, లింగస్వామి, డాక్టర్ యాదగిరి, గణేష్, అమరేందర్, ఎస్‌కే.శరీఫ్ పాల్గొన్నారు.

# వైభవంగా శివపార్వతుల రధోత్సవం, గ్రామోత్సవం

*మేళ్లచెరువు మార్చి 10 ప్రభాతవార్త*





స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగే శ్వరస్వామివారి ఆలయంలో ఆదివారం మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవ తిరునాళ్ల జాతర మూడవ రోజు కార్యక్రమాలలో భాగంగా పెద్దరధమునకు రధాంగపూజ, రధోత్సవం, గ్రామోత్సవం, మేళతాళములతో, భజన కోలాటములతో అత్యంత వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా తొలుత శ్రీవిఘ్నేశ్వర అర్చనలు, పుణ్యాహవచనం, రక్షాబంధనం, శివపంచాక్షర జపములు, నందీశ్వరపారాయణము, గణపతి సహస్రనామ అర్చనలు, పంచసూక్త హవనము, మూలమంత్ర మూర్తిమంత్ర జపములు, మంత్రపుష్పపఠనం, సోమకుంభ అర్చనలు, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, నమక చమక వేద ఇతిహాస పారాయణములు, యాగశాలలో రుద్రహవనపూజలు, నిత్యపూర్ణాహుతి, పార్వతి పరమేశ్వరుల ఆరాధనలు, హారతులు, మహా నివేదన, గుడిసేవలు శాస్త్రోక్తంగా ఆచార సాంప్రదాయంగా ఘనంగా జరిగాయి. గ్రామ పురవీధుల్లో పెద్ద రధం ఊరేగింపు కార్యక్రమాలు కన్నులపండువగా సాగాయి. తెలుగు రాష్ట్రాలస్థాయి ఎద్దుల పందేలు ఉత్సాహభరితంగా సాగుతున్నాయి. వ్యవసాయ రైతులు, వ్యవసాయకూలీలు, భక్తులు సుమారు లక్షమంది తిలకిస్తున్నారు. తెలుగు రాష్ట్రాల స్థాయి మెన్ అండ్ ఉమెన్ కబడ్డీ పోటీలు ఉత్కంఠభరితంగా సాగుతున్నాయి. సుమారు 50వేల మంది క్రీడాభిమానులు తిలకిస్తున్నారు. తిరుమల తిరుపతి కళ్యాణ మండపంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం ముమ్మరంగా సాగుతుంది. ఈ కార్యక్రమాలలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ మహేంద్రకుమార్,



డీఎస్పీ శ్రీధర్‌రెడ్డి, సిఐ రజితారెడ్డి, ఎస్ఐ పరమేష్, ఆర్డీవో శ్రీనివాసులు, తహసిల్దార్ పోలేని జ్యోతి, ఆర్టీసి డిఎం శ్రీహర్ష, కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి, ఆలయ చైర్మన్ చాగంరెడ్డి శంభిరెడ్డి, ఎంపిపి కొట్టె పద్మ సైదేశ్వరరావు, జడ్‌పిటిసి చాగంరెడ్డి పద్మ గోవిందరెడ్డి, ధర్మకర్తలు ఓరుగంటి నర్సింహారావు, శ్రీనివాసరావు, పద్మ, శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, గణేష్, గోవిందరెడ్డి, నారాయణరెడ్డి, నాగిరెడ్డి, వెంకటేశ్వరరావు, శంభయ్య, వెంకటేశ్వర్లు, చినబాబు, చందర్‌రావు, శంకర్‌తోపాటు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, జాతర కమిటీల సభ్యులు, భారీ సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి మార్చి 10 ప్రభాతవార్త*

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మిసమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వాహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మినర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిభాయి పూలే వర్ధంతి

*నేరేడుచర్లటౌన్ మార్చి 10 ప్రభాతవార్త*



విప్లవ జ్యోతి సావిత్రిభాయి పూలే వర్ధంతిని నేరేడుచర్లలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా కన్వీనర్ ధూళిపాల ధనుంజయనాయుడు మాట్లాడుతూ ఆడ పిల్లల చదువుకోసం నిరంతరం పాటుపడిన మహిళ చైతన్యమూర్తి అని, సమాజంలోని రుగ్మతలను రూపుమాపడానికి విశేష కృషి చేసిన సామాజిక ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. అట్టడుగు వర్గాలకు, మహిళలకు చదువు సంపదలాంటిదని భావించి మురికి వాడలలో ఉండే బాలికలను సమీకరించి, ఆనాటి ఛాందస సాంప్రదాయాలను ఎదిరించి, విధి నిర్వహణలో ఎన్ని అవమానాలు ఎదురైనా భరించి మొక్కవోని దీక్షతో ముందుకు సాగి కేవలం 4సంవత్సరాలలో గ్రామీణ ప్రాంతాలలో 20కిపైగా పాఠశాలలు స్థాపించి, తన జీవితకాలంలో 52 బాలిక పాఠశాలలు ఏర్పాటుచేసిన ఘనత సావిత్రిభాయి పూలేదని పేర్కొన్నారు. ఈ కార్య క్రమంలో ఎంఆర్‌పిఎస్ రాష్ట్ర నాయకులు ఇంజమూరి మల్లయ్య, ఇంజమూరి వెంకటయ్య, మహిళ సమాఖ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎ.లక్ష్మి, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు చిలకరాజు శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రావుల సత్యం, గిరిజన సంఘం నాయకులు పాండునాయక్, ఏఐఎస్ఎఫ్ నాయకులు కొమమ్రాజు వెంకట్, బిసి సంఘం సీనియర్ నాయకులు పిల్లలమర్రి వెంకటేశ్వర్లు, నందిపాటి శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ లేక ఇక్కట్లు

*నేరేడుచర్లటౌన్ మార్చి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ప్రహరీ గోడ లేక సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు ఇక్కట్లకు గురవుతున్నారు. జూనియర్ కళాశాలకు ముందు భాగాన మాత్రమే ప్రహరీ గోడ ఉండి వెనుక భాగం, తూర్పువైపు ప్రహరీగోడ లేకపోవడంతో కంపచెట్లు, పిచ్చి మొక్కలతో అపరిశుభ్రంగా అస్తవ్యస్థంగా ఉంది. ప్రహరీ గోడ లేకపోవడంతో పాములు, తేళ్లు, విషపురుగులు కళాశాల ఆవరణలో ప్రవేశించే అవకాశం ఉంది. అంతేగాకుండా నేరేడుచర్ల పట్టణం శివారుప్రాంతంలో ఉండటం వలన పలువురు అసాంఘిక కార్యకలాపాలకు కూడా పాల్పడే అవకాశం ఉంది. కళాశాల తరగతి గదులకు, కళాశాలలోని పరికరాలకు రక్షణ లేకుండా పోయింది. ప్రభుత్వం విద్యా వ్యవస్థకు ప్రాధాన్యతనిస్తున్నందున విద్యాసంస్థలకు కావల్సింది మౌలిక వసతులు కల్పించాలని స్థానికులు కోరుతున్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, అధికారులు హుజూర్‌నగర్ శాసనసభ్యులు, రాష్ట్ర పౌరసరఫరాల,



నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి దృష్టికి తీసుకు వచ్చి కళాశాలకు రెండు వైపులా ప్రహరీగోడ నిర్మించడానికి కృషి చేయాలని స్థానికులు కోరుతున్నారు.

# పెంచికల్‌దిన్నెలో రూ.10 లక్షలతో సిసి రోడ్డు పనులు ప్రారంభం

*నేరేడుచర్లటౌన్ మార్చి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల మండలం పెంచికల్‌దిన్నె గ్రామంలో రాష్ట్ర పౌరసరఫరాల, నీటిపారుదలశాఖ మంత్రి, హుజూర్‌నగర్ శాసనసభ్యులు నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో మంజూరైన రూ.10 లక్షల ఎన్ఆర్ఈజిఎస్ నిధులతో చేపట్టిన సిసి రోడ్డు పనులను ఆదివారం మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు కొణతం చినవెంకటరెడ్డితో కలిసి జడ్‌పిటిసి రాపోలు నర్సయ్య ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కట్ట రామారావు, నేరేడుచర్ల మున్సిపాల్టీ చైర్మన్ బచ్చలకూరి ప్రకాశ్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వీరమాచినేని కృష్ణయ్య, చలసాని శ్రీనివాస్, కొణిజేటి జ్యోతిబాబు, వల్లంచర్లకృష్ణయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు ఊట్కూరి భార్గవ్, సైదులు, మండల ఉపాధ్యక్షులు సిద్దపంగ రామకృష్ణ, పెంచికల్‌దిన్నె గ్రామశాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు, మండల ఉపాధ్యక్షులు పెండెం హరిబాబు, గ్రామ ఉపసర్పంచ్ ఎల్లబోయిన వెంకటి, నాయకులు పారుపల్లి శ్రీను, సిరికొండ రామకృష్ణ, వల్లంచెట్ల వెంకటేశ్వరరావు, కట్ట సుధాకర్, పగిడి సంపత్, పెండెం సైదులు, సిద్దపంగ సైదులు, నాయిని సైదులు, వల్దాస్ సునీల్, గుడుగుంట్ల లింగయ్య, కృష్ణచారి, బత్తిని సుధాకర్, ఎడవెల్లి నరేష్, మచ్చ శ్రీను, మండల నాగరాజు, భూతం సతీష్, చిల్లేపల్లి మాజీ సర్పంచ్ కొడిదె మనోజ్, ఎడవెల్లి వెంకటనర్సు, కందుల చిన్న రవి, కందుల రవి తదితరులు పాల్గొన్నారు.



## యాదవ సంఘం అధ్యక్షునిగా హనుమంతు

*తిరుమలగిరి, మార్చి 10, ప్రభాతవార్త:-*



తిరుమలగిరి మున్సి పాలిటిలోని యాదవ సంఘం అధ్యక్షునిగా చిర్రబోయిన హనుమంతులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కార్యక్రమంలో పట్టణంలోని యాదవ కులం దరూ కలసి ముకుమ్మడిగా ఏకాభిప్రాయంతో అధ్యక్షుని ఎన్నుకోవండ జరిగింది. తిరుమలగిరి పట్టణ అధ్యక్షునిగా చిర్రబోయిన హనుమంతు ఎన్నుకోవడం జరిగినది. ఉపాధ్యక్షుడిడా బేతు లింగయ్య ప్రధాన కార్యదర్శిగా వేల్పుల స్వామి సహా కార్యదర్శిగా కొమ్ము మధు కోశాధికారిగా ఎనుగుల శ్రీనివాసులు ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలోని పట్టణం యాదవ సంఘం నాయకులు కుల పెద్దలు మరియు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమంఎటు టికెట్‌ను దామల కిరణ్ కుమార్ రెడ్డి గారికి ఇవ్వాలి..

### ఓయుజెఎసి నేత నరేందర్ పవార్

నుతనకల్, మార్చి 10, ప్రభాతవార్త:-



కాంగ్రెస్ పార్టీ భువనగిరి పార్లమెంట్ టికెట్‌ను పీసీసీ ఉపాధ్యక్షులు యువ నాయకులు దామల కిరణ్ కుమార్ రెడ్డికి కేటాయించాలని ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ వద్ద ఓయూ జేఏసీ నేత నరేందర్ పవార్ అన్నారు. విలేకరుల సమావేశం నిర్వహించారు నరేందర్ పవర్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వివిధ హోదాల్లో పార్టీ బలోపేతానికై అహర్నిశలు కృషిచేసిన నాయకుడు కిరణ్ కుమార్ రెడ్డిని ఆయన చేసిన కృషికి కాంగ్రెస్ పార్టీ అదిష్టానం మరియు పిసిసి అధ్యక్షులు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తించి భువనగిరి పార్లమెంటు స్థానాన్ని కేటాయిస్తే 3 లక్షల మెజార్టీ కోసం ఉస్మానియా యూనివర్సిటీ జేఏసి తరపున ఏడు నియోజకవర్గాల్లో కష్టపడి గెలుపుకై కృషి చేస్తామని తెలిపారు. ఈ మధ్యకాలంలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో కిరణ్ కుమార్ రెడ్డి ఎల్లప్పుడూ కష్టపడుతూ పార్లమెంట్ పరిధిలో జిల్లాలో కాంగ్రెస్ పార్టీ గెలుపేకై కృషి చేశారని గుర్తు చేశారు కాంగ్రెస్ పార్టీ యువతకు అవకాశం ఇస్తూ రాబోయే రోజుల్లో యువ నాయకులకు పెద్దపీట వేయాలని కోరారు.

## రెండు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్

శాలిగౌరారం ప్రభాతవార్త:



శాలిగౌరారం మండలం ఇటుకుల పహాడ్ గ్రామానికి చెందిన చింత నర్సయ్య చెట్టు మీద నుండి పడి వెన్నుపూస విరిగింది. పిట్టల యాదయ్య లివర్, కిడ్నీ అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. ఇరువురు వైద్యానికి డబ్బులు లేక, ఇల్లు గడవటమే కష్టంగా ఉండి సహాయం చేయమని వారు లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్‌ని సంప్రదించారు. నకిరేకల్‌కి చెందిన లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ వారు ఆదివారం మధ్యాహ్నం ఇటుకులపహాడ్‌కి వెళ్లి ఒక్కో కుటుంబానికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.20వేలు సహాయం అందించి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో లిటిల్ సోల్జర్స్ ఫౌండేషన్ ప్రతినిధి బ్రహ్మదేవర నరేష్, శేషగిరి, కృష్ణ ప్రసాద్, శ్రీనివాస్, నాగాచారి, విలెందర్, నరేష్, హరిప్రసాద్, రామకృష్ణ, రాంబాబు, నాగరాజు, శేఖర్, సైదులు, బబ్లూ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల కోసంసంతనుప్రారంభిస్తున్నాను

మోత్కూర్ ప్రభాతవార్త:



మోత్కూర్ మున్సిపాలిటీ కేంద్రంలో 40 సంవత్సరాలు ఉన్న అంగడిని గత పాలకవర్గం అధికార పార్టీ నాయకులు సొంతం ఎత్తివేసి రైతులకు కూరగాయల మార్కెట్‌ను ఎత్తివేసి మహిళలకు తీవ్ర అన్యాయం చేశారని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. ఆదివారం మార్కెట్ సంతలో మార్కెట్‌ను పున: ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కృషి చేస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గుర్రం కవిత లక్ష్మీ నరసింహారెడ్డి, వైస్ చైర్మన్ గోల్లపల్లి వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్ శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

## కడారి సోమయ్యపై సస్పెన్షన్ వేటు

నాగారం, మార్చి 10, ప్రభాతవార్త:-



నాగారం మండలానికి చెందిన కడారి సోమయ్య కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలపాలకు పాల్పడుతూ పార్టీకి నష్టం జరిగే విధంగా గ్రూప్ రాజకీయాలు చేయడం వలన కడారి సోమయ్యపై కాంగ్రెస్ పార్టీ సస్పెన్షన్ వేటు వేసినట్లు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకలు జాజుల వీరయ్య, కన్నాబోయిన వెంకట విక్షం తెలిపారు. నేటి నుండి కాంగ్రెస్ పార్టీతోని ఆయనకు ఎలాంటి సంబంధం లేదని కాంగ్రెస్ పార్టీకి నష్టం చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాగారం గ్రామశాఖ అధ్యక్షుడు మంగదుడ్ల దశరథ కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సొంతగూటికి చేరిన బీజేపీ మాజీ పట్టణ అధ్యక్షులు బయ్యని రాజు

మోత్కూర్ ప్రభాతవార్త:



బీజేపీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, బీజేపీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ సమక్షంలో భువనగిరి జిల్లా కేంద్రంలో ఆదివారం బీజేపీలో చేరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దాసరి మల్లేశం, తుంగతుర్తి ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య, కన్వీనర్ కాపు రవి, జిల్లా నాయకులు కొనతం నాగార్జున రెడ్డి, దొంతి నరసింహారెడ్డి, శ్రీనివాస్, కో కన్వీనర్ కూరాకుల వెంకన్న, మోత్కూర్ పట్టణ అధ్యక్షులు పోచం సోమయ్య, ప్రధాన కార్యదర్శి సజ్జన మనోహర్, మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆమనగల్లు మాజీ ఉపసర్పంచ్ బంటు వెంకటయ్య మృతి

### -నివాళ్లుర్పించిన బీఆర్ఎస్ నాయకులు

వేములపల్లి ప్రభాతవార్త:

మండలంలోని అమనగల్లు గ్రామ పంచాయతీ మాజీ ఉపసర్పంచ్, ఇంచార్జి సర్పంచ్ బంటు వెంకటయ్య శనివారం రాత్రి మృతి చెందడం జరిగింది. విషయం తెలుసుకున్న బీఆర్ఎసన పార్టీ వేములపల్లి మండల అధ్యక్షుడు నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి ఆదివారం వెంకటయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి అన్ని విధాలుగా అండగా ఉండి అదుకుంటామన్నారు. ఈ కార్యక్రమంఓల బీఆర్ఎస్ జిల్లా నాయకులు పేరాల కృపాకర్ రావు, బంటు చుక్కయ్య గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ పల్లా బిక్షంతో పాటు మిర్యాలగూడ మండల ప్రజాపరిషత్ కార్యాలయ జూనియర్ అసిస్టెంట్ వలంపట్ల పోషయ్య తదితరులు పాల్గొన్నారు.






## సావిత్రిబాయిపూలే ఘనంగా వర్ధంతి

నుతనకల్, మార్చి 10, ప్రభాతవార్త:-



సావిత్రిబాయి పూలే భారతీయ సంఘ సంస్కర్తతొండ గ్రామ అభ్యుదయ కమిటీ అధ్వర్యంలో సావిత్రిబాయిపూలే వర్ధంతి నీ ఘనంగా నిర్వహించారు కార్యక్రమంలో ఆ కమిటీ సభ్యుడు ప్రముఖ కవి మహేష్, సావిత్రిబాయ్‌పూలే విగ్రహానికి పూలమాలలు వేసి మాట్లాడుతూ ఆమె బహుజన ఉపాధ్యాయిని రచయిత్రి అని నిమ్న వర్గాల అభ్యున్నతి కోసం కుల మత భేదాలకు అతీతంగా సమాజీన్ని ప్రేమించిన ప్రేమస్వరూపిణి. అధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె, తన భర్తతో కలసి పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ప్రారంభించింది. కుల వ్యవస్థకు పితృస్వామ్యానికి వ్యతిరేకంగా, శూద్రుల అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయటం నూతన వ్యవస్థ కోసం ప్రాణాల్ని సైతం పణంగా పెట్టి సమష్టిగా పోరాటం చేసింది. ఆమె ఆధునిక భాదతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు. పీడిత ప్రజలు ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళాఉద్యమకారిణి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటి సభ్యులు వెంకన్న, ముక్కెర మహేష్ రెడ్డిమల్ల ఎల్లయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## బలహీన వర్గాలకు ఇండ్ల నిర్మాణాల మంజూరుకి అనుమతి ఇవ్వడం హర్షం

నుతనకల్, మార్చి 10, ప్రభాతవార్త:-




తిరుమలగిరి మండల కేంద్రంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్ మట్లాడూతూ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో భాగంగా బలహీన వర్గాలకు ఇళ్ల నిర్మాణాలపై మంజూరి అనుమతి ఇవ్వడం అశించదగ్గ విషయమని అన్నారు. గత ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ఇంటి స్థలాలు లేని నిరుపేదలకు ప్రభుత్వ స్థలాలలో వేలాది మందికి గుడిసెలు వేయించడం జరిగింది. అట్టి స్థలాలలో ఉన్న పేదలందరికి పట్టాలిచ్చి ఇంటి నిర్మాణాలు చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, జిల్లా రైతు సంఘం గౌరవ అధ్యక్షలు ముదుగండ్ల లక్ష్మయ్య, జిల్లా సమితి సభ్యులు తొట్ల ప్రభాకర్ మరియు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

### ఎమ్మెల్యే వేముల వీరేశం

### రూ. 40లక్షలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**చిట్యాల రూరల్, మార్చి 10, ప్రభాతవార్త:** గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తోందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం చిట్యాల మండలంలోని గుండ్రాంపల్లి, పేరేపల్లి, తాళ్ళవెల్లంల, వెంబావి గ్రామాల్లో రూ. 5లక్షల చొప్పున, వెలిమినేడు, నేరడ గ్రామాల్లో రూ. 10లక్షల చొప్పున మొత్తం రూ. 40 లక్షల వ్యయంతో నిర్మించినన్ను సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు, గుండ్రాంపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిర్మించిన రెండు అధనపు తరగతి గదులను ఆయన ప్రారంభించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యాంరెటీలు, ఎన్నికల హామీలన్ని తప్పకుండా అమలు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఆరు గ్యారెటీల్లో ఇప్పటికే నాలుగు గ్యారెంటీలు మహిళలకు ఉచిత బస్సు, ఆరోగ్యశ్రీ పథకం, రూ. 500లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల వరకు ఉచిత కరెంటు సరఫరా చేసే పథకాలను అమలు చేశామని, రానున్న రోజుల్లో మిగతావి అమలు చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి కూకుట్ల నర్సింహ్మా, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్నవెంకట్‌రెడ్డి, ఎంపిటిసి సభ్యులు దుబ్బ పద్మ కుమారస్వామి, దేశబోయిన స్వరూప నర్సింహ్మా, వడ్డేపల్లి లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శి కృష్ణయ్య, హెచ్ఎం వెంకట్‌రెడ్డి, మాజీ ఏఎంసి చైర్మన్ కాటం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మినర్సింహ్మా, మాజీ సర్పంచ్‌లు జనగాం రవీందర్‌గౌడ్, అంతటి వెంకటేశం, అద్దెల నర్సిరెడ్డి, ఏసిరెడ్డి బుచ్చిరెడ్డి,సామిడి మోహన్‌రెడ్డి, దేశబోయిన మల్లమ్మ పాపయ్య, ప్యాక్స్ చైర్మన్ రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ బుస్సు మధుసూదన్, గుండ్రాంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు నమ్ముల విజయ్ కుమార్‌గౌడ్, నాయకులు అంతటి నర్సింహ్మగౌడ్, ఆవుల యాదయ్య, బట్టు అయిలేష్, బండ అంజయ్య, బత్తుల మల్లేష్‌గౌడ్, దోర్నాల రామచంద్రం, బండ లింగస్వామి, బండ కిష్టయ్య, కామటి లింగయ్య, గోపగోని నర్సింహ్మా, చెరుకుస్వామి, కొంపల్లి వెంకట్‌రెడ్డి, చీమల వీరేశం, రాచకొండ శ్రీనివాస్, పంతంగి రంగారావు, బొమ్మిడి సంజీవరెడ్డి, చెరుకు రామలింగం,జోగు చంద్రమౌళి, వరకాంతం అంజిరెడ్డి, కాటం గణేష్, కాటం సత్తయ్య, బుస్సు శ్రీనివాస్, గోపగోని లింగస్వామి, కాసర్ల రాజు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబటివాగుకు సిసి రోడ్డుకొరకు స్థలపరిశీలన

*కట్టంగూర్,మార్చి 10, ప్రభాతవార్త*



మండలకేంద్రంలోని హైస్కూల్ సెంటర్ నుంచి నల్లగొండకు వెళ్లే దారిలో సిసి రోడ్డు నిర్మించేందుకు గల స్థలాన్ని ఆదివారం మాజీ జడ్పీటిసి,ఎంపిటిసి2 మాద యాదగిరి, పిసిసి డెలిగేట్,మాజీ జడ్పీటిసి సుంకరబోయి నర్సింహ,మాజీ ఎంపిపి రెడ్డిపల్లి వెంకటమ్మసాగర్‌లు పరిశీలించారు. కాగా నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదేశాల మేరకు ఈ సిసి రోడ్డును పరిశీలించారు. ఈ సిసి రోడ్డు నిర్మాణం పూర్తయితే కట్టంగూర్ నుంచి అంబటివాగు,రాంనగర్,నల్లగొండకు వెళ్లేందుకు ఎంతో అనువుగా ఉంటుంది. ఎన్నో సంవత్సరాలుగా ఈ ప్రాంత ప్రజాలు ఈరోడ్డును సిసి రోడ్డుగా మార్చాలని, వాగుపై బ్రిడ్జి నిర్మించాలని కోరుతున్న విషయం విదితమే. పరిశీలించిన వారిలో కాంగ్రెస్‌పార్టీ నాయకులు మిట్టపల్లి శివ, సోమగాని రామకృష్ణగౌడ్, పిఎసిఎస్ డైరెక్టర్ నమ్ముల సత్యనారాయణ, నమ్ముల యాదయ్య, గోశిక అంజన్‌కుమార్, అయితగోని సైదులు, మాజీ విద్యాకమిటీ చైర్మన్ గుండు పరమేష్‌గౌడ్,ముక్కామల శేఖర్, యర్కల శశిధర్, రెడ్డిపల్లి స్వామి,గుండు శేఖర్,మద్దెల గణేష్,మల్లెబోయిన ప్రకాష్, మేడి విజయ్, పెద్ది బిక్షం,పులకరం శ్రీను,మల్లెబోయిన రాజశేఖర్, కాడింగు శంకర్, భూపతి మధు, మైనం అంబేద్కర్ తదితరులు ఉన్నారు.

## ప్రశాంతంగా టీఎస్ ఎస్సి స్టడీ సర్కిల్ ప్రవేశ పరీక్ష

-సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా 380 మంది అభ్యర్థులకు 277 మంది హాజరు



**ప్రభాతవార్త సూర్యాపేట:** సూర్యాపేట జిల్లా కేంద్రంలోని టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో వివిధ పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణ, వసతి పొందడానికి ఆదివారం స్థానిక ఎస్వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన ప్రవేశ పరీక్ష ప్రశాంతంగా జరిగింది. టీఎస్ ఎస్సీ స్టడీ సర్కిల్‌లో ప్రవేశ పరీక్ష కోసం జిల్లా వ్యాప్తంగా 380 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా 277 మంది పరీక్షకు హాజరుకాగా 13 మంది గైర్హాజర్ అయినట్లు ఎస్సీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ చిట్టిపాక రాములు తెలిపారు. ఈ ప్రవేశ పరీక్షలో మార్కుల ద్వారా వంద మంది అభ్యర్థులను, డిగ్రీ మార్కుల ఆధారంగా మారో వంద మంది అభ్యర్థులను స్టడీ సెంటర్‌లో ప్రవేశం కల్పించనున్నట్లు తెలిపారు. ప్రవేశం పొందిన అభ్యర్థులకు గ్రూప్ ఉద్యోగాలతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలకు కావలసిన శిక్షణ వసతి కల్పించనున్నట్లు వివరించారు. అనంతరం డిఎస్‌డబ్ల్యూఓ కె.లత పరీక్ష కేంద్రాన్ని పరీక్ష జరుగుతున్న తీరును పరిశీలించారు. వారి వెంట ఎస్వి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బి.వెంకటేశులు తదితరులు ఉన్నారు.

## బిజెపి జిల్లా ఉపాధ్యక్షులుగా మండల వెంకన్న

*కట్టంగూర్, మార్చి 10,ప్రభాతవార్త*



భారతీయ జనతాపార్టీ జిల్లా ఉపాధ్యక్షులుగా మండలంలోని మునకుంట్లకు చెందిన మండల వెంకన్నను నియమిస్తూ ఆపార్టీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. కాగా మండల వెంకన్న గతంలో బిజెపి మండలపార్టీ అధ్యక్షులుగా, నకిరేకల్ నియోజకవర్గ ఇన్‌చార్జిగా, జిల్లా ఉపాధ్యక్షులుగా పనిచేశారు. ఈసందర్భంగా మండల వెంకన్న మాట్లాడుతూ తన మీద నమ్మకంతో నన్ను జిల్లా ఉపాధ్యక్షులు గా నియమించనందుకు జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ప్రవేశ పెట్టిన పథకాలను ప్రజలలోకి తీసుకెళ్లి రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ గెలుపు దిశగా పని చేస్తనన్నారు. ఈ సందర్భంగా తన నియమాకానికి సహకరించిన కేరళ రాష్ట్ర ఇన్‌చార్జి, కిసాన్‌మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్‌రెడ్డి, మాజీ జిల్లా పార్టీ అధ్యక్షులు నూకల నర్సింహారెడ్డి, నూకల వెకంట్‌నారాయణరెడ్డి, నకిరెకంటి మొగులయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటికీ మహాజన్ సంపర్క్ అభియాన్ కార్యక్రమం

*చింతపల్లి,10మార్చి,ప్రభాతవార్త :*



చింతపల్లి మండలం బిజెపి పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షులు శివర్ల రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో లాభార్ది ప్రముఖ్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా లాభార్థిప్రముఖ్ గుర్రం వెంకటరమణ హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం లబ్దిదారుల సమావేశంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలు అనేక రూపాలలో వినియోగించుకోవడం జరిగిందన్నారు.ఎవరైతే వినియోగించుకుంటున్నారో వారివద్దకు కార్యకర్తలు వెళ్లి సంపత్ అభియాన్ అనే కార్యక్రమం ద్వారా ప్రజలందరికీ చేరవేయాలనే ఉద్దేశంతో భారతీయ జనాతాపార్టీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగి వారు ఈ కార్యక్రమంలో పాలుపంచుకునేవిదంగా ప్రజలను చైతన్యవంతం చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బొడ్డు మహేష్‌గౌడ్,సీనియర్ నాయకులు తన్నుపాటి రామారావు, రామకృష్ణ,బొడ్డు ఆంజనేయులు,సభని శ్రీనివాస్, పున్న భీమేష్,సముద్రాల నగేష్,ధరణిపతి వెంకటరమణ,తదితరులు పాల్గొన్నారు.

## వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు


*నార్కట్‌పల్లి, మార్చి 10 ప్రభాతవార్త*



మండల కేంద్రంలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దాతలు ప్రజ్ఞాపురం శివశంకర్ జ్యోతి దంపతుల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ప్రతి నెల అమావాస్య సందర్భంగా ఆలయంలో ప్రత్యేక అభిషేకాది పూజా కార్యక్రమాలు , తదుపరి భక్తులకు అన్నప్రసాద వినియోగ కార్యక్రమాన్ని చేపడుతున్నామని దేవస్థాన వ్యవస్థాపకులు పెందోట సోమయ్య మరియు అభివృద్ధి కమిటి సభ్యులు తెలిపారు.అనంతరం అన్నదాతలను ఆలయ కమిటి సభ్యులు ఘనంగా సన్మానించారు.కార్యక్రమంలో అర్చకులు ఉత్తరపల్లి అనంతాచార్యులు, అభివృద్ధి కమిటి సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు.

## మ్యూజియం ప్రారంభోత్సవాన్ని విజయవంతం చేయాలి

*నాగారం, మార్చి 10, ప్రభాతవార్త:-*



ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాగారం మండల పరిధిలోని ఫణిగిరి ప్రసిద్ధ బౌద్ధ క్షేత్రంలో నిర్మించిన తాత్కలిక మ్యూజియం ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు పాను గంటి నరసింహారెడ్డి అన్నారు. ఆదివారం బౌద్ధ క్షేత్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు నీటిపారుదల శాఖ మరియు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి రోడ్డు భనాల మరియు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామెల్ మరియు జిల్లా కలెక్టర్ జిల్లా ఉన్నతాధికారులు విచ్చేయునున్నట్లు తెలిపారు. మ్యూజియం ప్రారంభోత్సవం అనంతరం దేవాదాయ శాఖ కమిటి ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందిన తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రజలు అధిక సంఖ్యలో విచ్చేసి విజయవంతం చేయాలని కోరారు. ఆయన వెంకట కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నాతి వీరమ్లు గట్టు లక్ష్మీ నరసింహారావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ అసిస్టెంట్ విజయ్‌కుమార్ ఆకస్మిక మృతి

*తుంగతుర్తి, మార్చి 10 ప్రభాతవార్త:*



తుంగతుర్తి మండల పరిషత్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న విజయ్‌కుమార్ (57) అనారోగ్యానికి గురై మరణించారు. ఈయన గత కొన్ని రోజులుగా అనారోగ్యానికి గురి కావడంతో హైదరాబాద్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మరణించాడు. మృతుడి స్వగ్రామం మోతె మండలం నామవరం గ్రామానికి చెందిన వారు. మృతుడికి ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె కలరు. ఆయన మృతి పట్ల మండల పరిషత్ అద్యక్షురాలు గుండగాని కవితరాములుగౌడ్, ఎంపీడీవో శేషకుమార్, ఎంపీవో భీమ్‌సింగ్ నాయక్ తదితరులు సంతాపం వ్యక్తం చేశారు.

# సీఎం పర్యటనకు పటిష్టమైన ఏర్పాట్లు పూర్తి

**గుండాల, ప్రభాతవార్త :**
నేడు యాదగిరిగుట్టలో పర్యటించనున్న రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన విజయవంతం చేసేందుకు అదికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు పూర్తి చేశారు. సీఎం తొలిసారిగా యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి వస్తుండడంతో ప్రభుత్వ విఫ్, స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దగ్గరుండి పర్యటన విజయవంతం అవ్వడానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను అధికారులతో సమన్వయం చేసుకుంటూ ముందుకు పోతున్నారు. సీఎం పర్యటనకు రాచకొండ సీపీ, భువనగిరి డీసీపీ, జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జండగే సారధ్యంలో పటిష్ట ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. రోడ్డు మార్గాన ఉదయం 9 గంటలకు యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి సీఎం రేవంత్‌రెడ్డి చేరుకుని శ్రీయాదగిరి లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి తీర్థప్రసాదాలను స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి మాట్లాడడంతో పాటు నియోజకవర్గ అభివృద్ధికి వరాల జల్లులు కురిపించే అవకాశాలు ఉన్నాయి. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, దేవాదాయ, అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ, రోడ్డు భవనాల సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎక్సైజ్, పర్యాటన శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుతో పాటు మాజీ మంత్రి మోత్కుపల్లి నర్సింహులు, తదితరులు శ్రీయాదగిరిలక్ష్మీనరసింహాస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ప్రసాదాలను స్వీకరించనున్నారు.





## గొలుసుకట్టు పద్దతిలో వర్షపు నీటితో చౌటుప్పల్ చెరువులను నింపుతాం

ఎమ్మెల్యేకోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి
సాగునీటి ప్రతినిధుల బృందంతో లక్కారం, చౌటుప్పల్, తంగడపల్లి చెరువుల పరిశీలన





**చౌటుప్పల్, మార్చి 10 ప్రభాతవార్త**
గత పాలకుల ముందుచూపు లేకపోవడంతోనే నేడు చెరువులు ఎండిపోయాయని, ప్రతి వర్షపు బొట్టును ఒడిసిపట్టి గొలుసుకట్టు చెరువులను నింపాలన్న లక్ష్యంతోనే కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన మున్సిపాలిటీలోని లక్కారం, చౌటుప్పల్, తంగడపల్లి గ్రామాల్లోని చెరువులను ఆయన సాగునీటి నిపుణుల బృందంతో కలిసి పర్యటించారు. లేక్ మెన్ ఆఫ్ ఇండియాగా పేరొందిన బెంగుళూరుకు చెందిన ఆనంద్ మల్లిగం తదితర ప్రతినిదులు మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, జెడ్పీటిసి చిలుకూరి ప్రభాకర్‌రెడ్డిలతో కలిసి ఆదివారం సాయంత్రం ఆయా చెరువులను సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా కాలంగా ఈ ప్రాంత చెరువులను పట్టించుకోలేదన్నారు. చెరువు ప్రాంతం పూర్తిగా చిన్నదిగా మారిందన్నారు. ప్రాజెక్టులపై ఆదారపడకుండా వర్షాలు కురిసినప్పుడల్లా ప్రతి వర్షపు బొట్టును గొలుసుకట్టు చెరువుల పద్దతిలో ప్రతి చెరువును సమృద్ధిగా వర్షపు నీటితో నింపుకునేందుకు ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వచ్చినట్లు తెలిపారు. మున్సిపాలిటీ పరిదిలోని ఈ పెద్ద చెరువులను ఉదయం, సాయంత్రం ప్రజలు వాకింగ్ చేసుకునే విధంగా పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దడం కోసం ముందుకు వచ్చినట్లు తెలిపారు. ఇందులో భాగానే ఆనంద్ మల్లిగం ప్రతినిధులతో చెరువులను పరిశీలించినట్లు ఆయన తెలిపారు. చెరువులను నింపడం మూలంగా భూగర్భ జలాలు పెరుగడంతో పాటు చెరువుల కింది భాగం సాగునీటి సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రతి సారి అధిక వర్షాలు పడిన సమయంలో పట్టణం పూర్తిగా వర్షపు నీటితో ముంపుకు గురౌతుందని, అలా కాకుండా వర్షపు నీటిని సమృద్ధిగా వాడుకునేలా ప్రత్యేక ప్రణాళికతో ముందుకు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, రామాలయ చైర్మన్ బొబ్బిళ్ల మురళి, కౌన్సిలర్లు కొయ్యడ సైదులుగౌడ్, కాసర్ల మంజుల శ్రీనివాస్‌రెడ్డి, కాంశెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, బాలరాజు, కాంగ్రెస్ నాయకులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహా, బోయ దేవేందర్. చింతల సాయిలు తదితరులున్నారు.

## పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

### సాయి ఆలయంలో ప్రత్యేక పూజలు
### 4కోట్ల వ్యయంతో ఫోర్‌వే లైన్‌కు శంకుస్థాపన
### దేవరకొండ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తా
### ఈ ప్రాంత బిడ్డలకు ఎంత చేసినా తక్కువే
### మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

**చింతపల్లి, 10మార్చి, ప్రభాతవార్త :**
పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రోడ్లు భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన చింతపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. మంత్రి వెంకట్‌రెడ్డికి దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ,కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ముందుగా మంత్రి చింతపల్లి సాయిబాబా ఆలయానికి దర్శనానికి రాగా, ఆలయ చైర్మెన్ మంచికంటి ధనుంజయ్, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. మంత్రి సాయి బాబాను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటి సభ్యులు వారిని శాలువాతో సన్మానించి సాయి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ భద్రాచలం రామయ్య పాదాల సాక్షిగా ఈ నెల 11న ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని మొదలు పెడుతున్నామన్నారు. పేదవారికి ఆర్థిక సహాయం అందించడమే తమ ప్రభుత్వ ధ్యేయమని, పేదవారి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి ,మంత్రులు అందరూ 24గంటలు కష్టపడి పని చేస్తున్నారని చెప్పారు. ఎస్ఎల్‌బిసి సొరంగమార్గం ,డిండి ప్రాజెక్టులను 3 సంవత్సరాలలో పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు మంత్రి వెల్లడించారు. దేవరకొండ నియోజకవర్గంలో ఎక్కడ పంచాయతీ రోడ్డు ఉన్నా దానిని రోడ్లు ,భవనాల రోడ్డుగా మార్చి ప్రతి తండాకు, గ్రామానికి రోడ్లు వేయించే బాధ్యత తనదన్నారు. ఈ ప్రాంత అడవి బిడ్డలకు ఎంత చేసినా తక్కువేనని మంత్రి తెలిపారు. చింతపల్లి మండల కేంద్రంలో 2కిలోమీటర్ల మేర హైద్రాబాద్-నాగార్జున సాగర్ రహదారిని నాలుగుకోట్ల రూపాయల వ్యయంతో టూవే లైన్‌నుండి ఫోర్‌వే లైన్‌గా చేసి పటిష్టపరిచే పనుల నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. అదేవిదంగా చింతపల్లి ఎక్స్ రోడ్డు అంబేద్కర్ విగ్రహం నుండి శివాలయం వరకు డబల్ రోడ్డు, సెంట్రల్ లైటింగ్‌కు ఏర్పాట్లు చేస్తామని అన్నారు. చింతపల్లి మండలాన్ని అభివృద్ధి చెయ్యడానికి కృషి చేస్తానని హామి ఇచ్చారు. అలాగే తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అతి కొద్ది కాలంలోనే ఉచిత బస్సు సౌకర్యం, ఉచిత కరెంటుతోపాటు గ్యాస్ సిలిండర్ రేటు తగ్గించామని, ఇంకా మిగతా హామీలను కూడా అతి తొందరలోనే నెరవేర్చుతామని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, రోడ్డు, భవనాల శాఖ ఎస్ఈ రాజేశ్వర్‌రెడ్డి, ఎంపిపి కొందూరు భవాని పవన్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం, జాలె నరసింహారెడ్డి, దొంతం సంజీవరెడ్డి, ముచ్చర్ల యాదగిరి, కాయితి జితేందర్‌రెడ్డి, రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్, గడ్డం పురుషోత్తం రెడ్డి ఉప్పు శ్రీశైలం, గోవిందు రవి, రియాజ్ పాషా, జహంగీర్, దాసరి శ్రీనివాస్ యాదవ్, మల్లేపల్లి ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రభుత్వ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.





## విద్యార్థినిలు జీవితంలో లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

### జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన

**నల్లగొండ, ప్రభాతవార్త ప్రతినిధి:-**
విద్యార్థినిలు జీవితంలో ఒక పెద్ద లక్ష్యాన్ని నిర్దేశించుకుని ఆ లక్ష్య సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ దాసరి హరిచందన పిలుపునిచ్చారు. ఆదివారం ఆమె జిల్లా ఎస్పి చందనా దీప్తి, డిఐజి రవి గుప్త భార్య అంజలీ గుప్త తదితరులతో కలిసి నల్లగొండ జివిగూడెంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ సొసైటీ పాఠశాల, జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, పదవ తరగతి విద్యార్థులకు ఏర్పాటు చేసిన ప్రేరణ తరగతులకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌తో పాటు జిల్లా ఎస్పి చెందిన దీప్తి, అంజలి గుప్తాలు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. జీవితంలో సాధించాల్సిన లక్ష్యాలు, అందుకు చేయాల్సిన కృషి, పట్టుదల, దీక్ష, పరీక్షల పట్ల ఉండే భయాలను తొలగించడం, ఏదైనా సాధించేందుకు ఏర్పాటు చేసుకోవాల్సిన లక్ష్యం, ఆదర్శంగా తీసుకోవాల్సిన ముఖ్యమైన వ్యక్తులు, తదిత అంశాలపై వారిని ప్రోత్సహించారు. జీవితంలో అనుకున్నది సాధించేందుకు 2 రకాల లక్ష్యాలు ఏర్పాటు చేసుకోవాలని, ఒకటి జీవిత లక్ష్యం కాగా మరొకటి పరీక్షలకు సంబంధించిన లక్ష్యాలను సాధించేందుకు విద్యార్థులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. రీజినల్ కో-ఆర్డినేటర్ హెచ్. అరుణకుమారి, ప్రిన్సిపల్ డాక్టర్ లలితకుమారి, తహసిల్దారు శ్రీనివాస్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# మహిళా దివ్యాంగులకు కుటీర పరిశ్రమ ఏర్పాటు చేయాలి

*వలిగొండ ప్రభాతవార్త:*

మండలం కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళా విభాగం జిల్లా సదస్సు నిర్వహించడం జరిగింది. ఎన్‌పీఆర్‌డీ జిల్లా మహిళా కన్వీనర్ కొత్త లలిత, ఎన్‌పీఆర్‌డీ జిల్లా అధ్యక్షులు స్వరూప, జిల్లా ప్రధాన కార్యదర్శి వనం ఉపేందర్‌లు ఈ సమావేశంలో పాల్గొని మాట్లాడుతూ.. మహిళా దివ్యాంగుల పట్ల వివక్షత, వేధింపులు కొనసాగుతున్నాయని, అవిటిని అరికట్టెందుకు ప్రభుత్వాలు ఎందుకు కృషి చేయడం లేదని ప్రశ్నించారు. మహిళా దివ్యాంగులకు స్వయం ఉపాధి కోసం కూటిరా పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, చదువుకోని ఉన్న మహిళలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని, మహిళా దివ్యాంగులకు చదువు ఉన్నా లేకున్నా స్కూటీలను వెంటనే గవర్నమెంట్ గుర్తించి ఇవ్వాలని అన్నారు. మహిళా దివ్యాంగుల సాధికారత కోసం ఉద్యమలు చేస్తామని అన్నారు. మార్చి 23, 24వ తేదీల్లో హైదరాబాద్‌లో జరుగుతున్న మహిళా దివ్యాంగుల రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా జిల్లా కమిటీ ఎన్నుకోవడం జరిగింది. ఎన్‌పీఆర్‌డీ



మహిళా భువనగిరి జిల్లా కన్వీనర్‌గా కొత్త లలిత, కో కన్వీనర్లు బర్ల పార్వతి, గ్యార సరిత, కొండాపురం మనోహరలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో బర్ల పార్వతి, గ్యార సరిత, కొండాపురం మనోహర, ఎదురుగట్ల కొమరమ్మ, ఎదురుగట్ల శ్రావణి, నిర్మల, ఎండి.సుల్తాన్, రేణుక, ఎదురుగట్ల అంజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భవాని శంకర స్వామి ఆలయంలో ఘనంగా అగ్ని గుండాల ప్రదర్శన

*వలిగొండ ప్రభాతవార్త:*



మండలంలోని రెడ్ల రేపాక గ్రామంలోని శ్రీ భవాని శంకర్ స్వామి దేవస్థానం ఆధ్వర్యంలో మహాశివరాత్రి వేడుకల్లో భాగంగా చివరిరోజు ఆదివారం తెల్లవారు జామున అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి అమ్మవార్లను గ్రామంలోని ప్రధాన కూడలిలో డప్పు చప్పులతో కోలాట బృందాలతో డోలు వాయిదాలతో ఆటపాటలతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం దేవాలయంలో ఏర్పాటు చేసిన అగ్నిగుండ ప్రవేశానికి అధిక సంఖ్యలో భక్తులు, శివసత్తుతల భక్తిశ్రద్ధలతో పాల్గొని, అగ్ని గుండాల నుండి నడుచుకుంటూ వెళ్లి తమ భక్తిని చాటుకున్నారు. అగ్ని గుండం నుండి నడుచుకుంటూ వెళితే శివయ్య అనుగ్రహం లభిస్తుందని, భక్తుల ప్రగాఢ విశ్వాసం, అగ్నిగుండం నుంచి నడిచినట్లైతే సమస రోగాలు అరిచిపోతాయని, సిరిసంపదలు కలుగుతాయని, పాడిపంటలు సమృద్ధిగా పండుతాయని, ప్రజలు సుఖసంతోషాలతో జీవిస్తారని, నమ్ముతారు. ఈ దేవాలయంలో ప్రతి ఏటా జరిగే శివరాత్రి ఉత్సవాలు ప్రతి సంవత్సరం భక్తులు వివిధ గ్రామాల నుండి అధిక సంఖ్యలో పాల్గొనడం విశేషం. గ్రామస్తులంతా శివరాత్రి వేడుకలకు తమ ఆడపడుచులను బంధుమిత్రులను పిలిపించుకొని పండుగ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుంది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, బంధుమిత్రుడు పాల్గొన్నారు.



# ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యకు వినతిపత్రం అందజేత

*రాజాపేట ప్రభాతవార్త:*

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ప్రతిష్టాత్మకమైన ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ విద్య సంస్థ(ఐఐటిహెచ్)ఐ మంజూరు చేయగా అట్టి ఇన్స్టిట్యూట్‌ని ఆలేరు నియోజకవర్గంలో నిర్మించినట్లైతే చేనేత రంగం అభివృద్ధి జరగడంతో పాటు మెరుగైన టెక్నాలజీ, అందుబాటులో రాగలదని, చేనేత వృత్తి మీద ఉపాధి పొందుతున్న పద్మశాలియులు ఎంతో అభివృద్ధి చెందుతారని, ఆలేరు నియోజకవర్గంలో ఉండే పద్మశాలి యువతకు అందుబాటులో ఉండాలనే విధంగా ఏర్పాటు చేయాలని కోరుతూ ఆదివారం ప్రభుత్వ విఫ్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్యని కలిసి రాజాపేట మండలం రఘునాథపురం గ్రామానికి చెందిన కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగె పెంటయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బొద్దుల



నాగేష్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బింగి రమేష్, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బల్ల యాదేశ్, చిన్న పోశయ్య, బల్ల మహేష్, బల్ల హరీష్, గోలి కిరణ్, బొమ్మ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ.22 కోట్ల రామభక్తులచే అయోధ్య ఆలయ నిర్మాణం

## -ప్రపంచ చరిత్రలోనే అరుదైన రికార్డ్

## -కాషెట్టి సత్యం జీ

*రాజాపేట ప్రభాతవార్త:*

ప్రపంచ చరిత్రలోనే అయోధ్య బాల రాముని ఆలయ నిర్మాణం ప్రత్యేక రికార్డు నమోదు చేస్తుందని, 22 కోట్ల రామభకుత్ల సహకారంతో ఆలయ నిర్మాణం జరిగిందని ఉమ్మడి నల్లగొండ జిల్లా ఆర్ఎస్ఎస్ సంఘ విభాగ ప్రచారక్ కాశెట్టి సత్యం జీ అన్నారు. ఆదివారం రాజాపేట మండలం రఘునాథపురం గ్రామంలో ఖండ రామభక్తుల ప్రత్యేక ఆత్మీయ సమ్మేళన, సమీక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట, రాజాపేట మండలాల రామభక్తులు అయోధ్యలో బాల రాముని విగ్రహ ప్రాణ ప్రతిష్ట సందర్భంగా పాల్గొని భక్తులనిద్దేశించి ఆయన మాట్లాడారు. ఆయోధ్య రాముని విశిష్టతను రామ మందిరం నిర్మాణం ఇతర అంశాలపై ఆయన మాట్లాడారు. భవిష్యత్తులో చేపట్టాల్సిన కార్యక్రమాలను ఆయన తెలియజేశారు. రెండు మండలాలలో నిర్వహించిన కార్యక్రమాలపై రామ భక్తులు వివరించారు. యాదగిరిగుట్ట ఖండ సంఘ కార్యవాహ బూడిద మత్స్యగిరి, పబ్బోజు శ్రీనివాసులు, కటకం లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.



# గొర్రెల మందపై కుక్కల దాడి

*వలిగొండ ప్రభాతవార్త:*



గొర్రెల మందపై కుక్కల దాడి చేసి 18 మూగజీవాలను చంపిన సంఘటన మండలంలోని అక్కంపల్లి గ్రామ శివరల్లో ఆదివారం చోటు చేసుకుంది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రానికి చెందిన రేగు బీరప్ప అక్కంపల్లి గ్రామ శివారులో ఉన్న వెంచర్‌లో ఆరు నెలల క్రితం గొర్రెలకు దొడ్డికి ఏర్పాటు చేసి గొర్రెల మందను అక్కడ తోలుతూ రాత్రింబవ్ల కావలి ఉండేవారు. దొడ్డికి కాపలా ఉన్న రేగు బీరప్ప ఆదివారం ఉదయం ఎనిమిది గంటల సమయంలో అన్నం తినడానికి వలిగొండలోని తన నివాసానికి వచ్చిన సమయంలో గొర్రెల దొడ్డిలోకి దూకిన కుక్కలు గొర్రెలపై దాడి చేశాయి. ఈ దాడిలో 23 గొర్రెలు తీవ్రంగా గాయపడి అందులో 18 గొర్రెలు మృత్యువాత పడ్డాయని, గాయాలతో ఉన్న ఐదు గొర్రెలకు చికిత్స చేస్తున్నామని, చనిపోయిన గొర్రెల విలువ సుమారు రూ.1,50,000 వరకు ఉంటుందని, మందపై ఐదు రోజుల్లో ఇది రెండవసారి కుక్కలు దాడి చేశాయని, ఐదు రోజుల క్రితం కుక్కల దాడిలో రెండు గొర్రెలు మృతి చెందినట్లు గొర్రెల యజమాని రేగు బీరప్ప తెలిపారు. కుక్కల దాడిలో గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయిన తనను ప్రభుత్వం ఆదుకోవాలని కోరాడు. కుక్కల నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకొని మూగజీవాల ప్రాణాలను కాపాడాలని గొర్రె కాపరులు ఆర్థికంగా నష్టపోకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు.

# బహదూర్ పేట గౌడ సంఘం అధ్యక్షుడుగా పల్లె మహేష్ గౌడ్

*ఆలేరు, ప్రభాతవార్త:*



ఆలేరు నగర పురపాలక సంఘం 6వ వార్డు బహదూర్ పేట నూతన గౌడ సంఘం ఆదివారం రోజున నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా పల్లె పెద్ద మహేష్ గౌడ్, ఉపాధ్యక్షులుగా పల్లె సత్యనారాయణ గౌడ్, గౌరవ అధ్యక్షులు పల్లె పెద్ద నర్సయ్య, కార్యదర్శులు పల్లె రమేష్, సహాయ కార్యదర్శి కొలనుపాక రామకృష్ణలను తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మహేష్ మాట్లాడుతూ.. బహదూర్ పేటలో గౌడ సంఘం బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. నా ఎన్నికకు సహకరించి వారందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నాకు చరవాణి ద్వారా, వాట్సాప్ ద్వారా శుభాకాంక్షలు తెలిపిన వారందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె సిద్దయ్య, శ్రీనివాస్, దుర్గయ్య, వెంకటేష్, నవీన్, పర్శి, సుధాగాని ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*వలిగొండ ప్రభాతవార్త:*

మండలంలోని మొగిలిపాక గ్రామానికి చెందిన వట్టిపల్లి యాదయ్య దీర్ఘకాలికంగా ఆనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందగా కాంగ్రెస్ గ్రామశాఖ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు ముద్దసాని రామచంద్రారెడ్డి సౌజన్యంతో సమకూర్చిన రూ.5వేలను ఆదివారం కుటుంబ సభ్యులను ఓదార్చి అందజేశారు. ఈ కార్యక్రమంలో ముద్దసాని నర్సింహా రెడ్డి, మామిడి సత్తిరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య, పాపయ్య, నరేంద్ర చారి, తొండల సత్యనారాయణ, రాంబాబు, మహేష్, స్వామి, సిద్ధయ్య చారి, సురేష్, దేవయ్య, పోలయ్య, సత్తయ్య పాల్గొన్నారు.

# మెకానికల్ అసోసియేషన్ సభ్యులకు ప్రమాద బీమా చేయించడంపై ఎంపీపీకి మంత్రి కోమటిరెడ్డి ప్రశంసలు

*కొండమల్లేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో ఆదివారం రోజున ఎంపీపీ దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి పర్యటనలో భాగాంగా రావడం జరిగింది. కార్యాలయానికి విచ్చేసిన అనంతరం ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి వారిని శాలువాతో సన్మానం చేశారు. వారికి మండలంలోని పలు సమస్యలపై వినతిపత్రం సమర్పించారు. అంతేకాకుండా మంత్రిని ఆల్ మోటార్ వెహికిల్ మెకానికల్ అసోసియేషన్ అధ్యక్షులు సురేందర్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేశారు. అసెంబ్లీ ఎన్నికలల్లో భాగంగా ఇచ్చిన హామీ మేరకు ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి స్వంత ఖర్చులతో అసోసియేషన్ సభ్యులు అందరికి సుమారు 325మందికి హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు అందజేయడం జరిగిందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలియజేయడంతో వారు సంతోషం వ్యక్తం చేశారు. మెకానికల్ కమ్యూనిటీ హాల్ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరగా అందుకు వారు సానుకూలంగా స్పందించారు. అదేవిధంగా ఎంపీపీ రేఖాశ్రీధర్‌రెడ్డి ఎంపీపీ నిధులతో సాటు స్వంత ఖర్చులతో కొండమల్లేపల్లి మండలంలో చేస్తున్నటువంటి అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ తెలియజేశారు. అభివృద్ధిలో భాగంగా తమవంతు నిధులు వెచ్చించి మండల అభివృద్ధికి తోడ్పాటును అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్



పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పెద్దిశెట్టి సుధాకర్, అందుగుల లింగయ్య, వరికుప్పల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యేకుల సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముడావత్ మంగ్యానాయక్, ఎంపీటీసీ రాణిరాజునాయక్, రమావత్ మదునాయక్, మాజీ ఎంపీటీసీ రమావత్ లాలునాయక్, చందూరు వెంకటేశ్వర్లు, తోట నరసింహ, జితేందర్, జేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే వర్ధంతి వేడుకలు

*తుంగతుర్తి, మార్చి 10 ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెండెం రామ్మూర్తి, ఎసీ స్ సెల్ తుంగతుర్తి గ్రామశాఖ అధ్యక్షులు బొంకూరి రమేష్ సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయ సాధనకు బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి ఎల్లవేళలా కృషి చేస్తూ కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు తడకమల్ల పరుశరాములు, కొండ రాజు, బత్తుల జలంధర్, మరికంటి అశోక్, మల్లేపాక సుమన్, బొంకూరి రంజిత్, తడకమళ్ల బాబు, ఎండి మహమ్మద్, అక్కినపల్లి నరేష్, ఎస్‌సీ కాలనీ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భార్య మృతికి మనస్థాపం చెందిన భర్త ఆత్మహత్య ప్రయత్నం

*భువనగిరి రూరల్, ప్రభాతవార్త:*



భువనగిరి మండలం చీమలకొండూరు గ్రామానికి చెందిన చిట్కూరి చిక్కుడు మనోహర్, పల్లెర్ల భూమిక గత నెల 17న ప్రేమ వివాహం చేసుకున్నారు. మూడు రోజుల క్రితం భూమిక ఆత్మహత్యయత్నానికి పాల్పడే చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం తెలిసిందే. భార్య మృతిని జీర్ణించుకోలేని భర్త మనోహర్ ఆదివారం ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా స్థానికులు ఆస్పత్రికి తరలించారు. చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. అలాగే భూమిక అంతక్రియలు అత్తింటి వారి ఆధ్వర్యంలో జరిగాయని తెలిపారు.

# బంజారాల అభివృద్ధి కోసం నిరంతరం పోరాడిన యోధుడు సేవాలాల్ మహరాజ్

**–ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్**

**–ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సేవాలాల్ జయంతి**

*తుంగతుర్తి, మార్చి 10 ప్రభాతవార్త:*

కుల, మతాలను ప్రోత్సహించడం వల్లే అనేక ఇబ్బందులు వస్తాయని గ్రహించి సమాజంలో మనమంతా ఒక్కటే అన్న భావజాలాన్ని వెలుగెత్తి చెప్పిన యోగి అని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ అన్నారు. గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ శ్రీ సంతు సేవాలాల్ జయంతి వేడుకనలు కార్య క్రమ సమన్వయకర్త ఆరాధ్య ఫౌండేసన్ ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షులు జైపాల్‌నాయక్ ఆధ్వర్యంలో ఆదివారం తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తా నుండి సిరి ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించిన ర్యాలీలో ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజన సాంప్రదాయ నృత్యం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంతు సేవాలాల్ మహరాజ్ కేవలం గిరిజనుల ఆరాధ్య దైవం మాత్రమే కాదని, అందరికి ఆరాధ్యుడేనని అన్నారు. గిరిజనులకు దశ దిశను చూపి, హైందవ ధర్మం గొప్పతనం, విశిష్టతలను తెలియజేయడానికి సేవాలాల్ మహరాజ్ జన్మించారని చరిత్రకారులు చెబుతారని పేర్కొన్నారు. బంజారా జాతి ఔనత్యాన్ని ప్రపంచానికి చాటేలా అహింసా సిద్ధాంతానికి పునాదులు వేశారని వెల్లడించారు. దీంతో శ్రీ సంత్ సేవాలాల్ ఇతర కులాల వారికి కూడా ఆదర్శ మూర్తిగా నిలిచారని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ మన సంస్కృతి సాంప్రదాయాలు కాపాడుకోవాలని సూచించారు. సేవాలాల్ మహరాజ్



జయంతి వేడుకలు అధికారికంగా తెలంగాణ రాష్ట్రంలో తప్ప దేశంలో ఇంకెక్కడా జరపడం లేదంటే ఇది మన రాష్ట్ర గొప్పతనమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా యుద్ధ నౌక ప్రజా కవి, కళాకారుడు గిద్దె రామనర్సయ్య, తన ఆటపాటలతో కార్యక్రమాన్ని ఉర్రూతులూగించారు. ఈ వేడుకల్లో ఆరాధ్య ఫౌండేషన్ ఫౌండర్ శ్రీకాంత్‌రాజ్, మహారాష్ట్ర కోయిల్ ఘడ్ గిరిజ పూజారి రమేష్ మహరాజ్, వరంగల్ సీఐ కాన్షిరాంనాయక్, డాక్టర్ రమేష్‌నాయక్, రామచంద్ర నాయక్, సోమ్లనాయక్, అంబటి రాములు, రమేష్‌నాయక్, రామ్‌సింగ్‌నాయక్, నాగేందర్‌నాయక్, ఆరాధ్య ఫౌండేషన్ వివిధ మండలాల అధ్యక్ష, సభ్యులు,, గిరిజన సంఘం నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని సన్మానించిన ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి

*కొండమల్లేపల్లి, మార్చి 10 ప్రభాతవార్త:*



దేవరకొండ నియోజకవర్గంలో ఆదివారం పలు అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి దేవరకొండకు వెళ్లుతూ మార్గమధ్యలో కొండమల్లేపల్లి ఎంపీపీ కార్యాలయానికి చేరుకున్నారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలిసారిగా మన కార్యాలయం మనందరి కార్యాలయానికి ముఖ్యఅతిథిగా వచ్చిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి సాదర స్వాగతం పలికి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఎంపీపీ దూదిపాల రేఖశ్రీధర్‌రెడ్డి ప్రజలకు చేస్తున్న సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, డీసీసీ అధ్యక్షుడు శంకర్‌నాయక్, వైస్‌ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఉట్కూరి వేమన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు పెదిద్దశెట్టి సుధాకర్, అందుగుల లింగయ్య, వరికుప్పల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ గంధం సురేష్, యేకుల సురేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు ముడావత్ మంగ్యానాయక్, ఎంపీటీసీ రాణిరాజునాయక్, రమావత్ మదునాయక్, మాజీ ఎంపీటీసీ రమావత్ లాలునాయక్, చందూరు వెంకటేశ్వర్లు, తోట నరసింహ, జితేందర్, జేమ్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ ఆర్థిక సాయం

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట మండలం జాల గ్రామానికి చెందిన మొగిలి సత్తమ్మ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్ సభ్యులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గుంటి మధుసూదన్ రెడ్డి, మదర్ డైరీ డైరెక్టర్ గొల్లపల్లి రాంరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ గంధమల్ల నరసింహులు, మాజీ సర్పంచి ఇస్తారి, మొగిలి వెంకటయ్య, కొన్యాల మల్లారెడ్డి, కొన్యాల నరసింహారెడ్డి, కొన్యాల పరమేశ్వర్ రెడ్డి, గజం నరసింహులు, ఠాకూర్ బీకాం సింగ్, గుర్రాల బాల కనకయ్య, దొబ్బల గణేష్ తదితరులు పాల్గొనానరు. ఈ సందర్భంగా జాల మైసమ్మ తల్లి ఫౌండేషన్‌ను పలువురు అభినందించారు.



## బుల్లెట్ మాధురి చంద్రను అభినందించిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు



**రాజాపేట ప్రభాతవార్త:** నారీశకక్తి వందన్ యాత్ర, రన్ ఫర్ నేషన్ రన్ ఫర్ మోడీ ఈ రెండు కార్యక్రమాలను ఈనెల 4, 5వ తేదీన రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి సూచనల మేరకు కార్యక్రమాన్ని తెలంగాణ వ్యాప్తంగా నిర్వహించగా రాష్ట్ర పార్టీ ఇచ్చిన ఈ రెండు కార్యక్రమాలను విజయ వంతంగా పూర్తి చేసిన జిల్లాలో యాదాద్రి జిల్లా మొదటి స్థానంలో నిలిచిందని రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ మేకల శిల్పారెడ్డి మాధురి చంద్రను అభినందించారు. ఆదివారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జరిగిన మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా మహిళా మోర్చాను అభినందించడం నూతన ఉత్తేజాన్ని కల్పించిందని, ఈ రెండు కార్యక్రమాలకు సహకరించిన మహిళా మోర్చా నాయకులకు, పట్టణ, జిల్లా, రాష్ట్ర నాయకులకు, యువతులకు పేరు పేరున అందరికీ మాధురి చంద్ర ధన్యవాదాలు తెలియజేశారు.

## విజయ సంకల్ప సమ్మేళనం విజయవంతం చేయండి

**ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:** ఈనెల 12వ తారీఖున ఎల్బీ స్టేడియంలో బూత్ అధ్యక్షుడు విజయ సంకల్ప సమ్మేళన కార్యరకమానికి కేంద్ర హోం సహకార శాఖ మంత్రి అమిత్ షా విచ్చేస్తున్నారు. కావున మండల్‌లో ఉన్న బూత్ అధ్యక్షులు మండల, జిల్లా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు బండారు సత్యనారాయణ, దయ్యాల కుమారస్వామి, దళిత మోర్చా మండల అధ్యక్షుడు మేడి సాగర్, మండల కోశాధికారి బూడిద నరసింహ గౌడ్, బూత్ అధ్యక్షులు రాంరెడ్డి పైల ప్రశాంత్, గణేష్ రెడ్డి, రాగటి మచ్చగిరి, యాస వెంకట్‌రెడ్డి, ఆకుల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## సిసి రోడ్లను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల

యాదగిరిగుట్ట, ప్రభాతవార్త :



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని పలు గ్రామాల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సీసీ రోడ్లను ప్రారంభించారు. యాదగిరిగుట్ట మండలంటలని చొల్లేరు, మర్రిగూడెం, రామాజీ పేట, చిన్న కందుకూరు, బహుపేట, యసాజిగూడెం, కుమ్మరిగుడేం, మాసాయిపేట, గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన నిధులతో సిసి రోడ్లను బీర్ల ఐలయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి ప్రారంభించారు.

## ఘనంగా పూర్వ విద్యార్థులు సమ్మేళనం

పెద్దవూర, మార్చి 10 ప్రభాతవార్త:



20 సంవత్సరాల క్రితం పెద్దవూర సిద్ధార్థ విదా ్యనికేతన్ ఉన్నత పాఠశాలలో కలిసి చదువుకున్న 10వ తరగతి విద్యార్థులందరూ ఆదివారం మల్లేపల్లి మండల కేంద్రంలో సాయి ఫంక్షన్‌మాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు నాటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను శాలువాలు, పూలమాలలు మెమోంటోలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సిద్ధార్థ విద్యానికేతన్ వ్యవస్థాపకులు వద్దపల్లి వెంకటేశ్వర్‌రెడ్డి, నిర్వాహకులు కర్ణ సైదిరెడ్డి, చలికంటి వెంకటయ్య, నాటి ఉపాధ్యాయులు నరసింహ, సైదులు, వెంకటేశ్వర్లు, నాగేశ్వర్‌రావు, ఏడుకొండలాచారి, విద్యార్థులు రాజశేఖర్, వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ ్వర్లు, మురళీకృష్ణ, శ్రావణి, అనిత, వసంత,లక్ష్మీ, సంధ్య, కోటమ్మ, రమాదేవి, జయమ్మ, శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో



2004-2005 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆదివారం మహాలక్ష్మి ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి అప్పటి జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఈ కార్యక్రమంలో అప్పటి ప్రధాన ఉపాధ్యాయులు యాదిరెడ్డి, జగన్మోహన్ ఆచార్యులు, శ్రీనివాసచార్యులు, వెంకటేశం బాలగంగాధర్ రెడ్డి, దయాకర్, స్టాలిన్, ప్రతాపరెడ్డి, సాంబశివ, పాల్గొన్న విద్యార్థులు, వంగపెల్లి మహేందర్, భూమండ మహేష్, లోడే చంద్రశేఖర్, జీవిలికపెల్లి వెంకటేష్, ఎండి.మంజూరు, నాచందర్ బుగ్గ శ్రీకాంతన, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్త్రీలకు స్వేచ్ఛ, సమానత్వం కల్పించాలి

-ఘనంగా సావిత్రి బాయి పూలే వర్ధంతి

గుండాల ప్రభాతవార్త:

ప్రపంచ వ్యాప్తంగా నేడు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నప్పటికీ, ఆర్థిక అసమానతలతో పాటు అనేక అంశాలలో వంచించ బడుతున్నారని సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్ స్టేషన్‌లో మహిళల పక్షపాతి, మహిళల హక్కుల కోసం, మహిళల చదువుకోసం తన జీవితాంతం కృషి చేసిన, సామాజిక ఉద్యమ నాయకురాలు, సంఘసంస్కర్త, చదువుల తల్లి సావిత్రి భాయి పూలే వర్ధంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్తొ పాటు, మూటకొండూర్ మాజీ సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత మాట్లాడుతూ.. నేడ మహిళలపై జరుగుతున్న దాడులకు, వేదింపులకు అనేక చట్టాలు ఉన్నా, అవి కేవలం కాగితాలకే పరిమితం అవుతున్నాయని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. స్త్రీ, పురుష అసమానతలు, పౌష్టికాహారం లోపం, గృహ హింస,



లైంగిక వేధింపులకు మహిళలు బలగుతున్నారని ఆమె అన్నారు. అనంతరం తెలంగాణ ఎంఆర్‌పిఎస్ నాయకులు వంగపల్లి శ్రీనివాస్ సహకారంతో ఏర్పాటు చేసిన మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీఎస్ ఆర్టీసీ యాదగిరిగుట్ట డిపో మేనేజర్ బి.శ్రీనివాస్, భువనగిరి స్టేషన్ మేనేజర్ రత్నయ్య, కంట్రోలర్ సోమరాజు, డాక్టర్ కొండా సోమయ్య, డాక్టర్ కొండా మురళి మోహన్, వంగపల్లి యువసేన నాయకులు శ్రీధర్, ఆర్టీసీ సిబ్బంది, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ మండల కేంద్రానికి చెందిన తాళ్లపల్లి చంద్రయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మృతుని కుటుంబ సభ్యులను శ్రీ లక్ష్మీనరసింహ యూనియన్ టైల్స్, మార్బుల్స్(ఎఐటియుసి) ఆధ్వర్యంలో పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులకు ఆదివారం యూనియన్ సభ్యుల ఆధ్వర్యంలో క్వింటు బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షులు చీరాల సత్యనారాయణ మాట్లాడుతూ.. యూనియన్ స్థాపించినప్పటి నుండి యూనియన్ సభ్యులకు యూనియన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణీ, ఆర్థిక సహాయం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు శిరబోయిన వెంకట్ మల్లేష్ యాదవ్, బోల్ల వెంకటేష్, తాళ్లపల్లి కృష్ణ, భోగ రమేష్, ఆలేటి బాలరాజు, గాదగాని కరుణాకర్, కర్రె మల్లేష్, బోలగాని నవీన్, గాదగాని మల్లేష్, ఎండి.సలీం, గద్దం మహేష్, రేగు బాలరాజు, పోతూగంటి సందీప్ కుమార్, వడ్డేబోయిన మచ్చగిరి, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సర్పంచ్ పున్నయ్య ద్వితీయ వర్ధంతి

వేములపల్లి ప్రభాతవార్త:

మండలంలోని ఆమనగల్లు గ్రామంలో ఆదివారం గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతకాయల పున్నయ్య ద్వితీయ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పున్నయ్య చిత్ర పటానికి శ్రీ పార్వతి రామలింగేశ్వర దేవాలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో ముచ్చటించి కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలతో కలిసి ఆయన మాట్లాడుతూ.. పున్నయ్య మరణం కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని గ్రామ, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పున్నయ్య చేసిన సేవలను గుర్తు చేశారు. పున్నయ్య గ్రామ పంచాయతీ



సర్పంచ్‌గా ఆమనగల్లు గ్రామంలో పాఠశాలను నెలకొల్పి విద్యాభివృద్ధికి బాటలు వేశారని ఆయన ఆశయసాధన కోసం కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వలంపట్ల అబ్రహం, మాజీ ఉపసర్పంచ్ కోలా సైదులు సైదిరెడ్డి, ముండ్ల కళ్యాణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే నిధులతో సిసి రోడ్డు పనుల ప్రారంభం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం వద్ద ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఐలయ్య అన్నిధులతో సిసి రోడ్డు పనులను ఆదివారం మాజీ సర్పంచులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యేకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు గుండెబోయిన కృష్ణమూర్తి యాదవ్, ఇమ్మడి మల్లప్ప, దేవాలయ కమిటీ చైర్మన్ సాయి యాదవ్, యూత్ కాంగ్రెస్ తుర్కపల్లి మండల అధ్యక్షుడు బాలు యాదవ్, దుంబా రామచంద్రయ్య, గుంటి గణేష్, కోట భిక్షపతి, డాక్టర్ బాలయ్య, కోట రమేష్, గుండెబోయిన మల్లేష్, గుండెబోయిన రమేష్, తునికి మధుకర్, రాసాల జీవన్ తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం పార్టీ ఆఫీస్ నిర్మాణానికి రాఘవేంద్ర ఆటో యూనియన్ సహకారం

తుర్కపల్లి ప్రభాతవార్త:



తుర్కపల్లి మండల కేంద్రంలో నిర్మిస్తున్న సిపిఎం పార్టీ కార్యాలయ నిర్మాణానికి రాఘవేంద్ర ఆటో యూనియన్ గౌరవ అధ్యక్షులు కట్కూరి వెంకటేశం రూ.4వేలు స్టీల్ సహకారం అందించారు. ఈ సందర్భంగా వారికి సిపిఐయు తుర్కపల్లి మండల కమిటీ పక్షాన విప్లవ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్, జిల్లా నాయకులు కొక్కొండ లింగయ్య, మండల నాయకులు తూటి వెంకటేశం, ఆటో యూనియన్ నాయకులు సోమోల మల్లేష్, జ్వాల నాయక్, కొక్కొండ రవి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో బహిరంగ వేలం

**వేములపల్లి ప్రభాతవార్త:** మండలంలోని అమనగల్లు గ్రామంలోని శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామిదేవస్థానం పరిధిలోని భూములు కౌలుకు ఈనెల 12న బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు దేవాదాయ ఇంచార్జి మేనేజర్ మృత్యుంజయ శాస్త్రి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వేలం పాటలో గ్రామప్రజలు ఎవరైనా పాల్గొనవచ్చని పేర్కొన్నారు. ఈ వేలంలో పాల్గొనేందుకు ముందుగా రూ.5వేలు డిపాజిట్ చేయాలని సూచించారు. దేవాదాయ భూమి కౌలు వేలంలో ఉద్యోగులకు పాల్గొనే అవకాశం లేదని రైతులు, కౌలు రైతులు మాత్రమే పాల్గొనాలని స్పష్టం చేశారు.